ANDHRA BHOOMI Regd. No. H/SD-9.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone Editorial—73042
Rice: Three Lines—72126

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి : 17 సంచిక 146 * సికిందరాబాద్ 26-2-1977 శనివారం * 8 పేజీలు 25 పైసలు

అంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:- వర్క్స్ మేనేజర్, "ఆంధ్రభూమి" 38, సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్-3, ఆం.ప్ర.

పెండ్లి లగ్న సీజనుకు ఎంబ్రాయిడరీ వ్యూల్ సిల్కు చేనేత చీరలపై
10% నుండి 30% డిస్కౌంటు!
ఛోటాయ్ ట్రేడింగ్ కంపెనీ
జనరల్ పోస్టాఫీస్ ఎదుట, పర్వతగిరి, హైదరాబాదు. ఫోన్: 41482
సాదన జెక్స్ టైల్ మిల్స్ (ప్రైవేట్) లిమిటెడ్, బొంబాయి వారి ప్రత్యేకింపబడిన షో రూమ్

113888

● బొమ్మలాట

"నాకు మీరిచ్చిన వాగ్దానాలన్నీ నిలబెట్టుకోకపోతే ప్రజల్లో ఊరుకోవడానికి వెర్రిదాన్నేం కాదు....ఆఁ...."

ప్రజల సాంఘిక ఆర్థిక స్థితిగతుల సమాచార సేకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

1981 లో జరిపే జనాభా లెక్కలతోపాటు ప్రజల ఆర్థికస్థితిగతుల సమాచారాన్నికూడా సేకరించనున్నట్లు కేంద్ర ప్రణాళికమంత్రి శ్రీ శంకర్ ఘోష్ నిన్నఇక్కడ తెలిపారు.

కేంద్రరాష్ట్ర గణాంక సంస్థల తృతీయ మహాసభకు ఆయన ప్రారంభోత్సవం జరుపుతూ పైవిషయాన్ని తెలిపారు. కేంద్రం రాష్ట్రాంఆధ్వర్యంలోని దాదాపు సెంవందల గణాంక కార్యాలయాల కార్యకలాపాలలో సమన్వయం ఉండడం ఎంతో అవసరమని ఆయన అన్నారు.

"జనతాపార్టీ అధికారంలోకి వస్తే అరాచకం తప్పదు"

జగిత్యాలసభలో ముఖ్యమంత్రి హెచ్చరిక

(ఆంధ్రభూమి విలేకరి)

జగిత్యాల, ఫిబ్రవరి 25

సుస్థిరమైన ప్రభుత్వాన్ని ప్రగతి కార్యక్రమాలను సమర్థంగా నెరవేరుస్తుందని జనతా పార్టీ సుసంఘటితమైన పార్టీ కాదని అది అధికారంలోకి వస్తే అరాజకం తప్పదని ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు హెచ్చరించారు.

జనతాపార్టీ ఎట్టి ప్రణాళిక సిద్ధాంతాలు లేని అతుకుల బొంత అని అందులో చేరిన వ్యక్తులు వర్గాలు ఎన్నికలను ఆశించి మాత్రమే చేరారని దానిలో ఉన్నవారంతా పదవులు ఊడిన ముదుసలులని వారుప్రభుత్వాన్ని సరిగ కొనసాగించ లేరని ఆయన అన్నారు. ఈ సభకు పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శాసన సభ్యులు శ్రీ చలపతిరావు అధ్యక్షత వహించారు.

ప్రధాని ఇందిర నాయకత్వంలోసమాజంలోని అన్నివర్గాలవారికి లాభాలు చేకూరాయని, జాగీర్దార్లు నశించారని, భూసంస్కరణలు అమలు జరుపున్నామని బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. బ్యాంకులను జాతీయం చేయడాన్ని వ్యతిరేకించిన శ్రీ మురార్జీ దేశాయి ప్రజలను ఉద్ధరించుతారని తలచవద్దని జనతాపార్టీపై ఆశలు పెట్టుకోవడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాడిఆవుఅని జనతాపార్టీ గాడిద అని ముఖ్యమంత్రి పోల్చారు. ఈ రాష్ట్రం మొదటి నుండి కాంగ్రెస్‌ను గెలిపిస్తున్నదని మొత్తం 42 లోక్‌సభసీట్లను గెలిపించాలని స్థానిక జేబాలను విస్మరించి ఐక్యంగా పనిచేయాలని ఆయన కోరారు.

ఇంకా ముఖ్యమంత్రి రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. సమగ్ర పోచంపాడు ప్రాజెక్టును అమలు పరుస్తున్నామని ఈ జిల్లాకు సూపర్‌థర్మల్ కేంద్రాన్ని సాధించడానికి కేంద్రాన్ని ఒప్పించ ప్రయత్నిస్తున్నామని అందరి అభివృద్ధికై కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆయనఅన్నారు. రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు జనతాపార్టీ అభ్యర్థులకు పోటుచేయరాదనికోరారు. సుస్థిర ప్రభుత్వానికై కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్‌ను గెలిపించడానికి యువతులు కంకణధారణ చేయాలని ఆయన కోరారు. డి.సి.సి. అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు ప్రసంగించారు.

మెట్‌పల్లికాంగ్రెస్‌లో విశేషాలు లేవని అన్నారు. తొలుత శ్రీ కె. రత్నాకరరావు స్వాగతం చెప్పారు.

టౌన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వనమాల లక్ష్మణ్. శ్రీయుతులు ఎం. కైలాసపతి, నరసింహారెడ్డి, రామానుజం, బి. రాములు, శ్రీరాములు, కె. సంజీవయ్య, వెంకటేశ్వరరావు, శంకరయ్య, ముబుల్ హక్ మొదలయినవారు ప్రసంగించారు. వరంగల్‌లో కాంగ్రెస్‌ఏజయానికై కృషిచేయాలని ప్రజలను కోరారు.

అమెరికా ఆందోళన

వాషింగ్టన్, ఫిబ్రవరి 25

ఉగాండాలో పరిస్థితి వల్ల అమెరికా ఆందోళన ప్రకటించినది.

జయప్రకాశ్‌కు 3 వారాలు చికిత్స

బొంబాయి, ఫిబ్రవరి 25 (సమాచార్)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మూడు వారాలపాటు ఇక్కడ జస్లోక్ ఆస్పత్రిలో చికిత్సకై ఇండిపోవలసివచ్చిన కారణంగా నేడొక ప్రకటనచేస్తూ ప్రజలు తన అపహరాదు పరిస్థితిని అర్థంచేసుకొని, తాను స్వయంగా ప్రజలవద్దకు రాలేకపోతున్నందుకు క్షమించి, దేశప్రయోజనాల దృష్ట్యా తమ సందేశాన్ని దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌పార్టీ తన 30 సంవత్సరాల పాలనలో పేదరికం నిరుద్యోగం సర్వనాశనం, విద్యావిధానంలో మార్పులు, అధికార వికేంద్రీకరణవంటి ప్రాథమిక సమస్యలను కూడా తీర్చలేక పోయిందనీ, పరిస్థితి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను అధికారం నుండి తొలగించి ప్రజల శ్రేయస్సుకై పాటుపడుతున్న జనతా పార్టీకి విజయం లభించేట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గత ఎన్నికల్లో ప్రతిపక్షాలు విడిపోయి ఉండడంవల్ల మొత్తం ప్రతిపక్షాలకువచ్చిన వోట్లు కాంగ్రెస్‌కు వచ్చిన వోట్లకన్న హెచ్చుగానే ఉన్నా కాంగ్రెస్ పార్టీయే అధికారంలోనికి రాగిలిగిందనీ ఇప్పుడు ప్రతిపక్షాలు సమైక్యంగా జనతా పార్టీగా ఏర్పడ్డాయని ఆయన అన్నారు.

రెండు రైలుప్రమాదాలలో 40 మంది దుర్మరణం, 61 మందికి గాయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

బరౌనీ-కాన్పూర్ ఎక్స్‌ప్రెస్‌కు నిన్న రాత్రి జరిగిన ప్రమాదంలో 32 మంది మరణించారు. 52 మంది గాయపడ్డారు.

మద్రాస్-తిరువేంద్రం మెయిలు నేడు తెల్లవారుఝామున ఒక రోడ్డు రవాణా బస్సును ఢీకొనడం వల్ల కనీసం ఎనిమిది మంది మరణించివుండొచ్చని 17మంది గాయపడ్డారని కోయిలాండ్‌కు చేరిన వార్తలవల్లతెలుస్తున్నది.

రైల్వేమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి బరౌనీ-కాన్పూర్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపట్ల గాఢ సంతాపం తెలియపరిచారు.

బరౌనీ-కాన్పూరు ఎక్స్‌ప్రెస్ కాలుకు రెండు పెట్టెలు ఈశాన్యరైల్వేలోని సమస్తిపూర్ డివిజనులోని బరౌనీకి సమీపంలో వున్న బఛ్వారా జంక్షన్‌వద్ద నిన్న రాత్రి 8-58కి పట్టాలు తప్పడం వల్ల ఈ దుర్ఘటన జరిగినట్టు రైల్వే బోర్డుకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నదనీ.

గడ్‌హారాకు వెళ్ళుతున్న గూడ్సుబండి ఎక్స్‌ప్రెస్‌ను గుద్దుకోవడం వల్ల రెండు పెట్టెలు పట్టాలు తప్పాయని ఈశాన్య రైల్వే ప్రతినిధి తెలియజేశారు.

కతగ్రరుల సహాయార్థం ప్రమాద స్థలానికి వెగూసరాయి, సమస్తిపూర్, బరౌనీల నుండి వైద్య బృందాన్ని హుటాహుటిన పంపారు.

రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ జి.సి. వారియర్, రైల్వే బోర్డులో ట్రాఫిక్‌శాఖ సభ్యుడు శ్రీ ఓ.ఎల్. కౌల్‌నేడుఉదయంమా నలోపరిశీలన నిమిత్తం ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లారని రైల్వేప్రతినిధి తెలిపారు. ప్రమాదకారణాలనుగురించి వర్గాత్తు జరుగుతున్నదని ఆయన తెలిపారు.

మరణించిన 28 మందిలో 21 మంది ఆక్కడికక్కడే మరణించారని, తక్కిన ఐదుగురు ఆస్పత్రిలో మరణించారని తెలుస్తున్నది.

బరౌనీ-కాన్పూర్ ఎక్స్‌ప్రెస్ బఛ్‌వారా జంక్షన్‌ను వదలుతుండగా, గడ్‌హారాకు వెళ్లుతున్న గూడ్సు స్టేషనులో ప్రవేశించి, ఎక్స్‌ప్రెస్‌ను ప్రక్కనుండి గుద్దింది. దీని వల్ల ఇంజను నుండి మూడవపెట్టె పట్టాలు తప్పి లోతుపడింది. నాల్గవబోగీ పట్టాలు తప్పి ఏటవాలుగా నిలబడింది. బలబోగీ బంపిర్లు తప్పింది. గుద్దుకున్న గూడు శాలాకు ఇంజను మూడుఖాళీ వాగ్రాలు కూడ పట్టాలు తప్పాయి.

గాయపడిన 49 మందిలో 39 మంది వెగూసరాయి సివిల్ ఆస్పత్రిలోను, ఇద్దరు బరౌనీలోని పెట్రోలైజిల్ కార్పొరేషన్ ఆస్పత్రిలోను, ఎనిమిది మంది, సమస్తిపూర్ రైల్వే ఆస్పత్రిలోను చికిత్స పొందుతున్నారు.

మరణించినవారిలో ఆరుమందిని ఇంతవరకు గుర్తుపట్టారు.

బఛ్వారా-సమస్తిపూర్ నుండి వచ్చే బ్రాడ్‌గేజ్‌లైనుకు, సోనేపూర్ నుండి వచ్చే మీటర్‌గేజ్‌లైనుకు జంక్షన్. ప్రమాదం డైమండ్ క్రాసింగ్‌వద్ద జరిగింది.

రైల్వే అధికారులు మరణించిన వారిని గుర్తుపట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

మదాసు-తిరువేంద్రం మెయిలు ప్రమాదం

కోయిలాండ్, ఫిబ్రవరి 25 (సమాచార్)

మద్రాసు నుండి తిరువేంద్రానికి వస్తున్న 19 మద్రాసు మెయిలు కోయి

వనస్థలిపురంలో త్వరలో ఇళ్ల నిర్మాణం ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

వనస్థలిపురంలో గృహనిర్మాణ పథకాన్ని పూర్తిచేయడానికై హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థకు 77 లక్షల 87 వేల రూపాయల రుణాన్ని గృహనిర్మాణ పట్టణాభివృద్ధి కార్పొరేషన్ మంజూరు చేసింది.

హైదరాబాద్ విజయవాడ జాతీయరహదారిపై నాలుగువందల ఎకరాల స్థలంలో అన్నిసౌకర్యాలకల పట్టణంగా వనస్థలిపురాన్ని నిర్మించనలుస్తున్నది. దీనికై 114 లక్షల రూపాయలు బ్యాంకాగలవని అంచనా ఇక్కడ మధ్యాదాయ, అల్పాదాయ, ఆర్థిక బలహీనవర్గాలకై ఇళ్ళు నిర్మిస్తారు. ఈ ఇళ్ళనిర్మాణం ఏడాదిలో పూర్తి అవుతుంది. ఈ ఇళ్ళకాక 384, 210, 125 చదరపు మీటర్ల ప్లాట్లను కూడా నగరాభివృద్ధి సంస్థ విక్రయిస్తుంది.

మొదటిదశలో 600 ఇళ్లు

వనస్థలిపురం నిర్మాణంలో మొదటిదశగా 600 ఇళ్ల నిర్మాణాన్ని తర్వలో చేపట్టుతారని కేంద్ర ప్రభుత్వం 78 లక్షల రూపాయలను మంజూరు చేసిందని హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థ జైర్‌మెన్ శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి తెలియ చేశారు.

రెయిన్‌బజార్‌లో సెంట్రల్ బ్యాంకు శాఖకు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు. సరూర్‌నగర్ ప్రాంతంలో కూడా కాలనీల నిర్మాణానికి నగరాభివృద్ధి సంస్థ సంకల్పించిందని ఆమె అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ తర్వాత వాని పరపతి విధానం మారిందని పేదలకు ఎక్కువగా సహాయం చేస్తున్నాయని సెంట్రల్ బ్యాంక్ పెద్ద ఎత్తున బలహీన వర్గాలకు సహాయ పడుతున్నదని శ్రీమతి పుల్లారెడ్డి అన్నారు.

హైదరాబాద్ ప్రాంతం సెంట్రల్ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. గౌడ మాట్లాడుతూ ఈ కొత్తశాఖ కలవుకొని ఇంటినగరాలలో ఈ బ్యాంకుకు 18 శాఖలున్నాయని 54 బ్రాంచీలు మొత్తం రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ముమ్ముందు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఎక్కువ బ్రాంచీలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. తొలుత బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జె. పి. ఉన్నల్ల స్వాగతం చెప్పారు.

త్రిపాఠీ సంతాపం

రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ బరౌనీ-కాన్పూర్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం వల్ల గాఢసంతాపం ప్రకటిస్తూ సందేశం పంపారు.

క్షతగాత్రులకు సంపూర్ణవైద్యసహాయం చేయాలని ఆయన రైల్వే అధికారులకు ఉత్తర్వులు చేశారు.

మరణించినవారి కుటుంబాలకు వేయి రూపాయలు, క్షతగాత్రులకు 500 రూపాయలు తాత్కాలిక సహాయం ప్రకటించారు

నష్టపరిహారం త్వరలో చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రమాద కారణాల వర్గాత్తుకు ఆయన ఉత్తరువు చేశారు.

ఇండిపెండెంట్‌గా ఉంటామని రాఘవాచారి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

విధానపరిషత్ సభ్యుడు శ్రీ వి. వి. రామచారి ఏ రాజకీయపార్టీలో చేరలేదు. తాము ఇండిపెండెంట్‌గానే వ్యవహరించగలమని ఆయన ఒక పత్రిక ప్రకటనలో స్పష్టంచేశారు. తమసామర్థ్యాన్ని ఎల్లవ్యక్తమూ ప్రతిపక్షాలకై సేవించగలమని, ప్రతిపక్షాలను బలపరుస్తూ ఉండగలమని ఆయన తెలిపారు.

ప్రజాంత్రకాంగ్రెస్ రాష్ట్రశాఖ తమను పార్టీలో చేరమని ఉపాధ్యక్షులుగా పనిచేయమని కోరిన మాట నిజమేనని తాము రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు, కార్యకర్తలలో సంప్రదించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ఆయన తెలిపారు.

కె. రామచంద్రారెడ్డి కాంగ్రెసుకు రాజీనామా

(ఆంధ్రభూమి విలేకరి)

మిర్యాలగూడ, ఫిబ్రవరి 25

మాజీ విధాన పరిషత్ సభ్యుడు శ్రీ కాట్టా రామచంద్రారెడ్డి, కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చి, ప్రజాతంత్ర కాంగ్రెసులో చేరుతున్నట్లు ప్రకటించారు.

ప్రజల మద్దతు ఉండబట్టే ప్రధానిగా కొనసాగుతున్నానని ఇందిర ప్రకటన

విదిశ (మధ్యప్రదేశ్), ఫిబ్రవరి 25 (సమాచార్)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈశాన్య రాష్ట్రాలలోనూ, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోను ఎనిమిది రోజులపాటు నిర్విరామంగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని నేడు ఢిల్లీకి తిరుగుప్రయాణమైనారు.

ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క బహిరంగసభ చొప్పున రోజుకు 8 బహిరంగ సభల్లో ఆమె ప్రసంగించారు.

ఎన్నికలలో ప్రజల ముందున్న సమస్య ప్రజాస్వామ్యమా, నిరంకుశత్వమా అనేది కాదనీ జాతీయ సమైక్యతకు, ఆర్థికప్రగతి సాధనకు కేంద్ర ప్రభుత్వం సుస్థిరంగా, పటిష్ఠంగా ఉండలా అక్కర్లేదా అన్నదే ముఖ్యసమస్య అని అన్నారు.

పటిష్ఠమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగింది ఒక్క కాంగ్రెస్ మాత్రమే నన్నదే అందరూ ఎదిగిన విషయమనీ, కేవలం తనను అధికారంనుండి తొలగించాలని ఉద్దేశ్యంతో ఎన్నికల సర్దుబాట్లు చేసుకొనే పోటీ చేస్తున్న ప్రతిపక్షాలు దేశానికి కీడు చేయలేవని ఆమె అన్నారు.

భోపాల్ నుండి ఢిల్లీకి బయలుదేరబోయేముందు ప్రధాని ఇందిర ఉజ్జయిని పట్టణంలో షాజహాన్‌పూర్, విదిశలలో బహిరంగ సభల్లో ప్రసంగించారు.

ప్రధాని పదవిని తన కుటుంబానికే పరిమితమయ్యేట్టు చేయాలని తానుప్రయత్నిస్తున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయనీ, తనను ప్రధానిగా చేసింది ప్రజలేకాని తాను కాదనీ ఆమె అన్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శ్యామ్ చరణ్ శుక్లా నిన్నటి నుండి ప్రధాని వెంట పర్యటనలో ఉన్నారు. నేడు ప్రధాని భోపాల్ నుండి ఢిల్లీకి బయలుదేరినప్పుడు ఆయన ప్రధానికి వీడ్కోలిచ్చారు.

అరెస్టుల్ని వ్యతిరేకిస్తూ కామరేడ్ చేసిన ప్రసంగాల విడుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

అత్యవసర పరిస్థితిని, అరెస్టులను వ్యతిరేకిస్తూ కీర్తిశేషులు కె. కామరాజ్ చేసిన ప్రసంగ భాగాలను జనతాపార్టీ నిన్న ఇక్కడ పత్రికలకు విడుదల చేసింది.

మద్రాసు నుండి వెలువడే "నవశక్తి" పత్రిక ప్రచురించిన ఈ భాగాలను జనతా పార్టీ పునర్ముద్రించింది.

జనతా కార్యకర్తలకు మొరార్జీ సలహా

ఇంఫోర్, ఫిబ్రవరి 25 (సమాచార్)

జనతా పార్టీ లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించడానికి పార్టీ కార్యకర్తల మధ్య క్రమశిక్షణ, శాంతం సంయమనం అవసరమని పార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ సూచించారు.

పౌర్జన్యసంఘటనలకు దిగవద్దని ఆయన పార్టీకార్యకర్తలకు సూచించారు. ఎన్నికల తరుణంలో పౌర్జన్యానికి దిగితే పార్టీకి చెడ్డపేరువస్తుందని ఆయన హెచ్చరించారు ఎన్నికల ప్రచార సభలో ఇటీవల కొందరు రాళ్ళు విసరడానికి పాల్పడిన వార్తపట్ల తాను కలత చెందినట్లు ఆయన చెప్పారు. బొంబాయినుండి భోపాల్ వెళుతూ మార్గమధ్యంలో ఇక్కడ విమానాశ్రయంవద్ద ఆయన కొందసేపు ఆగారు.

సోయుజ్ వ్యోమగాములు భూమికి తిరిగి రాక

మాస్కో, ఫిబ్రవరి 25 (టాస్)

సోయుజ్ 24 వ్యోమగాములు విక్టోగోర్బాట్కో యూరీగ్లాజ్‌కోవ్ భూకక్ష్యలో పరిభ్రమిస్తున్న సాల్యూట్-5 వ్యోమ నౌకలోకు రోదసీ పరిశోధన కేంద్రంలో రెండు వారాలు గడిపిన అనంతరం నేడు భూమికి తిరిగి వచ్చారు.

వాతావరణం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

నేడు నగరంలో రికార్డయిన గరిష్ఠ ఉష్ణోగ్రత 34 డిగ్రీల సెంటిగ్రేడ్ కనిష్ఠ ఉష్ణోగ్రత 21 డిగ్రీల సెంటిగ్రేడ్ గాలిలో తేమ 42 శాతం.

రానున్న 24 గంటలలోగా ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. రాత్రి ఉష్ణోగ్రతలో పెద్దమార్పు ఉండదు.

రాష్ట్రంలో 24.5 శాతం అక్షరాస్యత

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (సమాచార్)

1971వ సంవత్సరపు జనాభా లెక్కలను అనుసరించి రాష్ట్ర జనాభాలో అక్షరాస్యుల సంఖ్య 24 పాయింట్ 5 శాతం ఉంది.

మొత్తం దేశ జనాభాలో అక్షరాస్యులు 29 పాయింట్ 4 శాతం ఉన్నారు.

ఆ వివరాల ప్రకారం రాష్ట్రంలో ప్రతి 1176 మంది జనాభాకు ఒక ప్రాథమిక పాఠశాల, 6286 మందికి ఒక ప్రాథమికోన్నత పాఠశాల, 13848 మందికి ఒక ఉన్నత పాఠశాల చొప్పున ఉన్నాయి. ప్రస్తుతం మొత్తం 18095 గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలు ఉన్నట్లు నేడొక అధికార ప్రకటనలో తెలియజేసారు.

సెకండరీ స్థాయిలో చేరే బాలికల సంఖ్య గత ఐదవ ఏళ్ళలో 860 పాయింట్ 7 శాతం పెరగడం విశేషం. వారి సంఖ్య 1956-57లో 32894 కాగా 1975-76 నాటికి 151584కు పెరిగింది. ఇదే కాలంలో బాలుర సంఖ్య 118 పాయింట్ 3 శాతం పెరిగింది. ఉన్నత పాఠశాలల సంఖ్య 733 నుండి 3541కి పెరిగింది.

ప్రస్తుతం రాష్ట్రంలో 802 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. డిగ్రీకాలేజీల సంఖ్య 55 నుండి 235కు పెరిగింది.

సాధారణ విద్యపై ప్రభుత్వ వ్యయం 1956-57లో 708 లక్షల 54 వేలు కాగా 1975-76లో 9554 లక్షల 81 వేలకు పెరిగింది.

1985-86లో దేశంలోని 77 యూనివర్సిటీలలోను రాష్ట్రంలో నాలుగు ఉండగా, ప్రస్తుతం ఏడు ఉన్నాయి.

ఆకాశవాణి ప్రసారాలపై జనతాపార్టీ అభ్యంతరం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో చేసిన ప్రసంగాలు ఆమె కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధిగా చేసినగాని, దేశానికి ప్రధానమంత్రిగా చేసినవే కావనే విషయాన్ని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్, దూరదర్శన్ డైరెక్టర్ జనరల్, సమాచార్ సంస్థ జనరల్ మేనేజర్ గుర్తుంచుకోవాలనీ, ఎన్నికలనియమావళికి సంబంధించిన జాగన పరమైన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ నేడు వారికి పంపిన లేఖలో తెలియజేసారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికల ప్రసంగాలను ప్రధానమంత్రి చేసిన ప్రకటనలుగా ప్రసారం చేస్తున్నందుకు శ్రీ సురేంద్రమోహన్ పై సంస్థల అధికారులను నిందించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ తమ పార్టీకి వోట్లు చేయాలని కోరుతూ చేసిన ప్రసంగాలను ప్రధాన మంత్రి చేసిన ప్రకటనలను పేర్కొనరాదని ఆయన అన్నారు.

దెహరాడూన్ ఉపగ్రహ ప్రసార కేంద్రం ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

దెహరాడూన్‌లోని ఉపగ్రహ ప్రసార కేంద్రానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రారంభోత్సవం చేసారు.

ఈ కేంద్రానికి పశ్చిమజర్మనీ నేడు పెట్టారు. ఈ కేంద్రం ద్వారా ఫ్రెంచి ప్రధానితో ఆమె మాట్లాడారు.

ఇందిర ఏమన్నా శాసనంగా భావించాల్సిన దుస్థితివల్ల కాంగ్రెస్ పార్టీలో ముసలం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

తాను నియంత కాదు కాబట్టే ఎన్నికలు జరిపిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అనడం చరిత్ర విరుద్ధమని జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ నేడిక్కడ అన్నారు.

హిట్లర్ 1933లో రిపరెండం (వర్గీకరణ ప్రాయ సేకరణ) జరిపించారనీ, 1936, 1938 లలో ఎన్నికలు జరిపించారనీ ఆయన అన్నారు. అలాగే పాకిస్తాన్‌ను నియంతగా పాలించిన అయూబ్ ఖాన్ 1962 లోనూ తర్వాత వచ్చిన యాహ్యాఖాన్ 1969, 1970 లోనూ కూడా ఎన్నికలు జరిపించారని ఆయన అన్నారు.

ఒకే ఒక పార్టీ ఉండే దేశాలలో కూడా ఎన్నికలు జరిపించడం పరిపాటియేననీ అందువల్ల శ్రీమతి ఇందిరాగాంధీ తాను నియంతను కానని ప్రకటించడం కేవలం అసంబద్ధమని ఆయన అన్నారు.

తన నియంతృత్వాన్ని ఆమోదించి ప్రజలు తనకే వోట్లు వేస్తారని శ్రీమతి ఇందిరాగాంధీ ఆశిస్తున్నారనీ. అయితే ప్రతిపక్షాలు ఏకమై కాంగ్రెస్ పార్టీ చీలిపోయి ఉండడంవల్ల ఆమె ఆశయం కొనసాగే వీలులేదనీ ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ఏం చెప్పినా దానిని శాసనంగా భావించవలసిన పరిస్థితి కాంగ్రెస్ నాయకులందరికీ ఏర్పడడంవల్ల ఆమె నాయకత్వం ఎప్పుడుతొలగిపోతుందా అని అనేకమంది కాంగ్రెస్ వారే ఎదురు చూస్తున్నారనీ కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే వారు ఇందిరాగాంధీ నాయకత్వానికి ఎసరు పెట్టబన్నారనీ ఆయన అన్నారు.

చైనా తోడ్పాటుతో పాకిస్తాన్‌లో పరిశ్రమ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

చైనా సహాయంతో తక్షశిలవద్ద నిర్మించిన మెకానికల్ పరిశ్రమ ఒక దానికి పాకిస్తాన్ ప్రధాని భుట్టో నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

ప్రభుత్వం ఏర్పాటుపై సి.పి.ఐతో చర్చించలేదని బారువా వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఎన్నికలతర్వాత కేంద్రంలో కాంగ్రెస్ సి.పి.ఐ మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని గురించి ఉభయ పార్టీలమధ్య చర్చలేమీ జరగలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దారువా నేడిక్కడ అన్నారు.

పత్రికా ప్రతినిధులడిగిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ దారువా పైవిషయంచెప్పారు

కాంగ్రెస్, సి.పి.ఐ పార్టీలమధ్య కొన్ని ప్రాంతాలలో ఎన్నికల సర్దుబాట్లు మాత్రమే జరిగాయనీ, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడులలో మాత్రమే ఈ సర్దుబాట్లు జరిగాయనీ అయన అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ కేంద్రంలో సుస్థిరప్రభుత్వాన్ని ఏర్పాటు చేయజాలదని నిన్న సి.పి.ఐ: ప్రధాన కార్యదర్శి శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించకోరగా శ్రీ దారువా మాట్లాడుతూ తానీ విషయంలో శ్రీ రాజేశ్వరరావుతో ఏకీభవించజాలనని అన్నారు.

ప్రభుత్వంలో నియంతృత్వ పోకడలను గురించి సి.పి.ఐ. నాయకుల ప్రకటనను గురించి శ్రీ దారువా అభిప్రాయం అడుగగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో కూడా సి. పి. ఐ. అభిప్రాయంతో తాను ఏకీభవించజాలనని అన్నారు.

శ్రీ సంజయ్ గాంధీకి ఎన్నికలలో పోటీ చేయడానికి పార్టీ టికెట్టు ఇవ్వడాన్ని గురించి శ్రీ దారువా ప్రస్తావిస్తూ యువ నాయకుణ్ణి ఎన్నికలలో పోటీకై నామినేట్‌చేయడానికి అతను ఎంతకాలంగా రాజకీయాలలో ఉన్నాడనేది ప్రశ్నకాదనీ శ్రీ సంజయ్ గాంధీ తన్ను తక్కువ రాజకీయ అనుభవం ఉన్న యువకులను కూడా నామినేట్ చేయడం జరిగిందనీ ఆయన చెప్పాడు.

తాను కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఏదీ చేసినా ప్రధానితో సంప్రదించే చేశాననీ, ప్రధానికై పదవులు ఒత్తిడులు ఉన్నాయన్న వదంతి అసత్యమని ఆయన అన్నారు.

ఎన్నికల సమయంలో రాష్ట్రపరిణామాలు వివిధ రాయితీలు ఇవ్వడాన్ని అక్రమంగా భావించనవసరం లేదనీ, సంక్షేమ కార్యక్రమాల అమలును మధ్య మధ్యలో ఆపడానికి వీలులేదనీ ఆయన అన్నారు.

"వోటు, నోటు" నినాదంపై నలుగురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయి ప్రజలకు వోట్లతోపాటు నోట్లు కూడా అడగడం వల్ల రాజ్యసభలోని నలుగురు కాంగ్రెస్

పంచాంగం

శనివారం, ఫిబ్రవరి 26

స్వస్తిశ్రీ చాంద్రమాన నలనామ సంవత్సర ఫాల్గుణ శుక్ల అష్టమి రాత్రి గం. 9-34 నిలువరకు. తదుపరి నవమి. రోహిణి రాత్రి గం. 8-26 నిలువరకు, తర్వాత మృగశిర. వర్జ్యం సాయంత్రం గం. 6-27 నిలువ నుండి గం. 8-15 నిలువ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ అశుభము.

మధ్యాహ్న సాయం సమయము లు వ్యాపారపు ఒప్పందములకూ బహిరంగ సభలకూ అశుభము.

వ్యాపారరంగం:- వెండి బంగారములు స్టాకులు, పేర్ల ధర తగ్గును. నూనెలు, నూనెగింజలు, ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, ఫిబ్రవరి 26

విస్మరించరాని అసంతృప్తి

లక్షలాది ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి విద్యావంతులు, నగరంలో మొన్ననాయంత్రం శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రసంగాన్ని వినడానికి వెళ్లారంటే, అదొక తమాషా పరిణామంగా భావించడం ఎవరికైనా పనితనమే అవుతుంది:— శ్రీ జయప్రకాశ్ వయోవృద్ధుడు:— ఆయన ఆరోగ్యంకూడా బాగులేదు:- తీవ్రమైన రుగ్మతతో బాధపడుతున్నవ్యక్తి:-ప్రసంగంలో వాగ్ధాటిని ప్రదర్శిస్తారని ఎవరూ భావించలేదు:— ఒకానొక "నిరసన"కు, (ఇంగ్లీషులో ప్రొటెస్టుకు) ఆయన చిహ్నం:— ఇవాళ మధ్య తరగతి ప్రజలలోనూ, ఇంకా అనేక వర్గాలలోనూ తీవ్రమైన అసంతృప్తి ఉంది:- దాన్ని వ్యక్తీకరించడానికి వాళ్లకు మార్గంలేదు:- అనేకానేక బాధల వలయంలో నాట్లుయిరుక్కున్నారు:-అన్నింటిలోనూ అతిముఖ్యమైనది ఆర్థికబాధ:- జీవనావసరవస్తువులధరలుమళ్లీ పెరిగాయి:— ముఖ్యంగా నికరాదాయవర్గాల వారి బాధ వర్ణనాతీతం:— ఎమర్జెన్సీకిముందు యిదేబాధ పడ్డారు:- అత్యవసర పరిస్థితి ప్రకటించిన కొత్తలో సర్వత్రా కొంత క్రమశిక్షణ వచ్చిన మాట వాస్తవం:— ధరలు కూడా అదుపులో నికి వచ్చాయి:-పత్రిక వాణిజ్య సంఘాలవారు కొంచెం భయపడ్డారు:- ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకొంది:— వాటితో పాటు మంచి వర్షాలు పడినందువల్ల, పంటలు పుష్కలంగా పండాయి:- ఆహారధాన్యాల ధరలు తగ్గాయి:— మానవ ప్రయత్నమూ, దైవబలమూ, రెండూ కలిసివచ్చి, ఆర్థిక రంగం మెరుగుపడింది:— కనీసం అలా భావించాము:- అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరవాత సుమారు ఎనిమిది మాసాలు ధరల రంగం నిలకడగా ఉంది:— అంతే, నెమ్మదిగా భయం తొలగి తగ్గిపోయాయి:- వర్తక వాణిజ్య వర్గాలలో సంఘ వ్యతిరేక ప్రవృత్తి మళ్లీ విజృంభించింది:- ధరలు మళ్లీ విజృంభించడం ప్రారంభించాయి:— సామాన్య ప్రజల గతి ఏమిటి?- పరిస్థితులు దిగజారిపోతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదు:- అది చూసి సామాన్యుల, మధ్య తరగతి ప్రజల సహనం సశించింది:- ఐతే, ఎమర్జెన్సీ అమలులో ఉంది కనక, కనీసం పత్రికాముఖం గానైనా తమ గోడు వ్యక్తీకరించడానికి అవకాశం లేకపోయింది:- ఎమర్జెన్సీ ప్రకటన ఉద్దేశం మంచిదే కావచ్చును:— తద్వారా ప్రభుత్వం కొన్ని మంచి ప్రయోజనాలను సాధించిన మాట కూడా వాస్తవం:- ఐతే, బ్యూరోక్రసీ అధికారుల ధర్మమా అని అది దమన విధానానికే ఎక్కువ తోడ్పడింది గాని, మొదట్లో అనుకున్న ఫలితాలు సాధించలేకపోయింది:- ఈ దిగజారుడు పరిస్థితిని శ్రీమతి గాంధీ కనిపెట్టకపోలేదు:— ఎమర్జెన్సీ ప్రభావం సన్నగిల్లిందనీ, క్రమశిక్షణ మళ్లీ సడలిపోతున్నదనీ ఆమ కొండు మూడు సందర్భాలలో అన్నారు కూడా:- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే మేల్కొని పరిస్థితిని చక్కదిద్దివలసింది:— అలా జరగలేదు:— యథార్థాన్ని మరుగుపర్చి, సెన్సార్ నిబంధనలను మరింత గట్టిగా అమలుచేస్తే చాలునని పాలకులూ, అధికారులూ భావించారు:- దానివల్ల ప్రజలలో అసంతృప్తి మరింత ఎక్కువయింది గాని మూల సమస్య పరిష్కారం కాలేదు:- ఎలా అవుతుంది?— ధరలు తగ్గు ముఖం పట్టాయని ప్రభుత్వం ప్రచారం చేసింది:— ఇలు బజారులో వాస్తవ ధరలకూ అటు సర్కారువారి ప్రకటనలకూ సంబంధం లేకండా పోయింది:- ప్రభుత్వం ఏదైనా పోగొట్టుకోవచ్చును గాని, తన ప్రకటనల పట్ల ప్రజా విశ్వాసాన్ని పోగొట్టుకోరాదు:- యథార్థాన్ని ఉన్నదున్నట్లు చెపితే, ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలుస్తారు:— అవసరమైన త్యాగాలు కూడా చేస్తారు:- ముఖ్యం పెడితే విశ్వాసం పోగొట్టుకుంటారు:— తమ గోడు చెప్పడానికి కూడా వీలులేని కఠిన శాసనాలు అమలుపరిస్తే ఉత్సాహాన్ని స్థైర్యం కోల్పోతారు:. అత్యవసర పరిస్థితిని, సెన్సార్‌ను ఔషధం వలె మోతాదుగా వాడాలి గాని, మితిమీరితే ఉద్దేశించిన ఫలితాలకు బదులు వ్యతిరేక ఫలితాలు వస్తాయి:- ఎమర్జెన్సీని ఎప్పుడు విధించాలో, ఎప్పుడు ఉపసంహరించాలో, సరిగా అంచనా వెయ్యగల్గడమే రాజ్యతంత్ర ఎత్తుగడ:-

అంచేత పాలకవర్గం యిక నైనా సరియైన అంచనా వేసుకుని, అసంతృప్తి కారణాలను తొలగించడం అవసరం:— అదే తక్షణ కర్తవ్యం:— అలనాడు నెపోలియన్ "సైన్యం కాళ్లతో కాదు, బుర్రతో నడుస్తుంది," అని చమత్కరించాడు:- అదే విధంగా ప్రజలుకూడా "బుర్రతో" ప్రభుత్వాలను సమర్థిస్తారు:-ఆహారపదార్థాల తదితర జీవనావసర వస్తువుల ధరలు తారాపథంలో విహరిస్తూంటే, ఎమర్జెన్సీవల్ల కలిగిన లాభాల్ని తలుచుకుని ప్రజలు మురిసిపోవడం అనాథ్యం:-జాతికి క్రమశిక్షణ ఎంతో అవసరంగాని, అన్ని వర్గాలవారూ క్రమశిక్షణ పాటించినప్పుడే అనినాదానికి ఆదరణ లభించి, సాఫల్యం చేకూరుతుంది:— వర్తక వాణిజ్య వర్గాలవారు యథేచ్ఛగా ప్రజల్ని దోచుకుంటూంటే, క్రమశిక్షణ ఏమైందా, ఎమర్జెన్సీ నిబంధనలు ఏమైనాయా అని ప్రజలు విస్తుబోతున్నారు:— ధరలు దారుణంగా పెరుగుతూంటే, ధరలు తగ్గిపోయాయంటూ కుళ్లుభత్యంలో కోత పెట్టడం నికరాదాయ వర్గాలవారికి పుండుమీద కారంజల్లినట్లుగా ఉంది:- వీటన్నింటి గురించి పాలకవర్గం ఎందుకు ఆలోచించడంలేదో తెలియదు:- మరోవైపున ధరల్ని అదుపులో పెట్టడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నది?- నూనెగింజల కొరత వచ్చి పడిందనడం యథార్థంకాదు:- ఇదంతా గుజరాత్ నూనె మిల్లుల యజమానులూ, వేరుశనగ ఉత్పత్తిదారులూ కలిసిచేసిన గారడీ:- ఇది ఒక ఉదాహరణ:— ఇలాంటివి కొల్లలున్నాయి:- వీటికితోడు నిరవధికంగా ఎమర్జెన్సీ కొనసాగింపు కాస్తంత చైతన్యవంతులైన వారందరికీ మానసికంగా బాధాకరంగా ఉంది:- ఎన్నికలు నిర్వహించడానికి తగిన వాతావరణం ఏర్పడిందని పాలకవర్గం భావించిననాడు, యింకా ఎమర్జెన్సీని కొనసాగించడంలో అర్థంలేదు:- ఒకానొక అనాధారణ పరిస్థితివల్ల అది విధింపబడింది — ప్రజలు ఆమోదించారు:- పూర్తిగా సహకరించారు:-దాన్ని తొలగించవలసిన సమయంవచ్చింది. అదే విధంగా, సెన్సార్ నిబంధనలను పూర్తిగా రద్దు చేస్తేగాని అటు రాష్ట్రాలందరికీ ఉక్కిరి బిక్కిరిగా ఉంటుంది. దేశవ్యాప్తంగా పరీక్షలకు లందిస్తున్న వార్తల ప్రకారం, ప్రతిపక్షాల సభలకు జనం తండోపతండాలుగా వస్తున్నారు:- ఆ వార్తలందిస్తున్న పరిశీలకులు ప్రతిపక్ష జనుభూతిపరులు కానేకారు:— కాంగ్రెస్ జనుభూతిపరులు:- అది దేనికి చిహ్నమో పాలకులు అర్థం చేసుకుని, ప్రజల అసంతృప్తి కారణాలను తక్షణం తొలగించాలి:- ప్రతిపక్షాల సమైక్యమంతా అతుకుల బొంత అనే అంశ మొక్కటే తదేకంగా పక్షిరాట్నంవలె వల్లించి లాభంలేదు:— వాలకవర్గం మాటలకూ చేతలకూ మధ్యనున్న అఖాతంవల్లనే సమస్యలుత్పన్నమవుతున్నాయి:— కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం లేదు కనుక, కాంగ్రెస్ ఏది చేసినా ప్రజలు ఆమోదించాలనడం రాజ్యతంత్రి దక్షత కానేరదు.

ఈసారి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాలో మాజీ మహారాజులకూ, రాజకుటుంబాలకూ, జమీందార్లకూ అనన్య ప్రాతిపదికం లభించింది:- ఆ జాబితాలో యూత్‌కాంగ్రెస్ ప్రతినిధులకంటె మాజీ మహారాజులే ఎక్కువసంఖ్యలో ఉన్నారట:- మధ్య ప్రదేశ్‌లో, బిహార్‌లో, ఉత్తరప్రదేశ్‌లో, సౌరాష్ట్రలో, మహారాజులకు బహుశా అంబులో కాంగ్రెస్ టికెట్లు ఎందుకిచ్చారని ఒక సందేహాన్ని ఒక దాయవారాసి వారజచేస్తే, "వాళ్లలో 1971 తరవాత గెలవగల్గిన మొట్టమొదటివాళ్లు:- వెనకటి ప్రత్యేక హక్కులూ, గౌరవాలూ, ఇప్పుడు వాళ్ళకు లేవు."అని ఆయన జవాబిచ్చారట:- అంటే మాజీమహారాజుల పక్షంలో అభ్యంతరం ఉండకూడదని భావం:- సరేమరి:- ఒకనాడు మహారాజైనంతమాత్రాన యిదివ కాంగ్రెస్ నాయకుడు కాకూడదని ఎక్కడుంది? అంటేగా, ప్రజలకు మహారాజులన్నా పడేవు పేరేమటలూ, రత్తిపిట్టలూ, యింతవరకూ తగ్గలేదు:- "రాజు" శబ్దంలోనే ఆ మాజు ఉంది:- "అతడికే పట్టాభిషేకం మహారాజు: హోయిగా కాలుమీద కాలువేసుకుని కూర్చోగలడు."అంటారు: అనగా జీవితకోసం క్రమంచేసనవసరం లేకండా హాయిగా రాజకీయం చెయ్యగలిగినవాడు "మహారాజు." అంత అందమైన జీవితం మరొకటి ఉండదని భావం:- "రాజీ" శబ్దానికికూడా అంత గ్లామరూ ఉంది:- "మా కోడిలు రాజీగారిలా మాట్లాడుతున్నారు" పత్రికలూ ఎడిపుకుంటుంది గాని పూదికపల్లంత పని చెయ్యడు" అని అత్తగారు మీద ఫిర్యాదులూ చెప్పుకుంటారు అత్తమరదళ్లలో చిన్నతనం:- తెలుగు కవులిలా కవయితలుకూడా ప్రయోగించే ప్రయోగాలే:- కొన్ని కాలాలు పత్రికలే వార్తలూ "రాజీగారు"అని పిలిస్తాయి:- "రాజీగారు ఇవాళ ఎంపో అలిగారు:- "రాజీగారు అలిగి నిరాకరించారు." అంటూంటారు కవిత్రయ ప్రియులు:-నిజమేమంటంలోకూడా అలాంటి వాడ్లుంటారు:- అందులో అసేజీయం ఏదీ లేదు:- పెద్దవాళ్ళ పెళ్ళాలే భార్య అన్నట్లు, వాళ్ళంతా జీవితంలో మధ్య తరగతి ఇల్లాళ్ళందరూ"రాణీ"లు; వాళ్ళ శ్రీవారాళ్ళందరూ "రాజు"లు:- అలా పిలుచుకోవడంలో హాయం దేముంది: దీనిలోకంలో కనిపిస్తే అదొక అనిర్వచనీయ అనందం:- అంచేత ప్రజలకి మాజీ మహారాజుల్ని చూసినా యింకా మోజు:- వాళ్ళను దర్శించడమే భాగ్యం:-వాళ్ళతో మాటాడడమే "పట్టంగట్టడం." అ కిటుకు కాంగ్రెస్ పెద్దలకు తెలుసు:- మా కే మహారాజుల్ని ఎన్నికల్లో నిలబెడితే వోట్లు పడ్డం కుదుస్తుంది:- ఇలు పార్టీకి లాభం:- అటు "మాజీ"లకూ మంచి:- వెనకటి అధికారం ఎలాగూ పోయింది:- కొత్తరాజకీయాధికారంవస్తే సంతోషమే కదా:- ఇక సోషలిజమ్ సంగతంటారా దాని అర్థమేమిటో స్పష్టంగా తెలంటివో. ఎవరికీ తెలియదు:- కాగల కార్యాన్ని గంధర్వులు తీరస్తారన్న సామెతగా సోషలిజమ్ సంగతి పెద్దలు చూసుకుంటారు:- ఎన్నికల్లో గెలిచిన మహారాజులు నాలుగేళ్ల కాలమేమి కాలువేసుకుని హాయిగా కాలక్షేపం చెయ్యగలుగుతారు.

* * *

బహుశా ఇంచుక మాజీమహారాజులు ఒక్కసారిగా కాంగ్రెస్ టికెట్లు కోరకపోయేసరికి యూత్‌కాంగ్రెస్ వాళ్ళకు టికెట్లు యిచ్చేయవలసి వచ్చిందేమో. మధ్య ప్రదేశ్‌లో ఒక సన్యాసి ఎన్నికల్లో నిల్చోనడికు ఇండిపెండెంటుగా వోటు చేస్తున్నాడట:- నిన్నటిగా ఏ తత్వం కోసం పోరాడుతున్నారు? అన్నారు. ఆయన "మధ్యంతర్వెత్ నిర్మల్ చిత్తం, నిర్మల్ చిత్తే నిర్మోహ్యాల్"- అన్నాడు. అర్థం కరువుగా:-ఆ నిర్వచనం"ప్రచారం మధ్య ప్రదేశ్ సన్యాసి నిర్మలచిత్తుడు కాదన్నమాట:- అది బరువాటం:— దాన్ని పూర్తిగా చెయ్యడానికి కూడా వీలుంది:- అవ్యాక్తిక చింతన ఎవరికి లోకకల్యాణంలోకి దిగినా, ఎన్నికలలో గెలవాలనే నిశ్చలచిత్తం అతడికి ఉంది:- పైగా, సన్యాసియాగానే అతడు ఎన్నికలలో పోటీచేస్తే, కాంగ్రెస్‌కి వీస్తేమ - సమస్యకర్యలా సన్యాసియాగా చెయ్యాలని గీతాచార్యుని ఉపదేశం:- గాంధీకి కూడా అదే అనిపించింది:- మహాత్ముడు పైకం ఒకటకంగా సన్యాసిడు కదా:- ఆయన సర్వసంగ పరిత్యాగి - కాబట్టికూడా పిలిపిట్టుకుని పెట్టుకుని పరిపాలించారు:- యోగం చెక్కుచెదరకుండా నప్పుడు, యోగియైనా చెక్కుచెదరకుండా ఉంటాయి:- గాంధీకి కట్టుయోగి:- మధ్యప్రదేశ్ సన్యాసి కూడా కట్టుయోగి:- దేశం అసాధారణ పరిస్థితుల నెదుర్కొంటనప్పుడు, మహారాజులతో పాటు సన్యాసులు కూడా కర్మక్షేత్రంలోకి దిగితే అందులో మన చరిత్రలో పట్టన్నదే - అలనాడు విజయనగర సామ్రాజ్య స్థాపనకు నిరుడు దిగించిన దెవరు:- విద్యారణ్య స్వామికాదా:- పత్రపతి శివాజీ గురువు రామదాసు సన్యాసి కాదా:- రాజస్థాన్ కళాపీఠిలో ఎందరో సన్యాసులు రాజకార్యాలు నెరపి రాజకీయాలు నడిపించారు:- పంచేంద్ర చంద్రుడి సమీప అనిందమలం లోంచి తీసి మనం పాడుకుంటున్న "వందేమాతరమ్"గీతాన్ని నవల్లో అలా పేర్కొంటేవరకూ సన్యాసికాదా:- అంటేగా మధ్యప్రదేశ్ సన్యాసి మన సంస్కృతి జాతీయ వారసత్వాన్ని నిలబెడుతున్నారు:- గాని ఆచార భంగానికి వార్తలకెక్కు:- పైగా, ఏ రాజకీయ పక్షంలోనూ చేరకుండా. ఇండిపెండెంటు అభ్యర్థిగా నిలబడ్డాడంటే, అతగాడు నిర్దుష్టంగా క్రుడిస్తున్నమాట:- అలాంటి పరిస్థితి కుడికి అధికార పక్షాన్ని అంటకట్టడం మహాపరాధం:- అంతే మాని ఎవ్వరో ఏమిటో తెలియదు:- అని నిరూపక పర్యంలోని ప్రజలకు ఎలాంటివాళ్ళనాలు చేస్తున్నారో తెలియదు:- ఇవ్వ ఏరాలు రెండూ కొట్టాయకం చేస్తూ నంటున్నారేమో.

* * *

ఆ కొనన మాజీ మహారాజులు:- యా కొనన సన్యాసులు:- మధ్యలో ఒకరకరంవారు:- మొత్తంమీద అభ్యర్థులలో సమస్త వర్గాలవారూ ఉన్నారు:- అదొక సంస్కృతి:- అంటేగా మన భారతీయ సంస్కృతికి సంపూర్ణ నాదల్యం:- అనాది నుండీ భారతీయ సంస్కృతలో రెండు అంతర్భాగాలున్నాయి:- బహిర్భాగం పల్లె. అంతరంగం పట్టణం. ప్రజలకు అంతులేని భక్తి పరవశత్వాన్నాయి:- మహారాజు నాశిత్తు తైవాలనుకుంటారు:- కనుక అరాధించాలి:- ఆర్టిఆర్టిల్ చెప్పినట్లు, "అందరు మనుషులూ సమానం: కొందరు మనుషులు ఎక్కువ సమానం:" అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థలో, మాజీ మహారాజులు ఎక్కువ సమానం:-కాబట్టి వారికి అత్యధిక ప్రాతిపద్యంయివ్వాలి:- స్వాతంత్ర్యానికి పూర్వంబొందాయిలోయుపకరంలోగోపకిలం అంటే మోజు ఎక్కువగా ఉండేది:- కోటీశ్వరుల సమాజులు, కుబేరులైనా సోషలిస్టుపార్టీలో చేరి సరదాగా కాలక్షేపం చేసేవారు:- అప్పుడ్డి ప్రత్యేకం సోషలిస్టు నాయకుడు యూసఫ్ మెహరాలీగారి యింట్లో సమావేశాలకు కోటీశ్వరులు కుమారులు,అనగా "కోటీశుతనయు"లు. అధికసంఖ్యలో వచ్చేవారు:- పెద్దపు రంగు సోషలిజానికి చిహ్నం కనుక ఎర్రటి జెండా, నీలి రిబ్బన్, ఎర్రటి మఖమల్ కాలెట్టు ధరించి, ఎర్రటి కార్డ్లెస్ తివాసీలు వెంట తెచ్చుకుని కూర్చునేవారు:- సోషలిజాన్ని వాదించడానికి అదొక మార్గం:- ఇలా ఎంతకుడిగా చేసుకో ఎవరానికి వస్తు సంగతులు చెప్పూ అలాగే సోషలిజమ్ కూడా:-

[నోరాశ్రీ]

30 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కనీస అవసరాలే తీరలేదని మొరార్జీ విమర్శ

షోలాపూర్, ఫిబ్రవరి 25 (యూఎన్ఐ)

గత 30 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పేదలు కనీస జీవితావసరాలైనా తీర్చుకోలేకపోయారని జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

ఇట్టి పరిస్థితిలో కాంగ్రెస్‌ను ఓడించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నెలకొల్పుతో వారని ఆయన సన్నిహిత్యపరిచిన పలు బహిరంగసభలో మాట్లాడుతూ ప్రజలను కోరారు.

దేశంలో ఆర్థిక పరిస్థితులు, సమస్యలు స్థిరీకరించడానికి కాకుండా ప్రజల ఓట్లు స్థిరపర్చుకోవడానికి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అరాచకాలను శ్రీ మొరార్జీ ఎండగట్టారు.

తాము అధికారానికి వచ్చే సమయంలో, ప్రస్తుత ప్రభుత్వం తన స్వార్థంకొరకు చేసిన రాజ్యాంగ సవరణలను తొలగించి ప్రజల న్యాయమైన హక్కులను పరిరక్షించగలమని ఆయన వాగ్దానంచేసారు.

గత 19 నెలలుగా అధికార వాటా పొందిన సమయంలో వారు ఎక్కడ అభ్యర్థులలో సమస్త వర్గాలవారూ ఉన్నారు:- అదొక సంస్కృతి:- అంటేగా మన భారతీయ సంస్కృతికి సంపూర్ణ నాదల్యం:- అనాది నుండీ భారతీయ సంస్కృతలో రెండు అంతర్భాగాలున్నాయి:- బహిర్భాగం పల్లె. అంతరంగం పట్టణం. ప్రజలకు అంతులేని భక్తి పరవశత్వాన్నాయి:- మహారాజు నాశిత్తు తైవాలనుకుంటారు:- కనుక అరాధించాలి:- ఆర్టిఆర్టిల్ చెప్పినట్లు, "అందరు మనుషులూ సమానం: కొందరు మనుషులు ఎక్కువ సమానం:" అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థలో, మాజీ మహారాజులు ఎక్కువ సమానం:-కాబట్టి వారికి అత్యధిక ప్రాతిపద్యంయివ్వాలి:- స్వాతంత్ర్యానికి పూర్వంబొందాయిలోయుపకరంలోగోపకిలం అంటే మోజు ఎక్కువగా ఉండేది:- కోటీశ్వరుల సమాజులు, కుబేరులైనా సోషలిస్టుపార్టీలో చేరి సరదాగా కాలక్షేపం చేసేవారు:- అప్పుడ్డి ప్రత్యేకం సోషలిస్టు నాయకుడు యూసఫ్ మెహరాలీగారి యింట్లో సమావేశాలకు కోటీశ్వరులు కుమారులు,అనగా "కోటీశుతనయు"లు. అధికసంఖ్యలో వచ్చేవారు:- పెద్దపు రంగు సోషలిజానికి చిహ్నం కనుక ఎర్రటి జెండా, నీలి రిబ్బన్, ఎర్రటి మఖమల్ కాలెట్టు ధరించి, ఎర్రటి కార్డ్లెస్ తివాసీలు వెంట తెచ్చుకుని కూర్చునేవారు:- సోషలిజాన్ని వాదించడానికి అదొక మార్గం:- ఇలా ఎంతకుడిగా చేసుకో ఎవరానికి వస్తు సంగతులు చెప్పూ అలాగే సోషలిజమ్ కూడా:-

[నోరాశ్రీ]

ఫ్రెంచి జర్మన్ రష్యన్ భాషలలో డిప్లొమా పరీక్షల తేదీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ఫ్రెంచ్, రష్యన్, జర్మన్ భాషల యూనివర్సిటీ డిప్లొమా పరీక్షలు దరఖాస్తులు పూర్తి పడిన తేదీలోగా పంపుకోవాలి.

పరీక్ష రుసుము పలాసము దరఖాస్తులకు జతచేయాలి. ఈ గడువు దాటినవారు జరిమానా రూపాయల ఆలస్య రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించి పలాసము దరఖాస్తులు పంపవచ్చు పూర్తి పడిన తేదీలోగా పంపుకోవాలి.

ఫ్రెంచిలో జూనియర్ డిప్లొమా పరీక్షలు జూన్ 1న, సీనియర్ డిప్లొమా పరీక్షలు ఏప్రిల్ 21న, అడ్వాన్స్డ్ డిప్లొమా పరీక్షలు ఏప్రిల్ నాలుగున ప్రారంభమౌతాయి.

రష్యన్ భాషలో సీనియర్, జూనియర్ డిప్లొమా పరీక్షలు ఏప్రిల్ నాలుగున, అడ్వాన్స్డ్ డిప్లొమా పరీక్షలు ఏప్రిల్ 26న, జర్మన్‌లో సీనియర్ జూనియర్ డిప్లొమా పరీక్షలు మార్చి 24న ప్రారంభమౌతాయని పరీక్షల కంట్రోలర్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

యువజన కాంగ్రెస్‌కు 500 మంది రాజీనామా

హైదరాబాద్, ఫిబ్రవరి 25

శ్రీ జగజీవన్‌రామ్ సమక్షంలో యువజన నాయకుడు శ్రీ ఎన్. వైశాలిరెడ్డి చేసిన ప్రకటనప్రకారం ప్రకటిస్తూ కాంగ్రెస్ పదవుల పట్ల నిరసన వ్యక్తపరిస్తూ గత మంగళవారం నాడు ఐదు వందల మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలు జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం. సింధిరెడ్డి నాయకత్వంలో ప్రకటించి యువజన కాంగ్రెస్‌లో చేరారని ఒక ప్రకటనలో తెలియచేశారు. యువజన కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన వారిలో ఈ క్రింది వారు ఉన్నారు: శ్రీ మోహనరావు (సికింద్రాబాద్) శ్రీ పి. వెంకటేశం (పూడూరు) శ్రీ శంకరయ్య (ఘటకేసర్) శ్రీ మల్లేశం (మెడిపల్లి) శ్రీ శ్రీనివాసరావు (యాచారం) శ్రీ ఎం.వాకర్ గౌడ్ (రాజేంద్రనగర్) శ్రీ జి. గోవిందరెడ్డి (హయాత్‌నగర్) శ్రీ పరమేశ్వర్ (తుంకుంట్ల) శ్రీ సదాశివరెడ్డి (తుంకుంట్ల) శ్రీ జగన్నాథరెడ్డి (చేవెళ్ల) శ్రీ మహాకరగౌడ్ (మర్పాయిగూడ) శ్రీ ఎం. సత్యనారాయణ (ఇబ్రహీంపట్నం) శ్రీ విద్యాసాగర్ శ్రీ దేవేందర్ (నార్సింగి) ప్రభృతులు ఉన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి నిజామాబాద్ జిల్లా ప్రజల మద్దతు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, ఫిబ్రవరి 25

లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించటానికి కృషిచేయాలని నిజామాబాద్ జిల్లా బంజారాలు తీర్మానించినట్లు జిల్లా బంజారా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హాతీరామ్‌నాయక్ చెప్పారు. జిల్లా అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. విశ్వనాథంగుప్త ఒక ప్రకటన చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యం. రామగోపాల్‌రెడ్డికి బలపరచాలని పిలుపునిచ్చినట్లు తెలియచేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా సమితి కార్యకర్తలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించటానికి కృషిచేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి చెప్పారు.

నిజామాబాద్ జిల్లా జనతా ఇలేమా ఇటీవల శ్రీ యం. వి. పటేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ యం. రామగోపాల్‌రెడ్డిని బలపరచాలని నిర్ణయించారు.

అచ్చంపేట పట్టీ వ్యాపారుల ఇళ్లపై అధికారుల దాడి

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (పిటిఐ)

మహబూబ్‌నగర్ జిల్లా పెట్టాడు, అచ్చంపేట గ్రామాలలోని పట్టీవ్యాపారుల ఇళ్లపై ఇటీవల అదాయపన్నుశాఖ సిబ్బందిగం అధికారులు దాడులపై రెండ్రోజుల రూపాయల గుర్తుతెలియని, అపరిమిత యూ పైన పలువురి ప్రాపర్టీ సర్టిఫికేట్లు స్వాధీనం చేసుకొన్నారని విన్న ఇన్పుడి చెలువడిన అధికార ప్రకటన వలన తెలిసింది.

ఉపాధ్యాయ సంఘం ప్రతినిధుల విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 25

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎం. గోపాల్, కార్యదర్శి శ్రీ పి. ఓబులేశులు ఇటీవల రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావుని కలిసి ఒక వినతిపత్రం సమర్పించారు. ప్రధాన అధ్యాపకులకు ఇచ్చే అలవెన్సులు పెంచాలని, శిక్షణ లేని తాత్కాలిక ఉపాధ్యాయులను రద్దు చేయాలని, శిక్షణ పొందిన పట్టభద్రులకు ప్రమోషన్ ఇవ్వాలని వారు ఆ వినతి పత్రంలోకోరారు.

ఈ సమస్యలపై తాను సానుకూల చర్యలు తీసుకుంటానని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

హుసేనీవాలా సరిహద్దులో తిరిగి రాకపోకలు ప్రారంభించే సూచన

ఫిరోజ్‌పూర్, ఫిబ్రవరి 25

భారతదేశం-పాకిస్తాన్‌సరిహద్దు హుసేనీవాలా సరిహద్దులో తిరిగి రాకపోకలు ప్రారంభించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ వై.బి. చవాన్ ప్రకటించారు.

వీసాలు, అధికారులు, ఆశ్రయాలు, వివిధ వార్తలు కేంద్రంలో అధికారాన్ని వైపరీతం చేసుకోవడానికి, నేను చేయలేకపోయాను. అయితే వారి ఆశయాలు వైవిధ్యం మూలంగా ప్రభుత్వాన్ని వాటు నడుపలేరని విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ వై.బి. చవాన్ నిన్న ఇక్కడ తెలియచేశారు.

కేంద్ర ప్రభుత్వాన్ని బలహీన పరచేందుకే అకాలీదళ్ ప్రతినిధులతో చేరిందని ఆయన ఆరోపించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నియంత అని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శ గురించి శ్రీ చవాన్ ప్రస్తావిస్తూ ఒకరోజు అనే నియంత అంటే దార్శనికారహితంగా వ్యవహరించే ప్రతిపక్షాలు తిరిగి ఎన్నికల్లోపాల్గొనేందుకు అవకాశం కల్పించేదా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పరివాలకూ దేశం వారి క్రమికంగా, వ్యవహారాలకూ ఎంతో అభివృద్ధి చెందినవి, దేశాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు శ్రీమతి ఇందిరాగాంధీకి బాటగా నిలబడాలని శ్రీ చవాన్ అమృతసర్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

భారతదేశం అనుసరిస్తున్న అలీన విదానాన్ని దాదాపు 110 దేశాలు దేశాలు అనుసరిస్తున్నాయని ఆయన అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న ఎన్నికలకు ఎంతో ప్రాధాన్యం వుందని, ప్రజలు తమ ఓటు హక్కును జాగ్రత్తగాయోచించి మరీ వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్రాలకు ఎక్కువగా అధికారాలు ఇవ్వాలనే అకాలీదళ్ కోరిక కేవలం కేంద్రాన్ని బలహీన పరిచేందుకేనని శ్రీ చవాన్ నిన్న లుధియానాలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

దేశ సమైక్యతకు భంగం వాటిల్లకుండా పటిష్టంగా ఏర్పాటైన రాష్ట్రాలు హాయిగా ఉండాలంటే అది కేవలం ప్రధానమంత్రిపదవిలో నాయకత్వం వల్లనే సాధ్యమని ఆయన స్పష్టంచేశారు.

దేశంలో ఒకవైపు కరువు, ఆహార ధాన్యాల కొరతవున్న సమయంలో ప్రతి పక్షాలు హర్తాళ్లు, బంద్‌లు ఏర్పాటు చేశాయని ఆయన విమర్శించారు.

దేశంలో దారిద్ర్యాన్ని రూపుమాపడమే మన ముఖ్య కర్తవ్యమని అందుకు వీలుగా మన నాయక విధానాన్ని మార్చుకోవాలని ఆయన అన్నారు. ప్రజాసమస్యలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేవని శ్రీ చవాన్ అన్నారు.

నియమావళి పాటించాలి

అయ్యా,

శ్రీ జగజీవన్‌రామ్ ఆహారమంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్రం ఒక్కొక్కరికి తక్కువ ధర ఇచ్చి

గృహలక్ష్యాలపై ఎగుమతి సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

ఎగుమతులపై విధించే సుంకాన్ని టిలో గ్రాముకు 50 పూచాయల నుంచి 10 పూచాయలకు ప్రభుత్వం తగ్గించినట్లు అధికార పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఈ తగ్గింపు నిన్నటి నుండి అమలులోకి వచ్చింది.

దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ధరలకులదరలను పరిశీలించిన మీదట, ఎగుమతులు దెబ్బతినకుండా చూడడానికి ఈ ఏడాది పంటబాగా దెబ్బతినడం వల్లనష్టపోయిన రైతులకు పంటపై న్యాయమైన రాబడి వచ్చేటట్టు చూడడానికి సుంకాన్ని తగ్గించినట్లు ఆ ప్రకటనలో వివరించారు.

ఎన్నికల తర్వాత పార్టీ మార్పించాలనే ప్రతిపక్ష యోచనపట్ల ప్రధాని విమర్శ

ఇటర్వ్యూలు. ఫిబ్రవరి 25 (సమాచార్)

వచ్చే లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్‌పై ఎన్నికయిన, తర్వాత బయటికి రావాలంటూ ప్రతిపక్షాలవారు కొత్త ధోరణిని ప్రోత్సహిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి క్షేమకరం కాదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

ప్రతిపక్షాలు లోగడ అనేకమార్లు ఏకమై పోటీ చేసాయని, వారు తిరిగి ఒకటవుతే తాము అభ్యంతరం చెప్పవలసింది ఏమీ లేదని, కాని చేర్పేరు సిద్ధాంతాలు గలవారు ఎంతకాలం ఐకమత్యంగా ఉండగలరని, ఏమి సాధించగలరని ఆమె ప్రశ్నించారు.

మధ్యప్రదేశ్‌లో రెండు రోజులపాటు పర్యటన సందర్భంగా నిన్న మొదటిరోజున జబల్‌పూర్, బిలాస్‌పూర్, మహాసాముంద్, రాయ్‌పూర్, భిలాయ్, రాజనందగావ్, బాలాఘాట్, చింద్‌వారా, అమ్లా, భోపాల్ మొదలైన చోట్ల జరిగిన బహిరంగసభలలో ఉపన్యసిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

ఒకవేళ ఆ పార్టీలు నిజంగా సమైక్యమయినాయనుకొంటే మరి వారిలో తమ సిద్ధాంతాలు వదలి రాజీపడిందెవ్వరూ అని ప్రధాని ప్రశ్నిస్తూ ఎవరూ అట్లా చేయలేదంటే కేవలం ప్రజలను మోసగిస్తున్నారన్న మాట అని అన్నారు.

తాను నియంతగా వ్యవహరిస్తున్నట్లు విమర్శించేవారికి ఆమాటకు అర్థం తెలియదని శ్రీమతి గాంధీ అన్నారు. ఆ మాట నిజమే అవుతే వారికి ఈ విధంగా మాట్లాడే అవకాశమే ఉండేది కాదని ఆమె అన్నారు.

ప్రజలు కులం, మతం, ప్రాంతం భావ ఇత్యాది తారతమ్యాలు లేకుండా యోచించి వోటు వేయాలని ప్రధాని కోరారు. గత 30 ఏళ్లలో కాంగ్రెస్ విధానాలవల్ల దేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆమె అన్నారు.

ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికై పాటుబడుతున్నదని, అయితే అదే సమయంలో పారిశ్రామికులకుకూడా సహాయం చేస్తున్నదని ప్రధాని తెలియజేసారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం పలితంగా విదేశాలలో భారతదేశం ప్రతిష్ట పెరిగిందని ఆమె అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ శ్యామచరణ్‌శుక్లా కూడా ఈపర్యటనలో శ్రీమతి గాంధి వెంట ఉన్నారు.

తర్వాత దుర్గ్ వద్ద జరిగిన సభలో ప్రసంగిస్తూ, కాంగ్రెస్‌పార్టీ గుత్తాధిపతుల పార్టీ కాదని ఆమె అన్నారు.

రైతుల శ్రేయస్సుకోసం తామెల్లప్పుడూ కృషిచేస్తున్నామని ఆమె చెప్పారు.

అత్యవసర పరిస్థితిని రద్దుపరచాలన్న ప్రతిపక్షాల అభ్యర్థనను ప్రధాని ప్రస్తావిస్తూ ఈ చర్యవల్ల దేశానికి ఎనలేని మేలు చేకూరిందని అన్నారు. ఈ కాలంలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించామని ఆమె చెప్పారు.

ప్రతిపక్షాలు విదేశాలనుండి నిధులు స్వీకరిస్తున్నాయని తాను చేసిన ఆరోపణపట్ల శ్రీ మొరార్జీదేశాయ్ వెలిబుచ్చిన నిరసన గురించి ఆమె ప్రస్తావిస్తూ విదేశీ సంస్థలు రాజకీయపరమైన మద్దతు ఇస్తున్నాయని మాత్రమే అన్నానని వివరించారు. అంతర్జాతీయ క్షమాభిక్ష సంస్థ, సోషలిస్ట్ ఇంటర్‌నేషనల్ సంస్థ ఈనిధులు మద్దతు ఇస్తున్నాయని ఆమె అన్నారు.

దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దడంలో తోడ్పడవలసిందిగా ప్రధాని నెరు బోవాల్‌లో పలువురు న్యాయవాదులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, రచయితలు పాల్గొన్న సమావేశంలో మాట్లాడుతూ కోరారు.

వచ్చే కొద్దిపక్షం పనియంకాక పందేళ్ల దాకా దేశభవిష్యత్తు పనిపరంగా ఉండగలదని తాను యోచిస్తున్నానని ఆమె అన్నారు.

పేదాపులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి ప్రభుత్వంకల్పించే సౌకర్యాలు పేరొద్ది మందికో కాక అందరికీ లభించేటట్లు చూడాలని ప్రధాని కోరారు.

కార్మికులు, రైతులు కొన్ని ఇబ్బందులు ఎదురై సవ్యటికీ ఉత్పత్తి పెంచనందుకు వారిని అభినందిస్తున్నామని, తర్వాత ఇందోర్‌లో మాట్లాడుతూ శ్రీమతి గాంధీ అన్నారు. ప్రభుత్వం వారి సమస్యల గురించి ఆలోచిస్తున్నదని, అవసరమైనప్పుడల్లా తగు చర్యలుకూడా తీసుకొంటున్నామని కూడా ఆమె అన్నారు.

బోనస్ సమస్యను ప్రస్తావిస్తూ, కార్మికులకు ఆర్థిక సౌకర్యాలు పెంచడంకన్నా ధరల అదుపు ముఖ్యమని శ్రీమతి గాంధీ అన్నారు. ధరలను అదుపులో పెట్టడానికి సకలచర్యలు గైకొనగలమని కూడా అన్నారు.

తర్వాత ఉజ్జయినిలో ప్రసంగిస్తూ ప్రతిపక్షాలకు నిర్దిష్టమైన సిద్ధాంతంలేదని విమర్శించారు.

దిగువ తెల్పిన 'వెంకటేశ్వర గ్రూపు' సభ్యులు రు. 25/-లు పొదుపు చేసి 1976 సంవత్సరం 21వ తేదీన జరిగిన మొదటి డ్రాలో రు. 5000/-, రు. 3,500/-, రు. 2,500, రు. 1000/-, రు. 700/- మరియు రు. 500/-లు గెలుపొందారు.

1) సభ్యత్వము నెం. 1378
శ్రీ హరి ఎస్. రావు. తండ్రి పేరు హరి.
పాత బస్ స్టాండ్. జగిత్యాల-అం.ప్ర. పిన్: 505001.

2) ఎం. నెం. 18516
ఎల్. ప్రేమలీలాదేవి కోవా శ్రీ దామోదరరెడ్డి.
నియాంసగర్. హనుమకొండ.వరంగల్(అం.ప్ర) పిన్:506001

3) ఎం. నెం. 29849
శ్రీ కె. కృష్ణమూర్తి. కృష్ణా క్లాత్ మర్చంట్.
పి. టి. పెంబర్తి, జిల్లా వరంగల్.

4) ఎం. నెం. 28886
శ్రీ ఎ. అదివరు. ఎకౌంటెంట్. కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్. 4-1-77. సదాశివపేట (మెద)
నర్సవరెడ్డి. మెదక్ (అం.ప్ర)

5) ఎం. నెం. 7664
ఆర్. కుమార్, ఇంటి నెం. జి. 4-1-640. హిందుస్థానీ గల్లి. బ్రూస్‌బజార్. హైదరాబాద్.

6) ఎం. నెం. 18751
మీర్జావాయ బద్రూద్దీన్ బేగ్. పోస్టు: నగరమి. వయా హనుమకొండ, తాలూకా, జిల్లా వరంగల్.

7) ఎం. నెం. 18146
జి. శిరణ్, తండ్రిపేరు జి. వెంకట్‌రావు. 4-9-47. అర్యసమాజ్ మందిర్ దగ్గర. బ్రాహ్మణ్‌వాడి. మహబూబ్‌నగర్-అం.ప్ర.

మీరు కూడా మా బాలాజీ గ్రూపులో చేరి రు. 2,00,000. రు. 100,000. రు. 50,000. రు. 25,000. రు. 18,000 లేదా 61,000 బహుమతులలో ఏదైనా ఒక బహుమతిని గెలుపొంద వచ్చును.

త్వరపడండి! సభ్యత్వం పరిమితం!

అధిక వివరాలకు
ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్ బ్రాంచి లేదా ఏజంటుతో సంప్రదించండి/వ్రాయండి.

గుజరాత్ సేవింగ్స్

(అం.ప్ర)హైదరాబాద్ ప్రాంతం బ్రాంచీ లు:- మెయిన్-కోఠి. 4-1-751, బ్యాంక్ వీధి. ఫోన్ : 58706
న్యూశాలిమార్ ఎదుట. హైదరాబాద్-500001

బ్రాంచీలు: 3-38. చంద్రలోక్ బిల్డింగ్. 111 సరోజినీదేవిరోడ్, కోఠిమాండల్ ఎదుట, సికిందరాబాద్-500003. ఫోన్: 72659. * 3-4-577, రె పి న్యూ జో డ్డు (ఎక్స్టెన్ట్) ఎదుట. నారాయణగూడ. ఫోన్: 94405 హైదరాబాద్-500029 * 3199. సుభాష్‌రోడ్, సంతోష్ స్వీట్స్ ఎదుట, సికిందరాబాద్-500003. * అనంత్‌లాడ్జి బిల్డింగ్. హన్మకొండ చౌరస్తా.

హెడ్డాఫీసు: బాంబే- 400002 ఫోన్: 310603-310588, ఇండియా అంతటా బ్రాంచీలు గలవు.

ఏజన్సీలు

* మెసర్స్: ఆర్. రాజేశం ఇంటి నెం: 1-2-86 మెయిన్‌రోడ్. సిద్దిపేట. * శ్రీ బి. వాసుదేవరావు, అన్నపూర్ణ కేఫ్, స్టేషన్‌రోడ్, వరంగల్, గుజరాత్ సేవింగ్స్: కన్యకాపరమేశ్వరి ఆలయం ఎదుట. ఆజాద్‌రోడ్ మచిలీపట్నం, * శ్రీ వి. వి. సుబ్బారావు, న్యూ బిల్డింగ్స్, భాగలమర్రి పి.ఒ. కర్నూల్ జిల్లా (అం. ప్ర.) * వీర విహార్ లాడ్జి, కడప. * మెసర్స్: చక్రవర్తి ఏజన్సీస్. 6-2-91/1/7. ఎస్. జి. పోల్ కాలనీ. ఖమ్మం. * మెసర్స్: రవి ఏజన్సీస్. హోటల్ కిన్నెర ఎదుట, ఖమ్మం (పి. ఒ.) * శ్రీ కె. వి. రామాచారి. తాతగుడి ఆలయం పద్ద. భద్రాచలం (పి. ఒ.) ఖమ్మం జిల్లా (అం. ప్ర.) * శ్రీ డి. వి. రమణ. గోపాలపురం (పి. ఒ.) కేరాఫ్ వై. రామచంద్రరావు. మూహన నగర్. మిర్యాలగూడ. * మెసర్స్: గుజరాత్ ఏజన్సీస్. ఎమ్. కొండారెడ్డి. కాలేజీ రోడ్, ఆర్. టి. సి. బస్ స్టాండ్ ఎదుట. అనంతపూర్ (పి. ఒ.) * మెసర్స్: సూరపి ఎంటర్ ప్రైజెస్. సుభాష్‌రోడ్. అనంతపూర్ (పి. ఒ.) * శ్రీ జావర్ సాదిక్. బ్రాహ్మణ పేటి. పత్తికొండ (పి. ఒ.) * శ్రీ గడం తాతయ్య. తండ్రి భోగేశ్వరరావు. కల్లా (పి. ఒ.) భీమవరం తాలూకా. శ్రీ పల్లూరి రామారావు. జలిహల్ క్యాంప్-8 (పి. ఒ.) సింధనూర్ తాలూకా. రాయచూర్ జిల్లా. * శ్రీ పి. సాంబ శివరెడ్డి, పాలూరు (పి. ఒ.) కడప జిల్లా (అం. ప్ర.) * శ్రీ జి. కాంతారావు, 4/142. శివ రోడ్, అనంతపూర్ (పి. ఒ.) కర్నూల్ జిల్లా (అం. ప్ర.) * శ్రీ వి. నూర్యనారాయణమూర్తి, జీవితభీమా ఏజంట్, భీమవరం (పి. ఒ.) పశ్చిమగోదావరిజిల్లా (అం.ప్ర) * శ్రీ వి. దేవుడు, కేరాఫ్ కోపరేటివ్ వీవర్స్ సొసైటి, పలాస (పి. ఒ.) శ్రీకాకుళం జిల్లా (అం. ప్ర.) * శ్రీ జి. వి. రాఘవులు. బ్రాడీపేట, పాలకొల్లు (పి. ఒ.) * గుజరాత్ సేవింగ్స్, అంబర్ల కేఫ్‌వద్ద. జగన్నాయకపేట, కాకినాడ. * గుజరాత్ సేవింగ్స్, అంజుమన్ బిల్డింగ్స్, లాలాపేట, గుంటూరు. * శ్రీ డి. వెంకటేశ్వరరావు, జి. ఎస్. ఏజన్సీ ఆఫీసు, కంకరగుంట (పి. ఒ.) గుంటూరుజిల్లా (అం. ప్ర.) * శ్రీ రంగా నరసయ్య, ఆర్. టి. సి. బుక్‌స్టాల్, మిర్యాలగూడ (పి. ఒ.) * శ్రీ ఎమ్. ఏ. వహీద్. కేరాఫ్ ఎమ్. పీ. గని. ఎక్సార్ ప్రైజర్, మిర్యాలగూడ (పి. ఒ.) * శ్రీ కె. ఆర్. ప్రసాద రావు. తండ్రి: కె. ఆర్. నాయుడు, మహబూబ్‌నగర్. * శ్రీ పి. వెంకటరెడ్డి, మెట్టుగూడ. మహబూబ్‌నగర్. * శ్రీ కె. నర్సింలు, పండులో ఏడీఏజంట్, పట్టుగూడ. మహబూబ్‌నగర్.

లెవీరద్దు; చౌకధరకు ట్రాక్టరు: జనతా పార్టీ ఒరిస్సాశాఖ ఉపప్రణాళిక

భువనేశ్వర్, ఫిబ్రవరి 25

జనతాపార్టీ జాతీయకమిటీ ఇదివరకే ప్రకటించిన ఎన్నికల ప్రణాళికకు అనుబంధంగా, ఆ పార్టీ ఒరిస్సావిభాగం నిన్న 18 అంశాల ప్రణాళికను విడుదలచేసింది.

ఎన్నికల అనంతరంపార్టీఅధికారంలోకి వస్తే తాము తీసుకొన సంకల్పించిన చర్యలను ఆ ప్రణాళికలో పేర్కొన్నారు.

ప్రణాళికలోని ప్రధాన అంశాలు ఇవి:

(1) రక్షణ దళంలో "కళింగ రెజిమెంట్ ఏర్పాటు"

(2) నిర్ణీత వ్యవధిలో పరదీప్‌లో ఎరువుల కర్మాగారం నిర్మాణం

(3) రాష్ట్రంలో మరో ఉక్కు కర్మాగారం నిర్మాణం:

(4) భువనేశ్వర్‌కు రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలకు, దేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలకు మధ్య విమాయోగదారుల ట్రంక్ డయలింగ్ సౌకర్యం ఏర్పాటు.

(5) ఒరిస్సాకు పేరుగా కస్టమ్స్, ఎక్సయిజు సర్కిల్ ఏర్పాటు:

(6) ఆగ్నేయాసియా దేశాలకు, రాష్ట్రానికి మధ్య విమాన ప్రయాణ సౌకర్యం ఏర్పాటుచేస్తూ, భువనేశ్వర్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధిచేయడం.

(7) రెండు వేలు మించిన జనాభాగల అన్ని పంచాయతీలు, గ్రామాలలోను, అంతకు తక్కువ జనభాగల మారుమూల ప్రాంతాలలోను తపాలా కార్యాలయాల ఏర్పాటు.

(8) అన్ని బ్లాక్‌లలోను జాతీయంచేసిన బ్యాంకుల ప్రారంభం.

(9) ప్రయివేట్ కళాశాలల అధ్యాపకులతో సహా అందరికీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వేతనాల వర్తింపు:

(10) న్యూఢిల్లీ కి భువనేశ్వర్‌కు మధ్య నేరుగా విమాన ప్రయాణ సౌకర్యం.

(11) ధాన్యసేకరణపై లెవీ విధించే పద్ధతి రద్దు.

12 రిజర్వుబ్యాంక్ రూపొందించిన ఫరల సూచి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం నిర్ణయం:

(13) ప్రతిగ్రామంలోనూ మంచినీటి సౌకర్యం అగ్ని ప్రమాదాలకు ఆస్కారంలేని గృహాల నిర్మాణం.

(14) వ్యవసాయ దాడులందరికీ తగ్గింపు రేట్లపై, ట్రాక్టర్లు, విద్యుత్ పంపుల సరఫరా.

మార్చి 1న నగరంలో సినారెకు సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

పద్మశ్రీ బిరుదుపొందిన డాక్టర్ సి.నారాయణరెడ్డిని ఒకే వేదికపై ఇంటనగరాలలోని 50 సాహిత్య సాంస్కృతిక సంస్థలతోపాటు సన్మానించనున్నవి. ఈ సన్మాన కార్యక్రమాన్ని "రసమయి" సాహిత్య సాంస్కృతిక సంస్థ నిర్వహిస్తున్నది.

సన్మానోత్సవం మార్చి ఒకటవ తేదీ సాయంత్రం 6-30 గంటలకు జరుగుతుంది. సన్మానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ అవుల సాంబశివరావు, సభాధ్యక్షులుగా శ్రీ దేవులపల్లి రామానుజరావు వస్తారు. శ్రీ దివాకర్ల వేంకటావధాని, బోయి భీమన్న శుభాకాంక్షి లందజేస్తారు. శ్రీ బి.రామరాజు సి.నారాయణరెడ్డి "ఇంటిపేరు చైతన్యం" కావ్యాన్ని ఆవిష్కరిస్తారు. శ్రీ జె.బాపురెడ్డి శ్రీ వెంకట శివయ్య, శ్రీ పిడుకురాల రామారెడ్డి ప్రసంగిస్తారు.

జనగామ మునిసిపల్ కార్మికుల సంఘం

జనగామ, ఫిబ్రవరి 25

జనగామ పట్టణ మునిసిపల్ కార్మికుల సంఘం కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీయతులు డి. వి. గౌడు అధ్యక్షుడు. చిన్నం యాదగిరి కార్యదర్శి, జాలిగామ వీర మల్లయ్య, కుందారపు నరసయ్య, తోకల కొమరయ్య బండ్ల యాఖూబ్, కుందారపు నరసమ్మ, చింతల బుచ్చమ్మ, తుడిలక్ష్మి సభ్యులు.

రేడియో డీలర్లపై సర్చార్జి విధింపు

విజయవాడ, ఫిబ్రవరి 25 (సమాచార్)

తంతి తపాలాశాఖ ఇటీవల విజయవాడలోని పాతికమంది రేడియో డీలర్లపై మూడువేల 297 రూపాయల సర్‌ఛార్జి విధించింది. లైసెన్సులు లేకుండా పేర్లేరు అవరణలలో సరుకు నిల్వచేయటం, బిల్లు లివ్వకుండా రేడియోలమ్మటంవంటి పనులు చేసిన వారిపై ఈ సర్‌ఛార్జి విధించారు, ఈ సందర్భంగా ఒక కంపెనీ లైసెన్సు రద్దుచేశారు.

ఇజ్రాయెల్ లేబర్ పార్టీ అధ్యక్షుడుగా తిరిగి రాబిన్ ఎన్నిక

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 25 (ఎ. ఎస్. పి.)

ఇజ్రాయెల్ లేబర్ పార్టీ నాయకుడుగా ప్రధాని యిత్జాక్ రాబిన్ నిన్న తిరిగి ఎన్నికయ్యారు.

ఆయనకు 1445 వోట్లు లభించగా, ఆయన ప్రత్యర్థి అయిన రక్షణమంత్రి షిమోన్ పీర్స్‌కు 1404 వోట్లు వచ్చాయి.

సంస్కృత యోగ్యతా పత్రాల వితరణ

(ఆంధ్రభూమి విలేకరి)

ఆదోని, ఫిబ్రవరి 25

ఆదోనిలోని శ్రీ గాయత్రి సంస్కృత విద్యాలయలోని బాలబాలికలు సంస్కృత పరీక్షలందు ఉత్తీర్ణులైనందున, వారికి శ్రీమతి నాగరత్నమ్మ సర్టిఫికేట్లనుపంచారు. సమీపకు ఆదోని పట్టణాను మేజిస్ట్రేటు శ్రీ రయం. ఆర్. యస్. శర్మ అధ్యక్షత వహించారు.

గుంటూరు-మంగళగిరిమధ్య రెండు పాసింజర్ రైళ్ళు

గుంటూరు, ఫిబ్రవరి 25 (సమాచార్).

గుంటూరు - మంగళగిరి మధ్య రెండు పాసింజర్ రైళ్ళను దక్షిణ మధ్యరైల్వే నిన్నటి నుండి ప్రవేశపెట్టింది.

గుంటూరు - మంగళగిరిలో నివసిస్తున్న సదాగ్రామ విశ్వవిద్యాలయం విద్యార్థులు, సిబ్బంది సౌకర్యం కోసం ఈ రైళ్ళను ప్రవేశపెట్టారు.

యు. పి. లో పేదల రుణ విముక్తికి ఆర్డినెన్స్

లక్నో, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద ఆర్థిక బలహీనవర్గాలకు రుణాల నుండి మినహాయింపును ప్రకటిస్తూ ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఆర్డినెన్స్‌ను జారీ చేశారు.

ఈ ఆర్డినెన్స్‌ను అనుసరించి సాలుసరి 2400 రూపాయల ఆదాయంకల కుటుంబాలు, ప్రభుత్వం, వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు ఇతర సహకార సంస్థలనుండి తీసుకున్న రుణాలను ఈ మినహాయింపు పరిధిలోనికి వస్తుంది. ఇతర త్రా తీసుకున్న రుణాలు పూర్తిగా తీర్చివేసినట్లు పరిగణిస్తారు. సాలుసరి ఆదాయం 24 వందల రూపాయలకు మించివారు అనగా వ్యవసాయ కూలీ, మధ్య తరగతి రైతు, గ్రామీణ వృత్తిపనివారలు, పట్టణాలలోని కార్మికులు తాము చెల్లించాల్సిన రుణానికి మించి లేక రెండింతలు చెల్లిస్తే వారి రుణాలు తీర్చినట్టవుతుంది.

నిర్బంధ పొదుపు పథకం నిలిపివేతకు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 25

నిర్బంధపొదుపు డిపాజిట్ పథకాన్ని కొనసాగించవద్దని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీజలగం వెంగళరావుకు రాష్ట్ర నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. టి. రామకృష్ణారావు ఇటీవల ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ప్రత్యేకోద్యమాన్ని అరికట్టేందుకు 1974 జూలైలో ప్రవేశపెట్టిన ఈ పథకం జూలై 76లో అంతంకావలసివుండగా మరో ఏడాది పొడిగించారని, దాన్ని ఇంకా పొడిగించే వార్తలు పత్రికల్లో వస్తున్నాయని అయన ఆ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. దరలు పెరిగి ప్రజల పరిస్థితి దుర్భరమవుతున్న ఈ పరిస్థితిలో ఈ పథకాన్ని కొనసాగించడం న్యాయంకాదని ఇదివరకుమిన హాయించిన డబ్బు ఉద్యోగులుతిరిగి చెల్లించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కేంద్రప్రభుత్వానికి ఈ విషయంగురించి తెలియజేసేందుకు ముఖ్యమంత్రి హామీఇచ్చారని శ్రీ రామకృష్ణారావు తెలియజేశారు.

ప్రభ కళానికేతన్ కొత్త కార్యవర్గం

సిద్దిపేట, ఫిబ్రవరి 24

సిద్దిపేట ప్రభ కళానికేతన్ కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైయ్యారు. అధ్యక్షులు అయిన దేశం శేఖర్, ఉపాధ్యక్షులు కె. అంజయ్య కార్యదర్శి జి. మల్లయ్య కోశాధికారి కె. చంద్రశేఖర్.

సభ్యులు- ఎ. రత్నాకర్, ఎ. అంజయ్య, యస్. లింగం, కె. శివకుమార్ వి. రాజకుమార్, పి. రాజశేఖర్, సి. హెచ్. రాజ్యలక్ష్మి, వి. రాధాకుమారి, కె. రమేష్ రేణుగోపాల్, కె. సుదర్శన్.

సంటూరు బిషప్‌గా మరియాదాస్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

రెవరెండ్ కాగితపు మరియాదాస్ గుంటూరు బిషప్‌గా నేడు ఓయక్తులైనారు.

తుఫాను బాధితులకు విరాళం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

తుఫాను బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం మొత్తం 27509 రూపాయలను ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు అందజేశారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. జనార్దనరెడ్డి చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. సభకు కార్మికశాఖ మంత్రి శ్రీ అంజయ్య అధ్యక్షత వహించారు.

రాజేంద్రనగర్‌లో రోగ నిరోధక చికిత్సా శిబిరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

గాంధీ వైద్య కళాశాల, గాంధీ ఆసుపత్రి సిబ్బంది ఇటీవల రాజేంద్రనగర్ బ్లాక్‌లో విస్తృత స్థాయిలో రోగ నిరోధక చికిత్సా కార్యక్రమాన్ని చేపట్టారు. పీరుజాగూడ జిల్లాలోని సర్కెకల్‌లో కూడా నిన్న రోగ నిరోధక చికిత్సా శిబిరాన్ని ప్రారంభించారు. మార్చి ఆఖరి వారంలోనూ, ఏప్రిల్ మొదటి వారంలోనూ "బూస్టర్ డోసులు" ఇస్తారు.

గాంధీ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. జయ ఒక పత్రికా ప్రకటనలో ఈ సంగతి తెలియజేశారు. శిబిరాల నిర్వహణలో జిల్లా అధికారులు బాగా సహకరించారని ఆమె తెలియజేశారు.

కామారెడ్డి జనతా పార్టీలో చేరికలు

కామారెడ్డి, ఫిబ్రవరి 25

కామారెడ్డి తాలూకా జనతాపార్టీ తాలూకా డాక్టర్ యుసుంరావు కన్వీనర్‌గా ఎన్నుకోబడ్డారు. మెదక్ సమాజిక వర్గంలో జనతా పార్టీ అభ్యర్థి అయిన శ్రీ పి.నర్సింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు ఉద్బోధించారు.

ఈ కార్యకర్తల సమావేశంలో కామారెడ్డి తాలూకాలోని అడ్లూరు యెల్లారెడ్డి గ్రామ యువజనకాంగ్రెస్ కార్యకర్తలందరు జనతా పార్టీలో చేరారు. యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ పి. జనార్దన్, సెక్రటరీ పి. లక్ష్మణ్, ఇంకా ఇతర కార్యవర్గ సభ్యులు ఎం. కృష్ణారెడ్డి, ఎ. రాములు, ఆర్. బాలయ్య, పి. సుభాష్‌రెడ్డి, పయిమోద్దిన్, టి. రాజేశ్వర్, హేమంతకుమార్ మొదలుగా గల అరవై మంది సభ్యులు కామారెడ్డి తాలూకా జనతాపార్టీ శాఖలో చేరారు. వారు "మెదక్ సమాజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అయిన మల్లికార్జున్ తెలంగాణా విద్యార్థి ఉద్యమానికి వెన్నుపోటు పొడిచాడని, కుటిల రాజకీయాలకు ప్రజాసమితిని బలిపెట్టాడని, అవకాశవాదిగా మారి కాంగ్రెస్‌లో చేరాడని, ఇలాంటి రాజకీయ సైద్ధాంతిక విశ్వాసాలు లేనివారిని నమ్మగూడదని"అన్నారు.

ఈసాయి పేట

కామారెడ్డి తాలూకా దోమకొండ మండలంలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు జనతా పార్టీలో చేరారు. అధ్యక్షుడు ఎం. రాంప్రిష్ణారావు, కార్యదర్శి యు. మల్లయ్య, కార్యవర్గ సభ్యులు రాజారాంసింగ్, పి. ఆర్. పిట్టు, ఎం. రాజేందర్‌రెడ్డి, లూంరెడ్డి, లక్ష్మయ్య ఇంకా 25మంది సభ్యులు జనతాపార్టీ అభ్యర్థి శ్రీ పి. నర్సింహారెడ్డి విజయానికి గట్టికృషి చేస్తామని ప్రతిజ్ఞచేశారు.

గుజరాత్‌లో జనతాపార్టీ దౌర్జన్యానికి పెరిగుతున్నదని ఘయూ ఆరోపణ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 25 (సమాచార్)

గుజరాత్‌లో ఎన్నికల ప్రచార సందర్భంగా జనతాపార్టీ దౌర్జన్యపూరిత వాతావరణాన్ని కల్పిస్తున్నదని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ శాంతిలాల్ ఘయా నేడు ఆరోపించారు.

మెహసానా జిల్లా కాలోల్ పట్టణంలో గత మంగళవారం రాత్రి మెహసానా జిల్లా లోక్‌సభ సీటుకు పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నట్‌వర్‌లాల్ పటేల్ ఆయన ముగ్గురు సహచరులపై రాళ్లరువ్వి గాయపరిచిన సంఘటనను శ్రీ ఘయా ప్రస్తావించారు.

పోలీసులు ఈ సంఘటనను పురస్కరించుకొని ఐదుగురిని అరెస్టు చేసినట్టు నేడు అధికారికంగా తెలిసింది.

జనతాపార్టీయే ఇట్టి దౌర్జన్య చర్యలకు పెరిగుతున్నదని వచ్చే ఎన్నికలలో గెలిచే అవకాశాలు దానికి కన్పించకపోవడం వల్లనే అది పుకార్లను లేవదీస్తున్నదని శ్రీ ఘయా ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ నట్‌వర్‌లాల్‌పటేల్ మరి ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలు పోటర్లను కలుసుకోవడానికై కాలోల్ వెళ్లడంతోనే ఉద్రిక్త జనసమూహం సినాదాలు చేస్తూ చుట్టుముట్టింది. కొందరు రాళ్లు రువ్వారు వారికి గాయాలు తగిలాయి.

ఈ సంఘటన అనంతరం శ్రీ పటేల్ సహచరులు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని దౌర్జన్య చర్యలకు దిగరాదని శ్రీ ఘయా విజ్ఞప్తి చేశారు.

యూకోబ్యాంక్ జాతీయ కార్యకలాపాల్లో రూపురేఖలు

1977 సం॥పు ప్రారంభంలోనే మేము లోగడ చేసిన కృషిని చూచుకొనే సమయం వచ్చింది. అనగా జాతీయాభివృద్ధిలో మా స్వయం కృషి ఎంతో తెల్సుకోడం. దినదినాభివృద్ధి చెందుతూన్న మా బ్యాంకింగ్ కార్యకలాపాలు అభివృద్ధి చెందుతూనే జాతీయ అభిలాషను, ఆశయాలను దృఢతరం చేసేందుకు మేము శాయశక్తులా కృషి చేస్తామని నొక్కి చెప్పగలము.

ప్రాథమిక రంగాల్లో అభివృద్ధి సాధనకు మేమిచ్చే చేయూత:

1976 సం॥పు ఆఖరు వరకు ప్రాథమిక రంగాలకు ముట్టిన ఋణ మొత్తం రూ 136 కోట్లు కాని 1975 నాటికి యిచ్చిన ఋణం రూ. 122 కోట్లు మాత్రమే. యీ ప్రాథమిక రంగాలకు లభించిన అడ్వాన్స్ వివరాలు యిలా:

- చిన్నతరహా పరిశ్రమలకు రూ. 47 కోట్లు
- వృత్తి చేసుకుని, విద్యార్హతగల్గిన వారికి మరియు స్వయం వుపాధి కల్పనకు రూ. 3 కోట్లు
- చిల్లర వర్తకం & చిన్నతరహా వ్యాపారానికి రూ. 12 కోట్లు
- వ్యవసాయ రంగం రూ. 41 కోట్లు ● ఎగుమతులకు రూ. 33 కోట్లు

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమ అమలుకు మా ప్రయాన:

మన ప్రధాన మంత్రి సూచించిన 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికా లక్ష్యాలను దృష్టిలో పుంచుకొని, యూకోబ్యాంక్‌లోని మేము క్రొత్త అవసరాలను బట్టి ఋణాలిచ్చే మా పద్ధతులను సరిచేసాము. దినిమూలంగా అనేక మందికి అనగా భూములు లేని కూలీల నుండి నక్రమ

క్రీడాభూమి

రంగారెడ్డి ట్రోఫీ క్రికెట్‌లో నిజాం కళాశాల సెమీఫైనల్స్‌కు చేరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (సమాచార్)

రంగారెడ్డి ట్రోఫీ అంతర్ కళాశాల క్రికెట్ పోటీలో వివేకవర్ధని కళాశాల జట్టు నిజాం కళాశాల జట్టుపై గెలుపు సాధించి సెమీఫైనల్‌కు చేరుకొన్నది. 40 ఓవర్ల ఆటలో నిజాం కళాశాల ఐదు వికెట్లకు 299 పరుగులు చేయగా వివేకవర్ధని కళాశాల జట్టు 92పరుగులకు ఆలౌట్ అయినది.

నిజాం కళాశాల జట్టులో వీయస్‌బేగ్ 104, వెంకటమూర్తి 51, విజయపాల్ 49, విజ్జుపవ్ర 25, నాజ్‌ఆజామ్ 32 నాటవుట్ పరుగులు చేశారు.

వివేకవర్ధని కళాశాల జట్టులో అజీజ్‌పాషా 32 పరుగులతో నాటవుట్‌గా మిగిలారు. తేజ్‌శ్రీనివాస్ 12 పరుగులకు 3, సీరజ్ వర్మేనా 18 పరుగులకు 3 సీతారామరెడ్డి తొమ్మిది పరుగులకు రెండు వికెట్లు తీసుకున్నారు.

* * *

హాకీలో ఎయిర్‌లైన్స్ ఫైనల్‌కు చేరిక

మద్రాస్, ఫిబ్రవరి 25 (సమాచార్)

41వ జాతీయ హాకీ చాంపియన్ షిప్ పోటీలలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ జట్టు 3-2తో సర్వీసెస్‌ను ఓడించి నేడు పోటీల ఫైనల్‌కు చేరుకొన్నది.

జూనియర్ ఏ పూల్ పోటీలలో ఆంధ్రపై తమిళనాడు జట్టులో అవుట్‌సైడ్ లెఫ్ట్ శేఖర్ హాట్‌ట్రిక్ సాధించాడు.

బొంబాయి 3-1తో అస్సాంను, బెంగాల్ 1-0 జమ్మూకాశ్మీర్‌నూ, కంబైన్డ్ యూనివర్శిటీలు 6-1తో ఉత్తర ప్రదేశ్‌నూ ఓడించాయి.

* * *

హైదరాబాద్ శ్రీ పోటీ నేడే

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (సమాచార్)

తెలంగాణా జిల్లాపరిషత్ తీర్థ పొట్టపట్టాయామ సంఘం వారు చంద్రభాను స్మారక ట్రోఫీకై "హైదరాబాద్ శ్రీ" శ్రీ ఏం. ఏ. మజీద్ స్మారక ట్రోఫీకై "హైదరాబాద్ కుమార్" పోటీలను రేపు నిర్వహిస్తున్నారు.

27న కూడా పోటీలు జరుగుతాయి.

* * *

ఆసియా బ్యాడ్మింటన్‌లో ఇండియా పోటీ పూర్తి

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 25 (రాయిటర్)

ఇక్కడ జరుగుతున్న రెండవ ఆసియా ఇన్విటేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలలో భారత దేశానికి చెందిన ప్రకాశ్ పాదుకోన్, సయ్యద్ మోడీల పోటీ పూర్తయింది. పురుషుల డబుల్స్ పోటీలో వారు చైనాకు చెందిన జిన్‌చిన్ యాన్, యూ సిమింగ్‌ల చేతిలో 7-15, 6-15 స్కోరుతో ఓడిపోయారు.

* * *

సబర్మతి నుండి ఢిల్లీకి పరుగు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

మహాత్మాగాంధీ అనుయాయుడు, 78 సంవత్సరాల వృద్ధుడు శ్రీ జీనాభాయి నాపక్ గుజరాత్‌లో సబర్మతి నుండి చేయి కిలోమీటర్ల దూరం పరుగుతీసి నేడు ఢిల్లీలో గాంధీ సమాధి చేరుకొన్నారు.

ఇక్కడి గుజరాతి సమాజ్ వారు ఆయనను ఘనంగా సత్కరించారు. గుజరాత్ విద్యామంత్రి శ్రీ మగన్‌భాయి బారోట్ ఢిల్లీ ప్రవాస ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధా రమణ్ ఈ సభకు హాజరయ్యారు.

జనవరి 30 గాంధీ జయంతినాడు శ్రీ నాపక్ పరుగు ప్రారంభించారు.

* * *

తాలిఇన్నింగ్సులో 229 కి న్యూజిలాండ్ ఆలౌట్

ఆక్లాండ్, ఫిబ్రవరి 25 (సమాచార్)

న్యూజిలాండ్ ఆస్ట్రేలియాల మధ్య నేడిక్కడ ప్రారంభమైన రెండవ క్రికెట్ టెస్ట్‌లో న్యూజిలాండ్ జట్టు తొలి ఇన్నింగ్సులో మొత్తం 229 పరుగులకు ఆలౌట్ అయినది. హోవర్త్ 59, హాడ్లీ 44 పరుగులు చేశారు.

* * *

రంగారెడ్డిట్రోఫీ

ఐ.ఐ.ఎం. సిపై నిజాంకాలేజీ గెలుపు

హైదరాబాద్ : ఫిబ్రవరి 25 (సమాచార్)

అంతర్‌కళాశాల రంగారెడ్డి ట్రోఫీ క్రికెట్ పోటీలో నిన్న నిజాం కళాశాల జట్టు భారత యాజమాన్య వాణిజ్య వ్యవహారాల ఇనిస్టిట్యూట్‌ను ఓడించినది.

లోక్‌సభ నామినేషన్ల ఘట్టం సంక్షిప్త చిత్రీకరణ

లోక్‌సభ ఎన్నికలలో 1971 లో 1977 లో ఎందరెందరు నామినేషన్లువేసినది. ఎన్ని నామినేషన్లు తిరస్కరింపబడినది, ఎందరు ఉపసంహరించుకున్నది, పోటీలో చివరకు ఎందరు మిగిలినది తులనాత్మకంగా చూపే పట్టిక.

రాష్ట్రం పేరు	సీట్లు 1977లో	సీట్లు 1971లో	నామినేషన్లు 1977లో	నామినేషన్లు 1971లో	త్రోసివేసినవి 1977లో	త్రోసివేసినవి 1971లో	ఉపసంహరణలు 1977లో	ఉపసంహరణలు 1971లో	పోటీలో మిగిలినవారు 1977లో	పోటీలో మిగిలినవారు 1971లో
1. ఆంధ్ర	42	41	293	328	6	6	122	115	165	207
2. అస్సాం	14	14	51	88	—	—	11	10	4	78
3. బీహార్	54	53	524	606	10	9	174	176	340	421
4. గుజరాత్	26	24	202	280	2	1	88	111	112	118
5. హర్యానా	10	9	106	109	2	4	54	42	50	63
6. హిమాచల్	4	4	25	32	2	—	9	12	14	20
7. కాశ్మీర్	6	6	62	52	2	3	31	17	29	32
8. కర్ణాటక	28	27	210	251	2	1	110	146	98	104
9. కేరళ	20	19	107	104	1	—	43	37	63	67
10. మధ్యప్రదేశ్	40	37	311	328	13	13	146	145	152	170
11. మహారాష్ట్ర	48	45	446	456	17	9	218	212	211	235
12. ఒరిస్సా	21	20	77	94	3	3	13	6	61	85
13. పంజాబ్	13	13	167	143	2	2	36	58	79	83
14. రాజస్థాన్	25	23	217	231	5	9	110	93	102	129
15. తమిళనాడు	39	39	400	212	7	4	198	97	195	111
16. యు. పి.	85	85	763	778	22	12	298	223	443	543
17. బెంగాల్	42	40	280	212	3	—	51	17	171	195
18. ఢిల్లీ	7	7	73	103	3	1	29	33	41	64
19. పుదుచ్చేరి	1	1	6	8	—	—	2	4	4	4
మొత్తం	542	523	4388	4455	117	78	1832	1588	1439	2784

పోటీ ప్రభుత్వ స్థాపనకు పూనుకొన్నట్లు జె.పి.పై కపూర్ ప్రభృతుల ఆరోపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

గ్రామాల స్థాయిలోనూ, పంచాయితీల స్థాయిలోనూ, "జనతాసర్కారు" లను ఏర్పాటుచేయాలని ప్రతిపాదించడం, పోటీ ప్రభుత్వం ఏర్పాటుచేసే ప్రయత్నంకాదా అని రాజ్యసభలోని పదిమంది కాంగ్రెస్ సభ్యులు నేడు ఒక ప్రకటనలో శ్రీ జయప్రకాష్‌నారాయణ్‌ను ప్రశ్నించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన నెలరోజుల తర్వాత, ప్రధాన మంత్రికి శ్రీ జయప్రకాష్ వ్రాసిన సుదీర్ఘ లేఖను ప్రస్తావించి, "చట్టబద్ధంగా ఏర్పాటైన ప్రభుత్వాన్ని స్తంభింప జేయడానికి జరిపేయత్నం కాక, ఆ ప్రతిపాదన ఉద్దేశం మరేమిటి? అని వారు ప్రశ్నించారు. తాము ఎన్నుకొన్న ప్రభుత్వం రాజీనామాచేయాలని నిలదీసి అడిగే హక్కు ప్రజలకుఉందని, ఏ రాజ్యాంగ నిబంధనల ఆధారంగా శ్రీ జయప్రకాశ్ వాదిస్తున్నారో తెలుసుకోవాలని వుందని ఆ సభ్యులు అన్నారు.

తిరుగుబాటు చేయవలసిందిగా, సాయుధ దళాలను, పోలీసులను తాను ప్రేరేపించ లేదని శ్రీ నారాయణ్ అన్నారు.

ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తల వంటి తన అనుచరులు, తన నుంచి ప్రేరణ పొంది, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం సాగిస్తుండటం ఆయనకు తెలియదంటే నమ్మశక్యం కాకుండా వున్నది, అనివారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన దుష్ప్రచారానికి, అనేక ప్రాంతాల్లో చెలరేగిన హింసాకాండకు ఆయన బాధ్యతను వహిస్తారని అనుకుంటాం, అయితే, ప్రధానికి వ్రాసిన లేఖలో ఉన్నదేమి విరమిస్తున్నట్లు ఆయన ఎందువల్ల పేర్కొన లేదు అని వారు ప్రశ్నించారు.

ప్రకటనపై సంతకాలు చేసిన సభ్యులు సి. సుబ్రమణ్యం, కె. కామరాజ్ నాడార్, డిప్యూటీ మేయర్ శ్రీ కె. శ్రీరాములు శ్రీ యుతులు సిహెచ్. విద్యాసాగర్‌రెడ్డి, ఆర్. వై ఎల్లారావు, టి. ఎస్. వెంకటరావు, సి. సెంటయ్యగుప్త సభ్యులుగా ఎన్నికైనారు.

సోషలిజాన్ని ప్రతిబింబించే కళా రూపాల అవశ్యకత

సికింద్రాబాద్, ఫిబ్రవరి 25

ఇక్కడ తిరుమలగిరి లోని గొల్లగూడా కమిటీ హాలులో "యంగ్ స్టార్స్ అసోసియేషన్" ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం నాడు ఇక్కడ జరిగింది.

"యంగ్‌స్టార్స్" అధ్యక్షులు శ్రీ బి.ఆర్. నర్సింగ్‌రావు స్వాగతోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభం అయింది.

ఈ కార్యక్రమానికి శ్రీ టి. మల్లేశం అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ యం ఆర్. యాదరెడ్డి మాట్లాడుతూ "యంగ్ స్టార్స్" వారు ప్రదర్శించే ప్రతి కళారూపం లోనూ సమసమాజ సంస్థాపన కృషియే ప్రతిబింబించాలని సూచించారు.

ఇంకా శ్రీ టి.యస్. ప్రకాష్, ఆర్.సి. కోదూర్, పి. యం. దివాకర తదితరులు మాట్లాడారు.

తరువాత వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు శ్రీ టి. మల్లేశం బహుమతులందజేశారు.

తదనంతరం విద్యారాణి రచించిన "మనిషి-మనుగడ" శ్రీ బిగుళ్ళ రచించిన "అహం-ఆత్మీయం" శ్రీ బల్‌రాం రచించిన "త్యాగం" నాటికలను ప్రదర్శించారు. కార్యదర్శి శ్రీ బిగుళ్ళ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మలక్‌పేట కాలనీలో సంస్కృత తరగతులు

హైదరాబాద్, ఫిబ్రవరి 25

పవిత్ర రాష్ట్ర సంస్కృత విద్యాంసులు శ్రీ ధర్మానంద శాస్త్రిచే అష్టాధ్యాయి సరళ సంస్కృత శిక్షణ తరగతులను మలక్‌పేట గవర్నమెంట్ కాలనీ పబ్లిక్ సంఘం హాలులో మార్చి 2వ తేదీనుండి ఉదయం 7-00 నుండి గంటసేపు నిర్వహిస్తారని శ్రీ గండి నరసింహ తెలుపుతున్నారు.

ఈయన ఈ తరగతులలో సంస్కృత భాషను అతిసులభంగా నేర్చే సూత్రాన పద్ధతిని బోధిస్తారు. ఈ తరగతులు మూడు నెలలపాటు జరుగుతాయి. వాటిని అష్టాధ్యాయి నేర్చుకుంటుంగుతుంది.

శిక్షణ పూర్తయిన తర్వాత వారణాసిలోని వాణీ మహా విద్యాలయం యోగ్యతా పత్రాలిస్తుంది.

సంస్కృత నేర్చుకోదలచినవారు మైన పేర్కొన్న సంఘం కార్యదర్శి శ్రీ ఎన్. భాస్కరరావు సంప్రదించి దరఖాస్తు పారంలు, పుస్తకాలు పొందవచ్చు. శ్రీలు మాత్రమే ఈ తరగతులలో చేరవచ్చు.

రాజధాని వార్తలు

14వ వార్డు కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 25

హైదరాబాద్ 14 వ వార్డు కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ జి. మల్లయ్యను నియమించారు.

ఉపాధ్యక్షులు శ్రీయుతులు లక్ష్మణ్ సింగ్ హతారి, మహమ్మద్ బిస్మిల్లాఖాన్, ఎస్. కిష్టప్ప కార్యదర్శులు శ్రీయుతులు మనోహర్, జానకిరామ్ ప్రసాద్, ప్రకాష్ కోశాధికారి పద్మరామ్‌జీ.

ఏప్రిల్‌లో ఎల్.ఎల్.బి పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ఉస్మానియా యూనివర్శిటీ ఎల్.ఎల్.బి. మొదటి, మూడవ సంవత్సరాల సప్లిమెంటరీ పరీక్షలు లోగడ ప్రకటించిన తేదీలలో కాకుండా ఏప్రిల్ ఒకటవ తేదీన, రెండవ సంవత్సరం పరీక్షలు ఏప్రిల్ తొమ్మిదవ తేదీన జరుగుతాయి.

యూనివర్శిటీ పరీక్షల కంట్రోలర్ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఎల్.ఎల్.ఎం. తుది సంవత్సరం పరీక్షలు ఏప్రిల్ నాలుగవ తేదీనుండి జరుగుతాయని పేర్కొన్నారు.

ఏప్రిల్‌నెలలో జరిగే ఎల్.ఎల్.బి. మొదటి రెండవ, మూడవ సంవత్సరం పరీక్షలకు ఐదు రూపాయల ఆలస్యరుసుముతో పరీక్షఫీజు చెల్లించేగడువు ఈనెల 28వ తేదీ వరకు పొడిగించారు.

విడో కార్మికులకు అంజయ్య హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 25

జంటనగరాల బీడీ-హోటలు కార్మిక సంఘాధ్యక్షులైన శ్రీ ఎన్. జి. కృష్ణమూర్తి నాయకత్వంలో అయిదుగురు ప్రతినిధులు కార్మికమంత్రి శ్రీ అంజయ్యను కలుసుకొనిబీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించమనిబీడీ మెమొరాండమ్‌సమర్పించారు. బోనస్‌చెల్లింపు ఉద్యోగ నిబంధనలు క్రమబద్ధం చేయడం పారిశ్రామిక వివాదాల పరిష్కారం ప్రకారం పనివారలలో చేసుకొన్న ఒడంబడికలను అమలు పరచడం మొదలైన విషయాలలో అవసరమైన చర్య తీసుకొమ్మని కార్మికశాఖ డిప్యూటీ కమిషనరుకు తెలియజేస్తానని శ్రీ అంజయ్య కార్మిక ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

నాచారం నృసింహ స్వామి దేవాలయం ధర్మకర్తల సంఘం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 25

నాచారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్తల సంఘానికి కొడికల్లు చెందిన శ్రీ ఎం. రంగారెడ్డి అధ్యక్షులుగా ఎన్నికైనారు. మాజీ ధర్మకర్తలు శ్రీ జి. వైదయ్య, మాజీ డిప్యూటీ మేయర్ శ్రీ కె. శ్రీరాములు శ్రీ యుతులు సిహెచ్. ప్రతాపరెడ్డి, ఆర్. వై ఎల్లారావు, టి. ఎస్. వెంకటరావు, సి. సెంటయ్యగుప్త సభ్యులుగా ఎన్నికైనారు.

ఖోండకర్‌కు అవినీతి నేరంపై ఐదేళ్ళ ఖైదు

ఢాకా, ఫిబ్రవరి 23 (సమాచార్)

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు ఖోండకర్ ముస్తాక్ అహమద్‌ను అవినీతి, అధికార దుర్వినియోగం నేరాలపై ఒక ప్రత్యేక సైనికన్యాయస్థానం బుధవారంనాడు అయిదేళ్ళ కఠిన జైలుశిక్ష, లక్షటాకాల జుర్మానా చెల్లించనిపక్షంలో మరొక ఏడాది కఠినజైలుశిక్ష అనుభవించాలని ఆదేశించారు.

లో శ్రీయుతులు యుసూఫ్ కపూర్, ఎమ్. ఆర్. కృష్ణ, పి. రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

16న కోర్టులకు సెలవు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

బుధవారం మార్చి 16వ తేదీన లోక్‌సభ జనరల్ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సెలవును ప్రకటించింది. హైకోర్టు రిజిస్ట్రార్ జారీచేసిన ప్రకటన ప్రకారం హైకోర్టు కంట్రోలు లోకల అన్ని దిగువ కోర్టులు ఈ సెలవురోజున పనిచేయవు.

కూరగాయల మార్కెట్

మార్చి 16 పోలింగ్ ఉన్నందున సికిందరాబాద్‌లోని హిస్సామ్‌గంజ్ కూరగాయల మార్కెట్ మూసివేస్తారు.

ఇంగ్లీషు బోధనా సంస్థ సదస్సు నేడు ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఇంగ్లీషుభాషబోధనాసంస్థ వార్షిక సమావేశం పారంలోని ఇంగ్లీషు, విదేశీభాషల కేంద్రసంస్థలో రేపు ప్రారంభమవుతుంది. ఈ సమావేశం మూడురోజులపాటు జరుగుతుంది. అలహాబాదు, బెంగుళూరు, భోపాల్ బొంబాయి, కలకత్తా, చండీగఢ్, జైపూర్, తిరువనంతపురం, పాట్నాలలోని ఇంగ్లీషు భాషబోధన సంస్థల డైరెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొంటారు.

అధికరాజకీయఅధికారాల వికేంద్రీకరణకై సూచన

గ్వాలియర్, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఆర్థిక లేక రాజకీయశక్తి ఒక వ్యక్తి చేతిలో, లేక ప్రభుత్వం చేతిలో కేంద్రీకృతం కారాదని దానిని వికేంద్రీకరించాలని జనతాపార్టీ నాయకులు శ్రీ అశోక్ మెహతా ఇక్కడ అన్నారు.

జనతాపార్టీ అధికారంలోనికి వస్తే ప్రజల అభీష్టంప్రకారం రాజ్యాంగంలో మార్పులు రాగలవని ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు. భింద్, మురేనా నియోజకవర్గాలలో జరిగిన బహిరంగసభలలో ఉపన్యసించారు.

జనతాపార్టీ ఇటీవలే జైలులో పుట్టినప్పటికీ అతి త్వరలో ప్రజామోదం పొందినందుకు శ్రీ మెహతా హర్షం ప్రకటించారు. అనుకోనివిధంగా ప్రధాని ఎన్నికలు ప్రకటించడం ప్రతిపక్షాల సమైక్యానికి దారి తీసిందని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ విధానాలన్నీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు.

జనతాపార్టీ తప్పక రాజ్యాంగ హక్కులను సంపాదించి పెట్టగలదని ఆయన హామీ ఇచ్చారు.

నగరంలో నేడు

ఉదయం పదిగంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని భూభౌతిక పరిశోధన కేంద్రంలో నిర్వహించనున్న ప్రత్యేక తరగతులకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ డైరెక్టర్ శ్రీ ఆర్. కె. రావు ప్రారంభోత్సవం చేస్తారు.

* * *

మధ్యాహ్నం పన్నెండుగంటలకు భూభౌతిక పరిశోధన కేంద్రంలో జరిగే జాతీయ పరిశోధనల ప్రదర్శనను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. కె. నాయర్ ప్రారంభోత్సవం చేస్తారు.

* * *

సాయంత్రం నాలుగు గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని టాగూర్ ఆడిటోరియంలో జరిగే చర్చా గోష్ఠికి జవాహర్ లాల్ నెహ్రూ అడ్‌ఇండియా డైరెక్టర్ జనరల్ శ్రీ వి. కె. ఎస్ వరదన్ ప్రారంభోత్సవం చేస్తారు.

* * *

సాయంత్రం 3.30 గంటలకు కాంబర్ బాగ్‌లోని కేంద్రీయవిద్యాలయంలో వార్షిక క్రీడోత్సవం జరుగుతుంది.

* * *

సాయంత్రం ఐదుగంటలకు మల్లేపల్లిలో రాష్ట్ర ఇండస్ట్రియల్ గిల్డ్ అసోసియేషన్ హాల్‌కు రాష్ట్రకార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర కనీసవేతనాల బోర్డు అధ్యక్షులు శ్రీ వి. కేశవరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

అధికారపార్టీ విధానాలను విమర్శించడం ప్రభుత్వ ధిక్కారంకాదని హైకోర్టు తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

అధికారంలో ఉన్న పార్టీ విధానాలను విమర్శించడం ప్రభుత్వాన్ని విమర్శించినట్లు కాదనీ, అందువల్ల నెల్లూరునుండి వెలువడే వారపత్రిక "విజయ భేరి"పై 1971 రక్షణ నిబంధనలు, అంతరంగిక భద్రతా చట్టం క్రింద చర్యలు తీసుకొనరాదనీ రాష్ట్ర హైకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

"విజయభేరి" వారపత్రికలో ప్రచురించిన "సంక్రాంతి"అనే వ్యాసం ప్రభుత్వం పట్ల ప్రజల్లో ద్వేష భావాన్ని రెచ్చగొడుతున్నదని ఆరోపిస్తూ ఆ పత్రికపై రక్షణ నిబంధనలు; భద్రతా చట్టంక్రింద నెల్లూరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ నేడు రిజిష్టరు చేసి దర్యాప్తు ప్రారంభించిన దృష్ట్యా పత్రికా సంపాదకుడు శ్రీ ధనంతుల నరసింహం పెట్టుకున్న రిట్‌పిటిషన్‌ను స్వీకరిస్తూ న్యాయమూర్తి నేతి పై తీర్పు ఇచ్చారు.

పోలీసులు తమ అధికారాలను దుర్వినియోగం చేసిన పక్షంలో గాని, దురుద్దేశ్యాలతో కేసు పెట్టిన సందర్భాలలోగాని ఇట్టి పిటిషన్ స్వీకరించే అధికారం హైకోర్టుకు ఉన్నదని న్యాయమూర్తి పేర్కొన్నారు.

"విజయభేరి" పత్రిక ప్రచురించిన "సంక్రాంతి" అనే వ్యాసం ప్రభుత్వాన్ని దిక్కరించేట్లుగాని, ప్రభుత్వం పట్ల ప్రజల్లో ద్వేషభావం రెచ్చగొట్టే విధంగా లేదనీ, కొందరు అంగీకరించిన అంగీకరించినట్లున్నా అవ్యాసంలోని ప్రజలు తెలుసుకొనవలసిన విషయాలు చాలా ఉన్నాయనీ న్యాయమూర్తి పేర్కొన్నారు.

ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రజాహితంకాదు. పాఠకులపై ఎట్టి దుష్పరిణామాలను కలిగించిందో రచయిత ఆ వ్యాసంలో తెలియజేస్తూ ఈ దుష్పరిణామాలను తొలగించడానికి ప్రభుత్వం మరొకరి చేతులలోనికి మారడం అవసరమన్న తన అభిప్రాయాన్నిమాత్రం తెలియజేశారనీ న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

చెట్టుకొమ్మకు ఉరివేసుకొని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

పాత అల్వాల్‌లో నివ్వన్న 40 ఏళ్ల కూలీ వ్యక్తి, తన ఇంటివద్దనున్న చింతచెట్టు కొమ్మనుండి తాడు వ్రేలాడదీసి దానిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు వార్తలందాయి.

ఇతర భాషీయులైన ఉర్దూ రచయితలకు గ్రాంటు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (ఎ.ఎన్.ఎస్.)

ఉర్దూ మాతృ భాషకాని ఉర్దూరచయితలకు బహూకరించడానికై ఓపార్ ఉర్దూ అకాడమీవారు మన రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఉపాధ్యక్షులు కాసనస్థుడు శ్రీ యం. దాగా రెడ్డికి రేపు రూపాయల నగదును అందజేశారు.

శాంతిప్రయోజనాలకు అణుశక్తి వాడకంపై భారత ఇరాన్ ఒప్పందం

బొంబాయి, ఫిబ్రవరి 25 (సమాచార్)

శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వాడకంలో సహకారంపై భారత, ఇరాన్ దేశాలు నేడొక ఒడంబడికలో సంతకాలు చేశాయి.

ఇరాన్ పరమాణుశక్తి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ అక్బర్ ఎతెమద్, భారత పరమాణుశక్తికమిషన్ అధ్యక్షుడు డాక్టర్ హెచ్.ఎన్. సేథ్నా నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ, పైథాన్ సమాచారాన్ని వైజ్ఞానికులను, సాంకేతిక నిపుణులను పరస్పరం వినిమయం చేసుకొనడానికి వీలుగా ఈ ఒడంబడిక విస్తృతవిషయాలకు వర్తిస్తుందని అన్నారు.

ఈ రంగంలో ఇరాన్ సాంకేతిక నిపుణుల శిక్షణ నిమిత్తం భారతదేశంలో సౌకర్యాలున్నవనీ, తర్వాత మరికొన్ని కార్యక్రమాలు సమస్యలు పరిష్కరించుకుంటూ తుందని డాక్టర్ ఎతెమద్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో *అమెరికన్ రబ్బర్ లిమిటెడ్, అలాగడ్డ, రాజమండ్రి, హైదరాబాద్ * గ్వాలియర్ మిల్స్, ఆదర్శ నగర్, ట్యాంక్‌బండ్‌రోడ్, హైదరాబాద్ * గ్వాలియర్ గీతాంజలి, తిలక్‌రోడ్, ఆదర్శ్, హైదరాబాద్-1 * గ్వాలియర్ గాల్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్ * జాలారి పీరేశలింగం * కెస్టోరియస్, జాలారి పేట్లర్, జనరల్‌బజార్, సికింద్రాబాద్ * గ్వాలియర్ ప్రింట్స్, ఎం.జి. రోడ్, సికింద్రాబాద్ * ఆదర్శ్ హెంతాజార్, (మార్కెట్), సికింద్రాబాద్ * సోనా, మెయిన్‌రోడ్, కాకినాడ * అప్టర్స్, జె. డి. హాస్పిటల్‌రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ * కెరిడిపా, బ్రాడ్‌రోడ్, నెల్లూరు * నారాయణ్స్, గ్వాలియర్ షోరూమ్, మెయిన్‌రోడ్, రాజమండ్రి * హోరీన్, 9 కెరిస్ట్రీట్, తిరుపతి * న్యూన్యూటెక్స్, చిన్నమ్మ బిల్డింగ్, మెయిన్‌రోడ్, గుంటూరు * న్యూటెక్స్, బ్రాడీపేట, గుంటూరు * నవటెక్స్, మెయిన్‌రోడ్, భీమవరం * ఇంప్లీడ్ రిటేలర్, తెనాలి * శ్రీలక్ష్మి వారా, నేరళ్ళ బిల్డింగ్స్, పేరూరు * సోనియా, 26-1-5-1/4, మెయిన్‌రోడ్, విజయవాడ * శ్రీలక్ష్మి, ట్యాంక్‌రోడ్, కొత్తగూడెం * మదన, 1వ/61, ఎంప్లయిస్ లేఔట్‌రోడ్, గుడివాడ (జిల్లా కృష్ణా) * నిత్యశ్రీ, జగిత్యాల్ (జిల్లా కరీంనగర్) * గణేష్ గ్వాలియర్ షోరూమ్, మెయిన్‌రోడ్, తిరుపూరు * పేర్ల సోమేశ్వరరావు అండ్ సన్స్, మెయిన్‌రోడ్, నూజివీడు * అప్సర, న్యూబ్రాడ్, అనకాపల్లి * బాంబే డైరెక్షన్, సిద్దార్థరోడ్, కామారెడ్డి * రవికళా షోరూమ్, మెయిన్‌రోడ్, తణుకు * కల్పలతా ఎం.జి. రోడ్, విజయనగరం * గ్వాలియర్ గీతమాల, గాంధీచౌక్, పిఠాపురం * గ్వాలియర్ గోపాల్, పాస్టాఫీస్‌రోడ్, కరీంనగర్ * పాలి, పార్క్‌స్ట్రీట్, కర్నూలు

ఇంకా అన్ని ప్రముఖ స్టోర్సులలో లభించును.

గృహపురు అన్వేషణ సంస్థను పటిష్టం చేసేందుకు చర్యలు

హైదరాబాద్, జనవరి 25 (సమాచార్)

గృహపురు, ఉద్యోగార్థ వలసదారులు సంస్థ పటిష్టతకంగా పనిచేయడంకోసం కొన్ని ముఖ్యమైన మార్పులు ప్రభుత్వం పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార వర్గాలు ఇక్కడ తెలియజేశారు.

రీజనల్ అధికారుల స్థాయిగల రెండు పోస్టులు డైరెక్టర్ పదవులను సృష్టించడం ఈ మార్పులలో ఒకటని వారన్నారు. వీరిలో ఒకరిని నమోదులలలో నియమించి అన్వేషణ కార్యక్రమాలకు, మరొకరిని భూభాగంపై చేపట్టు అన్వేషణ కార్యక్రమాలకు ప్రధానాధికారులుగా నియమిస్తారు. ఈరెండు పనులను పర్యవేక్షించడానికి పైనంస్థలో ఇప్పటికేగల ఇద్దరు సభ్యుల స్థానంలో వీరిని నియమిస్తారు.

అయితే ఆ సభ్యుల పదవులను రద్దు పరచకుండా, వారు చేయవలసిన పనిని మార్చుతారు. భూభాగంపై అన్వేషణ కార్యక్రమాలుచూసే సభ్యుడు మొత్తం అన్వేషణ విభాగానికి, రెండవ సభ్యుడు ఉత్పత్తి విభాగానికి అధికారులవుతారు.

మాలవీయ కమిటీ సిఫారసు మేరకు ఈ చర్యలు తీసుకొంటున్నారు.

కొడంగల్ సమితిలో తక్కావీ వసూళ్ల వాయిదాకై విజ్ఞప్తి

కొడంగల్, ఫిబ్రవరి 25

మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ పంచాయతీ సమితి ప్రాంతంలో పంటనిగు బడి దెబ్బతిన్నదని, కనుకతక్కావీ వసూళ్లు వాయిదా వేయాలని గతవారం ఇక్కడ జరిగిన ఒకసమావేశంలో గ్రామసర్పంచులు కోరారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి జె.ఎస్. సైరస్ అధ్యక్షతనహించిన ఆసమావేశంలో మండలాభివృద్ధి అధికారి శ్రీ శివశంకరయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు. సమితిలో గత 3 నెలలలో అమలు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలగురించి వారు సమీక్షించారు.

రబ్బీ పంటకాలంలో 363 మంది సన్న కారు రైతులకు లక్షరూపాయలు రుణాలుగా ఇచ్చారని, నాదారం, చంద్రవంక గ్రామాలలోని బలహీన వర్గాల వారికి గొర్రెల పెంపకం మొదలైన వాటికోసం లక్షఇరవై నాలుగువేల రూపాయల బ్యాంకు రుణాలు, 15 కమ్యూనిటీ నేద్యపు బావులకోసం అయిదు లక్షల ఇరవై అయిదువేల రూపాయలు మంజూరు చేసారని శ్రీ శివశంకరయ్య తెలిపారు.

సమితిలో చిన్నచెరువులు, కుంటలు ఇరవైతొమ్మిదింటికి మరమ్మత్తులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.

విశాఖజిల్లా గిరిజనప్రాంతాల్లో మూడు పైర్లకు అవకాశం

విజయవాడ, ఫిబ్రవరి 25 (సమాచార్)

విశాఖ పట్టణం జిల్లాలోని చింతపల్లి, పాడేరు గిరిజన ప్రాంతాలలోని కొండ వరియ భూములలో వ్యవసాయాభివృద్ధికి చక్కని అవకాశాలున్నాయని అటవీశాఖ అధికారులు తెలియజేశారు. ఈ భూములలో ఏడాదికి మూడు పంటలు కూడా పండే అవకాశమున్నట్లు వారు చెప్పారు.

ఇరవ ప్రణాళికాకాలంలో భూమి అభివృద్ధికి 1500 కోట్ల రుణాలు

ఖమ్మం, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఐదవ ప్రణాళికా కాలంలో దేశంలోని భూమి అభివృద్ధి బ్యాంకులు 1500 కోట్ల రూపాయలు రుణాలను పంపిణీ చేస్తాయి. ఖమ్మంలోగత మంగళవారంనాడు జరిగిన జాతీయ సహకార భూమి అభివృద్ధి బ్యాంకుల సమాఖ్య సమావేశంలో ఈవిషయం వెల్లడైనది. సమాఖ్య ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ పి.వి. ప్రభు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో పశ్చిమబెంగాల్ కర్ణాటక, మహారాష్ట్రప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో సత్వరాభివృద్ధి సాధించడానికి అనుసరించవలసిన విధానాలగురించి ఈ సమావేశంలో చర్చించారు.

కామన్స్‌లో బ్రిటిష్ ప్రభుత్వం ఓటమి

లండన్, ఫిబ్రవరి 25 (సమాచార్)

స్కాట్లండ్, వేల్స్‌లకు కొంత పరిమితి మేరకు స్వయంపాలనా ప్రతిపత్తిని ప్రసాదించే బిల్లుపై నిన్న కామన్స్ సభలో జరిగిన వోటింగులో లేబర్ ప్రభుత్వం 312-283 వోట్ల తేడాతో ఓడిపోయింది.

అయితే ఇది ప్రభుత్వంపై విశ్వాసానికి సంబంధించిన తీర్మానంకాదు గనుక కాలహాన్ మంత్రివర్గానికి ఎట్టి ప్రమాదంలేదు.

అధికార పక్షం సభ్యులే కొందరు వ్యతిరేకించినందున నిన్నటి బిల్లు ఓడిపోయింది.

వారాసిగూడా యువజన సంఘం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 25

వారాసిగూడాలోని యువకులందరు ఇటీవల శ్రీ వి. సత్యనారాయణ అధ్యక్షతన సమావేశంజరిపి ఈ క్రిందివారితో వారాసిగూడా యువజన సంఘాన్నిఏర్పాటుచేశారు. అధ్యక్షుడు శ్రీ ఎం. కృష్ణారావు, ఉపాధ్యక్షుడు శ్రీ వి. బాలయ్య, కార్యదర్శి శ్రీ ఏకాంబరనాథ్, సంయుక్తకార్యదర్శి శ్రీ ఎం. నరసింగరావు సాంస్కృతిక కార్యదర్శి శ్రీ జె. సత్యనారాయణ, క్రీడారంగ కార్యదర్శి శ్రీ జె. కృష్ణారావు కోశాధికారి శ్రీ చక్రవర్తి, కార్యవర్గసభ్యులు శ్రీ వి. సుధాకర్, శ్రీ జె.నరసింగరావు ఎన్నికైనారు.

నిర్మల్‌లో జనతాపార్టీ కార్యాలయం

నిర్మల్, ఫిబ్రవరి 25

ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ పట్టణంలో గత ఆదివారం నాడు జనతాపార్టీ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిగినది. ఈ జిల్లానుండి జనతాపార్టీ తరపున ఎన్నికలలో పోటీచేస్తున్న శ్రీ జి. గంగారెడ్డి పార్టీలో కాన్ని ఆవిష్కరించారు. ఈ పట్టణంఎత ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నది.

మహబూబ్‌నగర్ సమితి వి.డి.వో. ల సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 25

మహబూబ్‌నగర్ సమితి వి.డి.వో.ల సంఘం కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు.

శ్రీయుతులు యం. కృష్ణయ్య అధ్యక్షుడు, శ్రీమతి మహమూదాబీ ఉపాధ్యక్షురాలు, ఆర్. సింహారెడ్డి కార్యదర్శి. వి. వెంకటరెడ్డి సంయుక్త కార్యదర్శి. రాంరెడ్డి కోశాధికారి. బాలస్వామి, బాలకృష్ణయ్య గౌడు సభ్యులు.

వివాహం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 25

శ్రీ ఎర్రగిన్నెల కాంచనాచారి సోదరుడు వీరబ్రహ్మానికి చిరంజీవి సౌభాగ్యవతి వరలక్ష్మికి గత ఆదివారంనాడు కవాడీగూడా శాల్లబస్తీలోని కన్యాదాత స్వగృహములో వివాహం జరిగినది.

దక్షిణాఫ్రికాలో జాతివివక్షణ కొంత సడలింపు

సాలిస్బరీ, ఫిబ్రవరి 25 (రాయిటర్)

దక్షిణాఫ్రికాలో జాతి వివక్షణ నిబంధనలను కొంతసడలిస్తూ ప్రధాని విత్ నిన్న ఒక ప్రకటనచేసారు.

ఆ ప్రకటనను అనుసరించి ఇకముందు నల్లవారిని అన్ని హోటళ్లు,మద్యశాలలలోకి అనుమతిస్తారు. తెల్లవారి ఆధీనంలోగల భూములను నల్లవారు కొనడానికి అనుమతిస్తారు. ప్రయివేటు స్కూళ్లు, అనుపత్రులలో మాత్రం నల్లవారిని కూడా చేర్చుకోవచ్చు. ఇవికాక మరికొన్ని విషయాలలో కూడా సడలింపును అమలు జరుపుతారని ఆయన అన్నారు.

ప్రతికూలత ఉండదని ఆశాభావం

బొంబాయి, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఈస్టిండియా కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ రంజనీకాంత్ పురుషోత్తం దాస్ కంపెనీ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్తిపంట తక్కువయినా, కొరత ఉండదన్నారు. 1976-77 చివరకు నిలువ గత సంవత్సర స్థాయిలోనే ఉండవచ్చని, జౌళి మిల్లుల ప్రత్తి వాడకం ఈ1976-77 సంవత్సరంలో 69లక్షల బేళ్ళ వరకూ ఉంటుందని అంచనా వేశారు. అసాధారణ పరిస్థితులలో మరికొన్ని మిల్లు ఉగాని మూసివేస్తే ప్రత్తి వాడకం ఇంకా తగ్గవచ్చన్నారు. ఈ సంవత్సరపు పంట నికరంగా అంచనా వేయలేమని. అయితే అంచనా వేసిన 67 లక్షల బేళ్ళ కంటే తక్కువే ఉంటుందని తెలియజేశారు.

ప్రతిపక్షాలు అధికారానికి వచ్చే అవకాశం లేదని బన్సీలాల్ భావన

సోనేపట్, ఫిబ్రవరి 25 (సమాచార్)

ప్రతిపక్షాలు కేంద్రంలో అధికారానికి వచ్చే అవకాశం ఏ మాత్రం లేదని రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ అన్నారు.

లోగడ పలురాష్ట్రాలలో ఏర్పడిన బక్క ఘటనలు ప్రభుత్వాలు కొద్దిరోజులలోనే పతనమై, అభివృద్ధిని కుంటుపరచాయని నిన్న హర్యానాలోని సోనేపట్, కురుక్షేత్ర జిల్లాలలో పలు ఎన్నికల సభలలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

జనతా పార్టీ కూడా ఇదివరకటి బృహత్తర కూటమివంటిదేనని, వారిప్పుడు అధికారంలోకి వస్తే కేంద్రంలో కూడా అట్టి పరిస్థితులే ఏర్పడుతాయని శ్రీ బన్సీలాల్ హెచ్చరించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రజలను ఒప్పించడం ద్వారా అమలు పరచడం కాంగ్రెస్ విధానమని,ఇత్తడి చేసిన అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకొన్నామని ఆయన అన్నారు.

ఆదోనిలో జనతా పార్టీ బహిరంగ సభ

ఆదోని ఫిబ్రవరి. 25

కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గానికి జనతా పార్టీ తరపున పోటీచేస్తున్న శ్రీయం.వై. సోమప్పను 20వేలేదినాడూరు ఇక్కడజరిగినబహిరంగ సభలో తాను పోటీ నుంచివిరమించుకొంటేడబ్బుఇస్తామని కాంగ్రెసు వారు ఆశ చూపినట్లు. దాన్ని తాను నిరాకరించినట్లుప్రకటించారు. తానుడబ్బుకు అమ్ముడుపోనని, డబ్బులో వస్తువులను, వోట్లనుకొనేఆలవాటులేదని అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు గాను జనతా పార్టీని గెలిపించవలసిందిగా కోరారు.

సభకు జిల్లా జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ హెచ్. రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు. ఎన్నికలలో స్వయంగా పాల్గొని కాంగ్రెసును చిత్తుగా ఓడించాలని శ్రీ రెడ్డి అన్నారు.

జిల్లా జనతా పార్టీ కార్యదర్శి శ్రీ వి. పి. ఆర్. రెడ్డి. కోశాధికారి శ్రీ హిందూమల్ యం షా మాట్లాడుతూ, తమ పార్టీ ప్రచారమునకు వాహనాలు దొరకటం కష్టమైనదని, అయినా అందరూ ఐకమత్యంతో వోటు చేసి జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించవలసినదిగా కోరారు.

జనతాపార్టీకి విదేశాంగ విధానం లేదని వై. బి. చవాన్ విమర్శ

రూపనగర్, ఫిబ్రవరి 25 (సమాచార్)

జనతాపార్టీ ఇంతవరకు తన విదేశాంగ విధానమేమిటో ప్రకటించలేదని విదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఇక్కడ అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనతా పార్టీకి కేవలం ప్రధానమంత్రిని గద్దెదించి అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ధ్యేయం తప్ప మరో కార్యక్రమం లేదని విమర్శించారు.

గడచిన పది సంవత్సరాల ప్రధాని పరిపాలనలో దేశం సర్వతోముఖాభివృద్ధి చెందినదని ఆయన ప్రశంసించారు. కాంగ్రెస్ ఒక్కటే దేశంలో సుస్థిరత, స్వేచ్ఛ, సమానత్వం తీసుకొనిరాగలదని ఆయనఅన్నారు.

బోధన్ హరిజనులకు స్టేట్ బ్యాంక్ రుణాలు

(ఆంధ్రభూమి విలేకరి)

బోధన్, ఫిబ్రవరి 25

నిజామాబాదు జిల్లా బోధన్‌లోని స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు శాఖ ఇటీవల హరిజనులకు గిరిజనులకు 70 వేల రూపాయల రుణాలను ఏలాటి హామీలేకుండానే పంచి పెట్టారు. హరిజనులు ఈ రుణ పనితో పాడి పశువులు కొనుక్కొని వాటి వలన వారు లాభం పొందుతూ కొంత భాగాన్ని బ్యాంకులో జమా చేసే విధంగా బ్యాంకు వారు తగు ఏర్పాట్లను చేశారు.

ప్రజాతంత్ర కాంగ్రెస్ ప్రణాళిక నిర్దిష్టంగా లేదని విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

ప్రజాతంత్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక నిర్దిష్టమైన రీతిలో లేదని కాంగ్రెస్‌కు చెందిన 30 మంది రాజ్యసభ సభ్యులు ఇక్కడ ఒక ప్రకటనలో విమర్శించారు. ఏ అంశంగురించి కూడా లోతుగా ఆలోచించకుండా ఆ ప్రణాళికను వ్రాసారని. ఈ పద్ధతిలో వ్రాసి ప్రకటించడం ఆలోచనా శక్తిగల భారతీయ వోటర్లకు అవమాన కరమైనదని వారన్నారు.శ్రీ ఎం. ఆర్. కృష్ణ, శ్రీ యశ్‌పాల్ కపూర్, శ్రీమతి లీలాదామోదర మీనన్ ప్రభృతులు ఈ ప్రకటనపై సంతకాలు చేసారు.

ప్రజాతంత్ర కాంగ్రెస్ చేసినవిమర్శలు, వాగ్దానాలు కూడా అస్పష్టంగానే ఉన్నాయని, వారుకొన్ని అంశాలను కాంగ్రెస్ ప్రణాళిక నుండి కాపీ కూడా చేసారని వారన్నారు.

మార్చి 2 వరకు ఇ. ఎస్. ఐ రజతోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ఇ.ఎస్.ఐ. కార్పొరేషన్‌రజతోత్సవాలు నేటినుండి మార్చి 2 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా నేటిఉదయం 9-30 గంటలకు ఆకాశవాణి హైదరాబాదు "బి" కేంద్రం నుండి"ఇ.ఎస్.ఐ. ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ ఎన్.ఎమ్. సహానేరో ఉర్దూలోఇంటర్వ్యూను, సాయంత్రం 7-45 గంటలకు "ఎ"కేంద్రం నుండి ఇ. ఎస్. ఐ. డిప్యూటీ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ పి. వి. సుబ్బారావుతో తెలుగులో ఇంటర్వ్యూను ప్రసారం చేశారు.

ఇందూరు భారతి రచయితల సమావేశం

నిజామాబాద్, ఫిబ్రవరి 25

'ఇందూరు భారతి' నిజామాబాద్ జిల్లా తెలుగు రచయితల సమాఖ్య ఈ నెల 20న, స్థానిక తిలక్ ఉద్యానవనంలో జరిగిన కవి గృహసమావేశానికి కవి, రచయిత శ్రీ వి. పి. చంద్రన్‌రావు అధ్యక్షత వహిస్తూ, 'పత్రికలు, సాహితీ సంస్థలు క్రొత్తవారిని భుజం తట్టి ప్రోత్సహించాలని అన్నారు.

ఆ తరువాత జరిగిన 'కవితాపఠనం - చర్చ' లో శ్రీయుతులు డి. మురళీధర్, డి. విశ్వనాథ్‌రెడ్డి, కుమారి శైవల్య, ఎస్. సీతారామనుజాచార్యులు, వి. సుదర్శన్, ముత్యం, వి. పి. చంద్రన్‌రావ్ లు పాల్గొన్నారు.

వచ్చేనెల 13 న ఉస్మానియా స్నాతకోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవాన్ని మార్చి 19న విశ్వవిద్యాలయానికి చెందిన తాగూర్ ఆడిటోరియంలో జరపాలని నిర్ణయించారు. ఈనెల 19న జరగవలసిఉన్న ఈ ఉత్సవాన్ని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్ హఠాన్మరణం దృష్ట్యా వాయిదా వేసిన సంగతి పాఠకులు తెలుసు.

కేంద్ర విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ స్నాతకోపన్యాసం ఇస్తారు.

ఇంతవరకూ ప్రవేశపత్రాలు లభించని అభ్యర్థులు మార్చి 11, 12 తేదీలలో ఉదయం 11 గంటల నుండి 3-30 గంటల లోగా యూనివర్సిటీ పరీక్షల విభాగంవద్ద పొందవచ్చునని పరీక్షల కంట్రోలర్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఆంధ్రయూనివర్సిటీ మెట్రిక్ పరీక్షలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఆంధ్రయూనివర్సిటీ మెట్రిక్, పి. యు. సి. ఓరియంటల్, సంగీతం డిప్లొమా పరీక్షలు వచ్చేనెల 28నుండి జరుగుతాయని ప్రకటించారు.

డిగ్రీ పరీక్షలు ఏప్రిల్ ఆరునుండి జరుగుతాయి. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పరీక్షల తేదీలను ఇంకా నిర్ణయించలేదు.

రెండున్నర లక్షల విలువగల దొంగ పొగాకు స్వాధీనం

గుంటూరు, ఫిబ్రవరి 25 (సమాచార్)

కేంద్ర ఎక్సైజు సిబ్బంది ఇటీవల ఇక్కడ రెండు లక్షల 66 వేల రూపాయల విలువగల 27 వేల 855 కిలోల దొంగ పొగాకును స్వాధీనం చేసుకున్నారు.

కేంద్ర ఎక్సైజు నియమాల నతిక్రమించి తయారుచేస్తున్న ఆరు మోటారు వాహనాల డ్రైయిర్లనుకూడా స్వాధీనం చేసుకున్నారు.

...లు

వీనాబజార్ ఆఫ్ బాంబే

ప్రదర్శన — అమ్మకం

ప్రదేశం:- కళాభవన్ (రవీంద్రభారతి ప్రక్కన)

సైఫాబాద్ - హైదరాబాద్

పాలిస్టర్ మరియు కాటన్ వస్త్రాలు - పాలిస్టర్ ప్యాంట్ పీసులు-బెడ్‌షీట్లు-చీరెలు - మరియు పాత్రసామగ్రులలో క్రొత్త స్టాకులు ఇప్పుడే వచ్చాయి!

త్వరపడండి! మంచివానిని ఎంపిక చేసుకోండి!

నేటి ప్రత్యేక ఆఫరు!

బాంబ్రేజైయింగ్ ఎగుమతి క్వాలిటీ బెడ్ షీట్లు	రు. 15-50
పాలిస్టర్ స్కర్టింగ్	రు. 12-50
పాలిస్టర్ ప్యాంట్ ముక్కలు	రు. 40-00
అమెరికన్ జార్జెట్ చీరెలు	రు. 57-50

ధరలను అమ్మకంలో పెంచుటకు మేము అంకితమైనాము.

UPSC Advt. No. 9

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. One Asstt Dir (Microbiology), National Instt of Communicable Diseases, Delhi, Health & F.P. Min. (Post temp, likely to continue indef). Pay: Rs. 1100-50-1300-EB-60-1600 plus NPA at the following rates: 1 to 3 stages, Rs. 300, 4 to 6 stages, Rs. 350, 7 to 9 stages, Rs. 400, 10 to 12 stages, Rs. 450, 13 to 14 stages, Rs. 500 p.m. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Microbiology/Bacteriology, e.g., M.D. (Path.), M.D. (Path. & Bact.), M.Sc. (Path.), M.Sc. (Path. & Bact.), Ph.D. (Path. & Bact.), D.Sc. (Path. & Bact.), M.D. (Micro.), M.Sc. (Bact.), Ph.D. (Micro.), M.Sc. (Micro.), D.C.P., D.P.B., D. (Bact.) or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality for post-grad deg holders & 5 yrs work in respon position connected with the speciality for post-grad dip holders.
2. One Sr Administrative Offcr, Grade II, Def Min. (Post temp, likely to continue indef). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 35 yrs. EQ: (i) 2nd Cl Deg or eqv. (ii) Knowledge of Govt Rules & Regulations. (iii) 5 yrs exp of admin, accts & estt work and or tech stores in Govt or Semi-Govt Orgn or in Commrcl concern.
3. One Dy Architect, E-in-C's Branch, Army HQrs, Def Min. (Post temp, likely to continue indef) (Resvd for ST, failing unresvd). Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 35 yrs. EQ: Deg in Architecture or eqv quals. About 3 yrs exp in the profession.
4. One Lecturer, Instt of Criminology & Forensic Sc, New Delhi, Home Min. (Post temp, likely to continue on yr to yr basis). Pay: Rs. 400-40-800-50-950 (Pre-revised) (likely to be revised). Age: Not exceeding 35 yrs. EQ: Master's deg in Law/Sociology/Criminology Psychology with specialisation in Criminal Law/Sociology of Deviance/Criminal Psychology respectively. 1 yr's exp of teaching in the subject concerned.
5. One Technical Asstt, Tractor Training Centre, Hissar (Post temp, likely to continue indef). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: Deg in Mech/Agril Engg or eqv. Or A recog Dip in Mech or Agril Engg with 3 yrs exp in Agril Machinery or in an allied Engg field.
6. One Research Associate (Ecology), Deptt of Culture (Post temp, likely to continue indef). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: Master's deg in Geography or eqv with specialisation in Cultural or Human Geography. About 1 yr res exp in Human Ecology.
7. One Head of Deptt of Electronics, Govt Polytechnic, Panaji, Govt of Goa, Daman & Diu (Post temp, likely to continue indef). Pay: Rs. 1100-50-1600. Age: Not exceeding 40 yrs. EQ: 2nd Cl Bachelor's deg in Electronics Engg or eqv. 5 yrs professional or teaching exp.
8. One Research Asstt (Chemical Engg), Central Hindi Dte, Education & S.W. Min. (Post pmt, apptt on temp basis) (Resvd for SC, failing for ST). Pay: Rs. 550-25-750-EB-30-900 Age: Not exceeding 40 yrs. EQ: (i) Deg in Chemical Engg or eqv with sound knowledge of Hindi & English. (ii) Exp of teminological, lexicographical & literary journalistic work involving use of Hindi.
9. One Hindi Offcr, Deptt of Rural Dev, Agri & Irrig Min. (Post temp, likely to continue) (Resvd for SC, failing unresvd). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: (i) Master's deg or eqv in Hindi/English with English/Hindi respectively as an elective or compulsory subject at Deg level, and adequate grounding in Sanskrit. Or Master's deg or eqv in Sanskrit with Hindi & English as elective/compulsory subject at Deg level. (ii) 5 yrs exp of original writing as indicated by published work or terminological work in Hindi and or translation work from English to Hindi & vice-versa.
10. One Asstt Instructor (Engines), Central Instt of Fisheries Operatives (Madras Unit), Agri & Irrig Min. (Post pmt, likely to continue indef) (Resvd for SC, failing for ST). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 40 yrs. EQ: Deg in Mech, Automobile or Merine Engg or eqv with sound knowledge of Hindi & English. Exp of terminological, lexicographical & literary journalistic work involving use of Hindi.
12. One J.S.O., Def Electronics Res Lab, Def Min. (post temp, likely to continue indef). Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: 2nd Cl Bachelor's Deg in Telecom Elect Engg or eqv. (Mech, Automobile or Marine Engg or eqv. (ii) 1 yr exp of Diesel Engines. OR (B) (i) Dip in Mech, Automobile or Marine Engg or eqv. (ii) 3 yrs pract exp of handling machines in a recog workshop.
11. One Research Asstt (Mining Engg), Central Hindi Dte, Education & S.W. Min. (Post pmt, apptt on temp basis) (Resvd for ST, failing for SC). Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 40 yrs. EQ: Deg in Mining Engg or eqv with sound knowledge of Hindi & English. Exp of terminological, lexicographical & literary journalistic work involving use of Hindi.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS FOR THE ABOVE POSTS IN UPSC OFFICE: 28.3.1977 (11.4.1977 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).

★ For application forms, write Secretary, Union Public Service Commission, New Delhi-110011, with unstamped self-addressed envelope (25×10 cm) giving name of post, item & Advt No. Application forms can also be obtained across the counter (a) University Employment Bureaux, (b) Secretaries, State Public Service Commissions, (c) Officers of Union Territories of Andaman & Nicobar Islands, Port Blair, Govt. of Mizoram, Aizawl, Govt. of Pondicherry, Pondicherry, Govt of Goa, Daman & Diu, Panaji, Asstt Employment Officer, Lakshadweep, Kavaratti, Arunachal Pradesh Administration, Itanagar, and (d) Station Directors, All India Radio, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Passighat, Tezu, Tawang, Silchar, Jeypore, Panaji, Gauhati and Calicut. These are also available at the Reception Counter of the U.P.S.C.
★ Candidates belonging to Scheduled Castes/Scheduled Tribes communities may also ask for form of Caste Certificate along with their request for application forms.
★ Age on 28.3.1977 (age concession for displaced persons, SC, ST & Govt servants unless stated otherwise).
★ Qualifications relaxable for the above posts at Commission's discretion.
★ Higher initial pay may be given according to qualifications.
★ Fee in Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to be enclosed with application duly filled in. Candidates abroad pay fee to Indian Embassy and forward the receipt issued by the Embassy along with the application. The fee should in no case be enclosed with request for application forms.

ABBREVIATIONS: SC—Scheduled Castes; ST—Scheduled Tribes; Resvd—Reserved; EQ—Essential Qualifications

CIVIL ENGINEERING SERVICES EXAMINATION, 1977

TO BE HELD FROM 2ND AUGUST, 1977

Only candidates born after 1st August, 1950 and before 2nd August, 1957 eligible. Age relaxable for Scheduled Castes/Scheduled Tribes and certain other categories. Qualifications: Degree in engineering or equivalent; M.Sc. Degree or its equivalent with Wireless Communication, Electronics, Radio Physics, or Radio Engineering as a special subject also acceptable for certain posts. Details and forms obtainable from Secretary on payment of Rs. 2.00 either by Money Order or by Crossed Indian Postal Orders payable to the Secretary, UPSC at New Delhi General Post Office or on cash payment at UPSC counter. Requests for supply of application forms and full particulars of the examination by post must reach the office of the Commission before 4.4.1977. However, the forms may be had personally from the counter in the office of the Commission upto 11.4.1977.
Closing date: 11th April, 1977 (25th April, 1977 for candidates abroad).

INDIAN FOREST SERVICE EXAMINATION, 1977

TO BE HELD FROM 12TH JULY, 1977

Notified on: 22nd January, 1977.

Details and forms for the above examination obtainable from Secretary on payment of Rs. 2 either by M.O. or by Crossed Indian Postal Orders payable to the Secretary, Union Public Service Commission at New Delhi General Post Office or on cash payment at Union Public Service Commission counter. Requests for supply of application form and full particulars of the examination by post must reach the office of the Commission before 7.3.1977. However, the forms may be had personally from the counter in the office of the Commission upto 14.3.1977

Closing date: 14th March, 1977 (28th March, 1977 for candidates abroad).

davp 560 (50) / 76

లాటరీలు, క్రాస్‌వర్డ్ పజిల్స్ విజేతలు చెల్లింపుల బాధ్యత గలవారా?

ఈ జాగ్రత్తలు తీసుకోండి:
—రూ. 1000కి పైబడిన చెల్లింపులమీద నిర్ణీత రేటున * సరయిన ఆదాయం పన్నును మూలంలోనే రాబట్టుకోవాలి.
—నిర్దేశించిన గడువులోగా ఈ పన్ను మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వానికి జమకట్టాలి.

అసెసీలు	పన్ను రాబట్టుటకు నిర్ణీత రేట్లు * ఆదాయంపన్ను	సర్‌ఛార్జి
రెసిడెంట్ (కంపెనీలుగాక ఇతరులు)	30%	3%
నాన్ రెసిడెంట్ (కంపెనీలు గాక ఇతరులు)	30%	3%
	(తమకువర్తించే హెచ్చు రేటు)	
డొమెస్టిక్ కంపెనీలు	22%	1%
నాన్ డొమెస్టిక్ కంపెనీలు	70%	3.5%

దీనిని పాటించకపోతే పన్ను బొమ్మ మీ వద్ద వసూలు చేస్తారు.
* మీరు వడ్డీ చెల్లించాలి. * శిక్షకు గురవుతారు
* జరిమానాకు గురవుతారు;
3 నెలలకు తగ్గని జైలు శిక్ష అనుభవించాలి.

చట్టాలను గౌరవించండి
సాధన సంపత్తుల సమీకరణలో తోడ్పడండి

జారీ చేసినవారు:
డైరెక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్
(పబ్లికేషన్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్)
ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్
న్యూఢిల్లీ.

DAVP-76 814

పాలరు పనులు

రాగిపైరు సాగు

రాగి పైరును ఇప్పుడు సాగుచేసుకోవచ్చు. కళ్యాణి, శారద రకాలు ఇందుకనువైనవి. కళ్యాణి రకం కాలపరిమితి నూట పది మండి నూట పదిహేను రోజులు, శారద రకం కాలపరిమితి నూట వన్నెండు రోజులు ఈ రకాలు,కూడాదిగుబడులనుబాగా ఇవ్వగలవు ఈ రకాల విత్తనాలను సేకరించు కొని ఇంకా నారు మళ్ళను పోయని బోట్లవెంటనే నారు పోసుకొని, తయారైనవారును పొలంలో నాటుకొని సాగు చేసుకోవాలి.

మిరపపైరుకు ఈ మాసంలో బూడిద తెగులు సోకే అవకాశముంది. ఈ తెగులు సోకిన పైరులో ఆకుల అడుగు భాగాన దూది వంటి తెల్లని బూజు ఏర్పడుతుంది. తరువాత ఇదిపూతకు కాయలకు విస్తరించి. తెగులు సోకిన ఆకులేకాక పూత కాయలు కూడా రాలిపోతాయి. ఈ బూడిద తెగులు నివారణకు పెత్తని గంతకం పొడిని ఎకరానికి ఎనిమిది నుండి పదికిలోల చొప్పున పైరు మీద చల్లాలి. లేదా నీటిలో కరిగే గంతకం పొడిని ఎకరానికి రెండు కిలోల చొప్పున నీటిలో కలిపి చల్లాలి. లేదా కొల్లాయిడల్ గంతకం పొడిని ఎకరానికి తొమ్మిది వందల గ్రాముల చొప్పున గాని కేరతేన్ మందును ఎకరానికి మూడు వందల గ్రాముల చొప్పున గాని నీటిలో కలిపి చల్లవచ్చు. నీటి సాగున పండించే మిరప పొట్లలో బూడిద తెగులు సోకితే ఒక వారం రోజులపాటు నీటిని కట్టటం ఆపివేసి, మందులను చల్లాలి. భూమిలో తేమ ఎక్కువగా ఉండకూడదు.

ఎండ్రిన్ పార్మలేషన్ల డీలర్లు వినియోగదారులు నీటిని పంపొమ్మిదివందల డెబ్బై ఏడవ సంవత్సరం మార్చినెల ముప్పై ఒకటవ తేదీ కల్లా ఖర్చుచేయాలి. ఆ తరువాత నీటి గడువు పొడిగించబడదు. స్టాకు మిగిలివుంటే దానిని స్వాధీనం చేసుకోవటం జరుగుతుంది. మరొక విషయం ఏమిటంటే, ఇరవైఆరాతం ఎండ్రిన్ ధర లీటరు ఒక్కంటికి ముప్పై ఎనిమిది రూపాయల నుండి ఇరవై ఐదు రూపాయలకు తగ్గించబడింది. అమ్మకం పన్ను ఆదనం.

అధికోత్పత్తి ద్వారానే ద్రవ్యోల్బణం అరికట్టవచ్చుననిబి.డి.జట్టి సూచన

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 25 (సమాచార్)

సరకులు సమృద్ధిగా లభింపజేయడం ద్వారా మాత్రమే ద్రవ్యోల్బణాన్ని శాశ్వతంగా అరికట్టవచ్చునని తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి.డి. జెట్టి నేడు పేర్కొన్నారు. వాణిజ్యం. పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నేడిక్కడ ఏర్పాటయిన ఒక సమావేశానికి ప్రారంభోపన్యాసం చేస్తూ అయన పైవిధంగా అన్నారు. 1976లో ప్రభుత్వం ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలుచేసి ద్రవ్యోల్బణం అదుపునకు గట్టిగా కృషిచేసింది. దాని ఫలితంగా ఆ తర్వాత తొమ్మిదినెలలలో ధరలు దాదా తగ్గుముఖం పట్టాయని శ్రీజెట్టి అన్నారు. ఉత్పత్తి గణనీయంగా పెరగనిదే అర్థికాభివృద్ధి సాధ్యంకాదని అయన అభిప్రాయపడ్డారు.

సామాన్యుల జీవితం మెరుగు పరచవలసిన అవశ్యకతను శ్రీ జెట్టి ఉద్ఘాటించారు, సమాజంలోని అన్నివర్గాల సహకారం లేనిదే ఈ లక్ష్యం నెరవేరదని అయన పేర్కొన్నారు. అర్థిక కార్యక్రమం అమలులో తాత్కాలిక సమస్యల పరిష్కారంతోపాటు శాశ్వత సమస్యలను పరిష్కరించడంకూడా అవసరమని అయన అన్నారు.

పారిశ్రామిక ఉత్పత్తి ప్రస్తుతం పదిశాతం పెరిగిందని, పనిదినాలు వృధా కావడంకూడా క్రమంగా తగ్గిందని అయన పేర్కొన్నారు. ఈ ఉత్పత్తి మరింత ముందు ఇలాగే పెరగాలంటే ఉత్పత్తి శక్తిని పూర్తిగా వినియోగం చేసుకోవడం ఎంతో అవసరమని అయన సూచించారు. ఉత్పత్తి చెందిపొందించే కృషిలో ప్రైవేటు రంగంకూడా ప్రముఖ పాత్ర వహించాలని శ్రీ జట్టి కోరారు.

ప్రిసైడింగ్ అధికారులకు 28 న శిక్షణ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 25

సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు 28వ తేదీ ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకుదారుల్‌సభాలోని నగరపురనిసిపల్‌కార్పొరేషన్ ప్రత్యేక కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. అ దేరోజు మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం ఐదు గంటలవరకు హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని కార వాన్, యాకుత్‌పురా, చంద్రాయణగుట్ట, చార్మినార్ అసెంబ్లీల నియోజకవర్గాల ప్రిసైడింగ్ అధికారులకు, నల్లగొండ నియోజకవర్గానికిచెందిన మలక్‌పేట ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

మార్చి 10 నుండి విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగుల సమ్మె

హైదరాబాదు, ఫిబ్రవరి 25 (ఎ.ఎన్.ఎస్.)

విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు తమ కోర్కెలను సాధించు కొనటానికై మార్చి పదినరాని, ఆ తరువాతనాని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె ప్రారంభించాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగుల సంఘాల సమన్వయ కమిటీ నిర్ణయించింది. సమన్వయ కమిటీ కన్వీనర్ శ్రీ యం. లక్ష్మయ్య, సభ్యులు శ్రీ ఆలోక్ సింగ్ నిన్న ఈ విషయం ప్రకటించారు. వేతనాల సవరణ, ఎస్.యం.ఆర్. రద్దు బెంచ్ ఉద్యోగుల ఉద్యోగాలను క్రమబద్ధం చేయటం ఎర్.డి.సి. పోస్టుల రద్దును నిలిపివేయటం మొదలైన కోర్కెలు సాధనకై ఈ సమ్మెను తలపెట్టినట్లు వారు చెప్పారు. ఉద్యోగుల కోర్కెలను అమోదించి, సమ్మె జరగకుండా ఉండేటట్లు చూడాలని వారు విద్యుచ్ఛక్తి బోర్డును, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

యువజన కాంగ్రెస్ సభ్యులు జనతా పార్టీలో చేరిక

నల్లగొండ, ఫిబ్రవరి 25

నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్‌కు చెందిన 13 మంది సభ్యులు ఇటీవల తమ సభ్యత్వానికి రాజీనామాచేసి జనతాపార్టీలో చేరారు. శ్రీ కె. పాండురెడ్డి (జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు) మరియు మిరిని (నల్గొండ మహిళా విభాగం కన్వీనర్) శ్రీ పి. మోహనరెడ్డి (నల్గొండ యువజన కాంగ్రెస్ కార్యదర్శి) శ్రీ యం.రాంరెడ్డి (నేరడయువజనకాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం కిష్టరెడ్డి (బ్రాహ్మణవెల్లెంలయువజనకాంగ్రెస్ అధ్యక్షుడు) శ్రీ సురేందర్‌రెడ్డి (ఉర్మట్ల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు) శ్రీ ఎస్. రామలింగారెడ్డి (వనిపాకల యువజన కాంగ్రెస్ కార్యదర్శి) శ్రీ కె. వి. దామోదరరెడ్డి (పరిమెల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు) శ్రీ వి. విజయమోహనరెడ్డి (దాసర్లపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు) శ్రీ కృష్ణారెడ్డి (గోపులాయిపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు) శ్రీ జి. సత్యనారాయణరెడ్డి (పరిగట్టే గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు) శ్రీ జి. మోహనరెడ్డి (దుకుండి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు) శ్రీ సత్తయ్య (దుకుండి గ్రామ యువజన కాంగ్రెస్ కార్యదర్శి) రాజీనామాచేశారు.

అత్యవసరపరిస్థితి రద్దు కావచ్చునని పోలింగ్ ముందు అద్వానీ భావన

రాజ్‌కోట, ఫిబ్రవరి 25 (సమాచార్)

పోలింగుకు కొద్దిరోజులముందు ప్రధాని శ్రీమతి గాంధీ అత్యవసర పరిస్థితిని ఎత్తివేసే అవకాశం ఉందని జనతాపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎల్. కె. అద్వానీ అన్నారు.

ప్రధాని ఈ చర్య తీసుకోవచ్చునని శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ వెలిబుచ్చిన భావనతో తాను ఏకీభవిస్తున్నానని నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అయన అన్నారు.

అయితే అత్యవసర పరిస్థితిని రద్దు పరచడమే ఏకైక సమస్యకాదని, ప్రజలకు ఇంతకాలం ఉండిన రాజ్యాంగపరమైన హక్కులన్నింటినీ, ప్రజాస్వామిక విలువలతోపాటు పునరుద్ధరించాలని శ్రీ అద్వానీ అన్నారు.

ప్రతిపక్షాలన్నీ చుట్టుచేరి తనను పొడవజూస్తున్నామంటూ శ్రీమతి గాంధీ మాట్లాడడాన్ని అయన తీవ్రంగా నిరసించారు.

జనతాపార్టీ అనేది వేర్వేరు పార్టీల తాత్కాలికపొత్తుకాదని. ప్రజాస్వామ్య పునరుద్ధరణకోసం అన్నిపార్టీలు పూర్తిగా విలీనమైనాయని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ అద్వానీ అన్నారు.

ప్రభుత్వ వాహనాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించవద్దని ఎన్నికల ప్రధానాధికారి రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశాలు పంపడం పట్ల అయన హర్షం వెలిబుచ్చుగిత్తూ, ఈ నిబంధన ప్రధానిలో సహా కేంద్ర మంత్రులకు కూడా వర్తించాలని అన్నారు.

ట్రక్కు బోల్తాపడి ఇద్దరి మరణం

పూనే, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఇక్కడికి దక్షిణంగా పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న కత్రాజ్‌ఘాట్ వద్ద గత రాత్రి ఒక ట్రక్కు బోల్తాపడి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. పదిమంది గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే సాహూద్ జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

సికింద్రాబాదులో రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

హైదరాబాదు, ఫిబ్రవరి 25

అలంకార్ థియేటర్, హుసేన్‌సాగర్ పంపుహౌజ్, బన్సీలాల్‌పేట, కవాడీగూడా, కల్పనా థియేటర్, హైదర్‌బస్తీ, గాంధీనగర్, బైబిల్‌హౌజ్, న్యూబోయిగూడా తదితర ప్రాంతాలలో ఈ నెల 27వ తేదీ ఉదయం తొమ్మిది గంటలనుండి మధ్యాహ్నం రెండు గంటలవరకు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేస్తారని విద్యుచ్ఛక్తి బోర్డు ఒక ప్రకటన చేసింది.

భారత్ యువజన క్లబ్

హైదరాబాదు, ఫిబ్రవరి 25

ఉప్పల్‌లోని భారత్ యువజన క్లబ్ కార్యవర్గ సభ్యులుగా ఈక్రిందివారు ఎన్నికైనారు:

శ్రీయుతులు జగపతిరావుసలహాదారుడు, డి. లక్ష్మారెడ్డి అధ్యక్షుడు, ఎస్. వెంకటరెడ్డి ఉపాధ్యక్షుడు, జె. జ్ఞానేశ్వర్ ప్రధాన కార్యదర్శి, బి. బదరీనారాయణ సంయుక్త కార్యదర్శి, యం. కృష్ణారెడ్డి కోశాధికారి, యం. మోహనరెడ్డి అర్థిక కార్యదర్శి, యం. రాములు వ్యాయామశాల కార్యదర్శి, బి. బలేశ్వర్ క్రీడా కార్యదర్శి, జి. ప్రభాకర రెడ్డి సాంస్కృతిక కార్యదర్శి.

ప్రధానికి దయానందనగర్ బస్తీ కమిటీ మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 25

విద్యానగర్ నమీపంలో గల దయానందనగర్ బస్తీ కమిటీ సభ్యులైన శ్రీ ఎం. సి. మానిక్‌రావు శ్రీ వి. వెంకటయ్య శ్రీ ఆర్. విశ్వనాథం, శ్రీ శ్రీరాములు నేడొక ప్రకటన చేస్తూ, వచ్చే నెల జరిగే ఎన్నికలలో ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీకి తమ కమిటీ పూర్తి మద్దతు నిస్తున్నదని తెలియ చేశారు.

చండ్రి రాజేశ్వరరావు విమర్శ

కాంగ్రెస్‌చెప్పే సుస్థిరత, జనతాపార్టీ ప్రజాస్వామ్య నినాదం బూటకాలే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

సుస్థిరత- పటిష్టమైన ప్రభుత్వం అంటూ కాంగ్రెస్‌పార్టీ చేసే నినాదం, అల్లాగే అధికారాన్ని కైవసం చేసుకోవడానికి ప్రధానంగా యత్నించే జనతాపార్టీ నినాదం 'ప్రజాస్వామ్యమూ- లేక నియంతృత్వమూ' అనేవి కేవలం బూటకాలని, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు నిన్న విమర్శించారు.

ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే అభ్యర్థుల విజయం ఎంతో అవసరమని అలాంటి వారిలో ఒక కొత్త లోక్‌సభ ఏర్పాటు కావడంకూడా అత్యంత అవశ్యకమని అయన అన్నారు.

నినాదాలు మెజారిటీ కలిగివుండికూడా రాష్ట్రాల్లోగాని, కేంద్రంలోగాని రాజకీయ, అర్థిక సుస్థిరతను సాధించలేని కాంగ్రెస్ పార్టీ సుస్థిర నాయకత్వం గురించి పల్లెంపడం హాస్యాస్పదమని శ్రీ రాజేశ్వరరావు విమర్శించారు.

నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యమని చెప్పుకుంటున్న జనతాపార్టీ వ్యవహారంకూడా అంతేనని. ఆ యన చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలను హరించ్రయాడానికి ఈ పార్టీలో విలీనమైన ప్రధాన శక్తులు అనుసరించిన హింసాత్మక ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అందరికీ తెలుసని అయన అన్నారు.

అయినప్పటికీ జనతా పార్టీలో చేరిన అందరికీ ఒకే రంగు పూయడం కూడదని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

కాంగ్రెస్ 'సుస్థిర ప్రభుత్వం' అనే నినాదం కూడా నిర్వీర్యమైనదేనని అయన వివరించారు. ప్రత్యేక ఆంధ్రా ఉద్యమం అప్పుడుగానీ, 'సంఘర్షణ విప్లవం, పేరుతో శ్రీ జయప్రకాశ్ పిలుపు అందుకున్నప్పుడు గాని. రాష్ట్ర ప్రభుత్వాలు గొప్ప మెజారిటీ ఉండి కూడా చేతకానివై పోయాయని అయన అన్నారు.

శ్రీ జగజీవన్‌రాం, శ్రీ బహుగుణనిష్క్రమణ కాంగ్రెస్‌కు కదలించిందని అయన చెప్పారు.

దేశంలో అర్థిక సుస్థిరతనుమెరుగుపరచడం కూడా కాంగ్రెస్‌కు అసాధ్యమేనని అయన చెప్పారు.

గుత్త వ్యాపారస్తులకు, వివిధ రంగాల్లో ఏకస్వామ్యాధిపత్యం నడిపే వారికి రాయితీలుఇస్తూ సామాన్య ప్రజానీకంపై బరువు పడచేయడం మాత్రమే కాంగ్రెస్ చేయగలుగు తుందని అయన అన్నారు.

అగ్నిప్రమాదంలో బాలిక దుర్మరణం

పిఠాపుర్తం, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఇక్కడికి 24 కిలోమీటర్ల దూరంలో వున్న నెల్లిమూకల గ్రామంలో నిన్న సంభవించిన అగ్ని ప్రమాదంలో ఐదేళ్ళ బాలిక కాలిపోయి మరణించింది.

400 లకు పైగా గుడిసెలు, ఇళ్ళు, 50 బస్తాల బియ్యము బుగ్గయి పోయింది.

దాదాపు మూడు లక్షల రూపాయల విలువగల ఆస్తి పాస్తులు నష్టమయినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. అగ్నిప్రమాద బాధితులకు జిల్లా అధికారులు సహాయం అందజేస్తున్నారు.

జనతాపార్టీ అభ్యర్థి ప్రాయశ్చిత్త హోమం

గద్వాల, ఫిబ్రవరి 25

జనతాపార్టీ అభ్యర్థి శ్రీ డి.కె.సత్యారెడ్డి శివరాత్రినాడు ప్రాయశ్చిత్త హోమం చేసుకున్నారు. అర్యసమాజం ఆధ్వర్యంలో శ్రీ ఉప్పేరు లక్ష్మీనరసింహా చార్యులు శ్రీ సత్యారెడ్డికి బ్రహ్మోపదేశంచేసి అయన మెడలో జంధ్యాన్ని వేయించారు.

హర్యానాలో కరువుభత్యం హెచ్చింపు

చండీగఢ్, ఫిబ్రవరి 25 (సమాచార్)

అదనపు కరువుభత్యం రెండు వాయిదాలను హర్యానా ప్రభుత్వంసిబ్బందికి తనంతటతానుగా మొదటి తేదీ నుండి మంజూరు చేశారు. హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బి. డి. గుప్త నిన్న ఈ నిర్ణయాన్ని వెల్లడిచేశారు. ఇందువల్ల సాలీనా 3 కోట్ల 25 లక్షల రూపాయలు ప్రభుత్వానికి అదనంగా ఖర్చవుతుంది. రిజైరయిన ఉద్యోగులెవ్వరూ కూడా గతనెల మొదటి తేదీ నుండి పదిశాతం చొప్పుతూ హర్యానా ప్రభుత్వంనిర్ణయం లేదుకున్నది. ఇందువల్ల హర్యానా ప్రభుత్వం ఒకవైపు సాలీనా దాదాపు ఏడులక్షల అదనపు భారం పడుతుంది.

జనతాపార్టీకి మద్దతుగా ఎల్. డి. సి. రాజీనామా

(ఆంధ్రభూమి ఎలేరు)

మిర్యాలగూడెం, ఫిబ్రవరి 25

జనతాపార్టీకి మద్దతుగా నల్లగొండ జిల్లాపరిషత్‌లో లోయర్ డివిజన్ గుమాస్తాగా పనిచేస్తున్న శ్రీ ఈశ్వర్ ఈ నెల 21వ తేదీన తనఉద్యోగానికి రాజీనామాఇచ్చారు.

నల్లగొండ నియోజకవర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ మూరేపల్లి జగన్మోహన్‌రెడ్డి విజయానికి అయన కృషిచేస్తున్నారు. శ్రీ ఈశ్వర్‌కు జిల్లా యువ జనతాపార్టీ కన్వీనర్‌గా నియమించారు.

వాణిజ్య భూమి

వెండి బంగారం ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 25

బంగారం ధర 585

వెండి ధర 1280

హైదరాబాద్, ఫిబ్రవరి 25

రాష్ట్రంలో బోకు మార్కెట్లలో వివిధ దినుసులధరలుతీ క్రిందివిధంగాఉన్నాయి:- హైదరాబాద్ ధరలు నేటివిలాగా, జిల్లాలలోని మార్కెట్లకు సంబంధించినంతవరకు 24వ తేదీ వరకు ధరలు ఇవ్వడం జరిగింది.

ధాన్యం

వరంగల్: కిచిడీ 105 సన్నవి 95
మసూరి 108 బసంగి 96
ఖమ్మం: మసూరి 110 అక్కులు 91
బాదేపల్లి: మసూరి 105
నిజామాబాద్: ముక్కులు 99
అక్కులు 94 బసంగి 93

బియ్యం

హైదరాబాద్:
1వ రకం కిచిడీలు పాతవి 250 కొత్తవి 208.
2వరకం కిచిడీలు పాతవి 245, కొత్తవి 195.
1వ రకం మసూరి పాతవి 245, కొత్తవి 190.
2వ రకం మసూరీ పాతవి 233 కొత్తవి 183.
అక్కులు పాతవి 170, కొత్తవి 158.

జొన్నలు

హైదరాబాద్; తెల్ల జొన్నలు 146.
పచ్చజొన్నలు 118
వరంగల్: తెల్లజొన్నలు 108
పచ్చజొన్నలు 100
ఖమ్మం: తెల్లజొన్నలు 104
భువనగిరి: పచ్చజొన్నలు 115
నిజామాబాద్: తెల్లజొన్నలు 125
పచ్చ జొన్నలు 98

మొక్కజొన్నలు

హైదరాబాద్: 105
వరంగల్: 98
ఖమ్మం: 96

రాగులు

హైదరాబాద్: 106
బాదేపల్లి: 112

సజ్జలు

హైదరాబాద్: 81
భువనగిరి: 90_10

గోధుమలు

హైదరాబాద్: పర్‌బతి 180

పప్పులు

కందులు
హైదరాబాద్: 282
వరంగల్: 250
భువనగిరి: 244
ఖమ్మం: 250
నిజామాబాద్: 271_25

మినుములు
హైదరాబాద్: 200
ఖమ్మం: 245

పెసలు
హైదరాబాద్: 200
నిజామాబాద్: 185
ఖమ్మం: 170

సెనగలు
హైదరాబాద్: 160
వరంగల్: 137
నిజామాబాద్: 155_80
భువనగిరి: 142_00

ఉలవలు
హైదరాబాద్: 126

వేరుసెనగకాయలు

హైదరాబాద్: 310
వరంగల్: 290
ఖమ్మం: 316_25
బాదేపల్లి: 315

ఆముదాలు

హైదరాబాద్: 265
వరంగల్: 268
బాదేపల్లి: 265
భువనగిరి: 269

నువ్వులు

హైదరాబాద్: 525

మిరపకాయలు

హైదరాబాద్: నన్నవి 590
వరంగల్: నన్నవి 900
పెద్దవి: 700
నిజామాబాద్: నన్నవి 900 పెద్దవి 800
ఖమ్మం: నన్నవి 745 పెద్దవి 502

ఉల్లిగడ్డలు

హైదరాబాద్: 85
వరంగల్: 50
నిజామాబాద్: 62_25

ధనియాలు

హైదరాబాద్: 570
వరంగల్: 530
ఖమ్మం: 503_25

చింతపండు

హైదరాబాద్: 920

ప్రత్తి

వరంగల్: హైబ్రిడ్_4 రకం 646
వరలక్ష్మి రకం 646

పెల్లం

హైదరాబాద్; తాడేపల్లిగూడెంరకం: 220
మెదక్ రకం: 170
నిజామాబాద్ రకం: 180.
నిజామాబాద్: 160

పసుపుకొమ్ములు

హైదరాబాద్; గుంటూరువి 480
నిజామాబాద్: నున్నవి 954
గుండ్రనివి 828

తమలపాకులు

హైదరాబాద్:
ఉర్దూపత్తా: 18 (వెయ్యివేల ఆకులు)
తెల్లాకు: 20 (మూడువేల ఆకులు)

కూరగాయలు

హైదరాబాద్:
నల్లిపండిలో ఆలుగడ్డలు 1_25
టమాటాలు: 0_45 పెంచడాయలు 1_50
వంకాయలు0_25, బచ్చలిమిర్చి 1_75.

పండ్లు

అరటి: స్థానికం 9 (వేలు)
పప్పు అరటి 10 (వేలు)
బత్తాయిలు 24 (వందలు)
సంత్రా : 28 (వందలు)
ఆపిల్: మహారాజా: 75
రాయల్: 90

ద్రాక్ష

అనాబిషాహి: 3_00
(గింజలు లేనివి) 5_00

నూనెలు

హైదరాబాద్ : వేరుసెనగనూనె (క్వింటాలు): 950
ఆముదం (క్వింటాలు): 615
నువ్వులనూనె (క్వింటాలు): 1060
వేరుసెనగనూనె 105లోలు 95
వేరుసెనగ పిట్టు: (మెట్రిక్‌టన్ను) 110

గుడ్లు

హైదరాబాద్: డజను 4_30

కరువుభత్యాన్ని కరువు వేతనంగా పరిగణించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (సమాచార్)

కరువుభత్యాన్ని కరువువేతనంగాహామీ కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎమ్.జి.వోల సంఘం ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేసింది.

నెలకు 300 రూపాయలు అంతకు తక్కువ వేతనంకల ఉద్యోగులకు మూల వేతనానికి 50 శాతం కరువుభత్యాన్ని ఎక్కువ వేతనాలు కలవారికి 37 శాతం కరువుభత్యాన్ని ఇవ్వడంలేదని, అందువల్ల వారికి చాలా నష్టం కలుగుతున్నదని పేర్కొన్నారు. ఇలా అలవెన్సులను రెట్రాస్పెక్టివ్‌గా కరువుభత్యాన్ని లెక్కించాలని కోరుతూ కాబట్టి కరువు భత్యాన్ని కరువువేతనంగా అన్నిఅవసరాల నిమిత్తం పరిగణించాలని ఈ సంఘం విజ్ఞాపన పత్రంలో పేర్కొంటుంది.

మరొక విజ్ఞాపన పత్రంలో ఎమ్.జి.వోల సంఘం రాష్ట్రంలోని ఉద్యోగులందరికి ఇంటిఅద్దెను చెల్లించే విధంపై కొత్త పథకాన్ని ప్రతిపాదించింది.

ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్

అంధ్రప్రదేశ్, హైదరాబాదు

పెయ్యాలు కులాలు/జాతుల అభ్యర్థులనుండి క్లరికల్ (ఎఫ్) ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం: రు. 330_10_380_ఇబి_12_500_ఇబి_15_560 మరియు అలవెన్సులు. విద్యా యోగ్యతలు:- విద్య:- మెట్రిక్యులేషన్ (టెన్త్ క్లాస్ లేదా సమానమైన పరీక్ష. సాంకేతిక:- షార్ట్‌హ్యాండ్‌లో నిమిషానికి 80 పదాల వేగం మరియు టైపురైటింగ్‌లో నిమిషానికి 40 పదాల వేగం వుండాలి. షార్ట్‌హ్యాండ్‌లో నిమిషానికి 100 పదాలవేగం మరియు 120 పదాల వేగంవంటిని ఇతర స్పీడ్ టెస్టులు వుంటాయి. నిమిషానికి 120 పదాలవేగం పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 2 అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు ఇవ్వబడును. వయోపరిమితి:- 1_4_1977 తేదీనాటికి 18 మరియు 30 సంవత్సరాల మధ్యవయస్సు వుండాలి. ఇతర ప్రత్యేక వర్గాలకు నిబంధనలప్రకారం వయోపరిమితిలో సడలింపుగలదు. తమ స్వహస్తాలతో ఇంగ్లీషులో దిగువ వివరాలను వ్రాసి అట్టి దరఖాస్తులను కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్‌టాక్స్, ఆంధ్రప్రదేశ్_1, ఎమ్.జి.ఆర్. ఎన్టేడ్, హైదరాబాదు_500001 చిరునామాకు 10_3_1977 తేదీలోగా చేరునట్లు పంపాలి.

1. అభ్యర్థి పూర్తిపేరు (పెద్ద అక్షరాలలో) 2. చిరునామా, 3. విద్యాయోగ్యతలు (ఎ) విద్య (బి) సాంకేతిక 4. పుట్టినతేదీ మరియు 1_4_77 నాటికి వయస్సు (వయోపరిమితికి సంబంధించి సడలింపుకు అభ్యర్థన పంపేయెడల ఋజువును దాఖలా పర్చాలి. (5) షెడ్యూలుకులం లేదా షెడ్యూలుజాతికి చెందినవారా (ఋజువును జతపర్చాలి) (6) ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీ రిజిస్ట్రేషన్ నెంబరు. దరఖాస్తుతో వయస్సు, విద్యాయోగ్యతలు మరియు కులంకు సంబంధించి గజెటెడ్‌ఆఫీసర్‌చే ధృవపర్చబడిన సర్టిఫికేట్ల కాపీలను ఇతమ్ము పంపాలి. కులం సర్టిఫికేట్‌కు సంబంధించి తహసీల్దార్ ర్యాంక్‌కు తక్కువకానట్టి అధికారినుండి పొంది పంపాలి. అభ్యర్థులు 1977 ఏప్రిల్ నెలలో వ్రాతపరీక్ష మరియు ఇంటర్వ్యూకు హాజరుకావాలి. అభ్యర్థులు తమ పేర్లను ముందుగా లేవిపకంలో సమీప ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజీలో రిజిస్టరు చేయించుకోవాలి.

Davp-533(277)/76

టెండరు ప్రకటన

కాలిన ఇంజను ఆయిల్(20వాటర్ల)ను అమ్ముటకు 7_3_77వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ధరావతు పైకానికి గాను రు. 300/_లను ఎకౌంట్స్ ఆఫీసర్. మిల్క్ పౌడర్ ఫ్యాక్టరీ. హైదరాబాదు చిరిల టెండర్లతో జత పర్చి పంపాలి.

ఇతర వివరాలకు పార్టీలు వర్క్స్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మిల్క్ ట్రాన్స్‌పోర్ట్ అర్గనైజేషన్, లాలాపేటను సంప్రదించవచ్చును.

సం/- చీఫ్ డైరీ ఇంజనీరు.

ది హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టరు కార్యాలయము

మౌలాలి, హైదరాబాదు-500040

1976 డిసెంబరు 1వ తేదీనుండి ఐదు సంవత్సరాల గడువుకు హోల్‌టైమ్ డైరక్టరుగా శ్రీ రామ్‌కిషన్‌బిగ్రిని నియమించుటకు 1956 సంవత్సరపు కంపెనీలచట్టం సెక్షన్ 269 మరియు వర్తించే ఇతర ప్రావిజన్ల ప్రకారం కేంద్రప్రభుత్వఆమోదానికై దరఖాస్తు పంపబడుచున్నదని సభ్యులెల్లరికి తెలియచ్చుటకై కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 640_బి ప్రకారం ఇందుమూలంగా నోటీసు ప్రచురించడమైనది.

ది హైద్రాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

తరపున

(ఎస్. ఎల్. ఓజా)

సెక్రటరీ

(అర్_7107)

డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

టెండరు ప్రకటన

నం. సి/349/77 తేది 11_2_1977

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాద్‌లో ఎఫ్ ఎస్ టి పి ఎక్స్ పాన్షన్‌పద్ధతుల్లో మెయిన్‌సప్లై సిస్టమ్‌కు స్విచ్‌గేర్, ట్రాన్స్‌ఫార్మర్లు మరియు 33 కెవి లైన్లు ఇన్‌స్టలేషన్‌కు 24_3_77 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్. న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, ఇసిఐఎల్ పోస్ట్, హైదరాబాద్_500762వారిచే టెండర్లు స్వీకరింపబడును. అంచనా ఖరీదు రు. 41 లక్షలు. ధరావతుపైకం రు. 20,000/_. టెండరు పత్రాలు మరియు టెండరు డాక్యుమెంట్లను వ్రాత పూర్వకమగు దరఖాస్తు ఫైనాన్స్ అండ్ ఎకౌంట్స్ ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ పేరిట రు. 100/_లకు క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరును (వాపసు ఇవ్వబడదు) సికింద్రాబాద్ హెచ్. పి. ఓ.లో చెల్లించునట్లు పంపి 17_3_77 తేదీవరకు (ఉదయం 9_30 మరియు 3_30గంటల మధ్య) పొందవచ్చును. దరఖాస్తుతోబాటుగా ఇట్టిపనులను నిర్వహించుటలో సాంకేతిక మరియు నిర్వహణానుభవాన్ని, అర్థిక స్థోమతను తెల్పే సమాచారాన్ని పంపాలి.

DAVP-645(415)76

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయము

కరీంనగర్, తేది 14_2_1977.

టెండరు ప్రకటన

1977_78 సంవత్సరానికి దిగువ తెల్పిన ఐటములను సరఫరా చేయుటకు ధరావతు పైకంతోబాటుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. రేట్లను పన్నులన్నిటితో మరియు కరీంనగర్ మున్సిపాలిటీకి ఎఫ్.ఒ.ఆర్.పై చేర్చుటకు, క్వాలిటీతోసహా పేర్కొనాలి. టెండర్లు ఈ కార్యాలయమునకు 8_3_1977వ తేదీ మధ్యాహ్నం 3_00 గంటల్లోగా చేరునట్లు పంపాలి. అవి అదే రోజున మధ్యాహ్నం 3_30 గంటలకు తెరువబడగల సంతకం చేసిన వారిచే తెరువబడును. షెడ్యూళ్ళను మున్సిపల్ కార్యాలయం నుండి కార్యాలయపు వేళల్లో పొందవచ్చును.

క్రమ సంఖ్య	వివరాలు	ధరావతు పైకం	షెడ్యూలు ఖరీదు
1.	శానిటరీ వస్తువులు	రు. 200/_	5_00
2.	కొబ్బరి నూనె	రు. 150/_	5_00
3.	501 బార్ సోప్‌లు	రు. 50/_	5_00
4.	చెత్తను తొలగించే బండ్లు మరియు పెంటను తొలగించే బండ్లు	ప్రతి బండి రు. 50/_	3_00
5.	కూరగాయల మార్కెట్ వేలం	రు. 3000/_	—
6.	పశు వధశాల వేలం	రు. 500/_	—

కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్

కరీంనగర్ మున్సిపాలిటీ

భారత తంతి తపాలా శాఖ

(భారత ప్రభుత్వము)

జనరల్ మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాద్_500033

దిగువతెల్పినవిధంగా 15మంది డైమ్‌స్కేల్ క్లర్కులుకావలెను

ఇతర వర్గాలు	ఎస్‌సి	ఎస్‌టి	ఎక్స్ సర్వీస్‌మెన్	రిజర్వు చేయబడినవి అని రిజర్వుయిన కోటాతగాను గత రిక్రూట్‌మెంట్‌లో ఎన్నికైన అభ్యర్థి మార్కుల శాతం
12	1	1	1	90.40 80% కంటె తక్కువ పొందిన వారు దరఖాస్తుచేయనవసరలేదు.

మార్కులుబట్టి భాగాలు వుంటాయి.

జీతపు స్కేలు:- రు. 260_8_300_8_340_10_360_12_420_12_480 (రివైజ్‌డ్) మరియు అలవెన్సులు.

వయస్సు:- 1_1_77 తేదీనాటికి 18 మరియు

కాంగ్రెస్, జనతాపార్టీలపై సిపిఐ నాయకుని విమర్శ

కరీంనగర్, ఫిబ్రవరి 25.

"విద్యుచ్ఛక్తి రేట్లు హెచ్చించి, వాణిజ్య శుల్కంలపై అధిక పన్నులువేసి, ప్రజలపై మోయలేని పన్నుల భారం వేస్తున్న ఈ ప్రభుత్వం పైతుపు గిట్టుబాటుధర యివ్వడం లేదు సరికదా మిల్లర్లతో లాలూచీ పడుతున్నది" దని విధాన పరిషత్ సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు ఇక్కడి జరిగిన కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆరోపించారు.

దేశంలో ఆత్యయిక పరిస్థితి ఇంకా కొనసాగించడం కాంగ్రెస్ చేస్తున్న వెన్నుపోటుపాటు, నయవంచనలనుండు, అంతర్జాతీయ బూర్జువాజాతి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ దేశాన్ని నిర్వీర్యం చేస్తున్నది, ప్రజాస్వామ్యాన్ని చెట్టు తీయటానికి కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధకశక్తులు, బయట ఉన్న శక్తులు ప్రయత్నిస్తున్నాయని, "ప్రస్తుతం ఏర్పడిన జనతాపార్టీ స్వప్రయోజనాల కోసం ఏర్పడిన మీటా" అని ఆయన విమర్శించారు.

కరీంనగరం నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీనివాస్, రాజేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రజా సమస్యలను తీర్చడంలో ప్రభుత్వం పైఫల్యం చెందిందని "సంజయ్‌కి హారతి ఇవ్వని ముఖ్యమంత్రులను గద్దెదింపటం" ప్రజాస్వామ్యం కాదని అన్నారు.

ప్రజా సమస్యలను తీర్చేందుకు, ధరల అదుపునకు, వెనుకబడిన మైనారిటీ ప్రజల సంక్షేమానికి, దేశ ఆర్థిక రంగంలో ప్రముఖ పాత్రవహిస్తున్న కార్మిక, కర్షకుల సంక్షేమానికి పాటుపడుచున్నది, ప్రజాస్వామ్య విలువలను కాపాడుటకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని దేశంలో పరిఢవరచేందుకు కృషి చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే అని సభాధ్యక్షత వహించిన శాసనసభ సభ్యుడు శ్రీ బద్దం ఎల్లారెడ్డి ఉద్ఘాటించారు. ఆదిలాబాదు, వరంగల్, మెదక్ జిల్లాలనుండి కార్యకర్తలు కరీంనగరంలో కృషి చేయగలరని వారా తెలిపారు.

మాజీ విధాన పరిషత్ సభ్యులు శ్రీ గీరువారెడ్డి, వెంకట్రావు, మొయినొద్దీన్, సుధాకర్‌రావు, వెంకటరమణారెడ్డి, దేశిని పుల్లయ్య, భాస్కరరావు, ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు.

పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

కాంగ్రెస్ ఎన్నికల ప్రచార విభాగం రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకరరెడ్డి నిన్న పాతబస్తీలోని యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట, శాలిబండ వార్డులలో పర్యటించి కాంగ్రెస్‌పార్టికి వోట్లువేసి గెలిపించవలసినదిగా ప్రజలను విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక గురించి, ఆర్థిక పరికరంపల్లా జనగూడిన లాభాలను గురించి ప్రజలకు వివరించి చెప్పాలని శ్రీ ప్రభాకరరెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు ఉపదేశించారు.

హైదరాబాద్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. ఎస్. నారాయణ హాల్లు రుపా, మతపరమైన పార్టీలవల్ల అప్రమత్తంగా ఉండవలసినదిగా హెచ్చరించారు.

శ్రీ ఎం. హెచ్. ఖాన్, శ్రీ ఎం. ఆర్. శ్యామ్‌రావు, శ్రీ బాలయ్య, శ్రీ శ్రీనివాస రెడ్డి, శ్రీ కాశీరాం, శ్రీ అశోక్‌కుమార్, శ్రీమతి శాంతాబాయి, శ్రీమతి అబిదా బేగ్ గ్రామ కూడా ప్రసంగిస్తూ, కాంగ్రెస్‌కు వోట్లు వేయవలసినదిగా కోరారు.

రాష్ట్ర దుకాణ సిబ్బంది సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎం.ఎస్.వి. సత్యనారాయణ వేడి కర్చిత ఒక ప్రకటనచేస్తూ ఈ సమాఖ్యకు అనుబంధంగా ఉన్న 54 సంఘాలు, 16 నేత కార్మిక సంఘాలు కాంగ్రెస్‌కు మద్దతు నివ్వడానికి నిర్ణయించినట్టు తెలిపారు.

ఐదుగురు హర్యానా శాసన సభ్యుల సస్పెన్షన్

చండీగఢ్, ఫిబ్రవరి 25 (సమాచార్)

పార్టీవ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నారన్న ఆరోపణపై ఐదుగురు హర్యానా కాంగ్రెస్ శాసన సభ్యులను, మరో ముగ్గురు కార్యకర్తలను పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ రావు నిహాల్‌సింగ్ ప్రాథమిక సభ్యత్వం నుండి సస్పెండ్ చేసారు.

వీరిలో నలుగురు శాసన సభ్యులు తాము ప్రజాతంత్ర కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు గత మంగళవారం ఢిల్లీలో ప్రకటించారు.

తులసీరామ్‌కు లక్షెట్టిపేటలో మద్దతు

పెద్దపల్లి, ఫిబ్రవరి 25

పెద్దపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ తులసీరామ్‌ను ఎన్నికలలో బలపరచవలసిందిగా వోట్లను విజ్ఞప్తిచేస్తూ శ్రీయుతులు మురళీమనోహరరావు (లక్షెట్టిపేట సమితి మాజీ అధ్యక్షులు) జి. నరసింగరావు (ఉపాధ్యక్షులు) యం. కిష్టయ్య, ఎ.జంగారెడ్డి, ఎ. వెంకటరాజం, ఎం. రాజేశ్వరరావు, ఎం. భూపయ్య, టి. యల్లయ్య, ఆర్. కిషన్‌రావు; ఎన్. కాంతయ్య (సర్పంచులు) విజ్ఞప్తి చేశారు.

శ్రీ మురళీమనోహరరావు అధ్యక్షతన ఈ నెల 9 న లక్షెట్టిపేటలో జరిగిన సమావేశంలో ఒక తీర్మాన రూపంలో పైవిజ్ఞప్తి చేశారు. ప్రజలలో 25 సూత్రాల కార్యక్రమాన్ని పరిపాలన ప్రచారం చేయాలని, ప్రధాని ఇందిరాగాంధీ నాయకత్వాన్ని శక్తివంతం చేయాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

వెలుగోడులో జనతాపార్టీ కార్యాలయం ఏర్పాటు

ఆత్మకూరు, ఫిబ్రవరి 25

ఆత్మకూరు తాలూకా వెలుగోడు పట్టణంలో జనతాపార్టీ ఎన్నికల కార్యాలయాన్ని శ్రీ డి. సూర్యప్రకాశ రెడ్డి ప్రారంభించారు. నందికొట్కూరు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ పై. తమ్మారెడ్డి ఆత్మకూరు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ శనివారపు మల్లారెడ్డి శ్రీ రంగనాయి గోపాలకృష్ణమూర్తి వెలుగోడు కార్యకర్తలు నారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

జనతాపార్టీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతుంది, కార్యకర్తలు శ్రద్ధతో పని చేసి సంజీవరెడ్డిని గెలిపించాలని కోరారు.

పెంటఖుర్దులో మూడవ ప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

బోధన్, ఫిబ్రవరి 25

బోధన్ తాలూకా పెంటఖుర్దు గ్రామంలో ఇటీవల మూడవ ప్రదర్శన జరిగింది గ్రామ సర్పంచ్ శ్రీ పెరుమాళ్ల రాఘవేంద్రరావు ప్రదర్శనను ప్రారంభించారు.

28న రాజేంద్రనగర్ రాజకీయ కార్యకర్తల సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ఇసామియా బజారులోని మేఘరాజ్ కోఠార్ హాలులో సోమవారం 28వ తేదీ నగరం రాజేంద్రనగర్ సమితిలోని రాజకీయ కార్యకర్తల సమావేశాన్ని జనతా పార్టీ అభ్యర్థులను బలపరచడానికై సమితి మాజీ అధ్యక్షులు శ్రీ యం. రామ్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సి. హనుమంతరావు ఏర్పాటు చేశారు.

ఈ లోక్‌సభ ఎన్నికలలో జనతాపార్టీ అభ్యర్థులకు వోటు వేయడం ద్వారా నిరంకుశ ధోరణులను అంతమొందించాలని, ప్రజాస్వామ్య రక్షణను భావనుకోవాలని శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ, మొరార్జీ దేశాయి, జగజీవన్‌రామ్ నడిపిస్తున్న ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని వారు ప్రజలను కోరారు.

కాంగ్రెస్‌లో ముగ్గురు జనసంఘం శాసన సభ్యుల చేరిక

భోపాల్, ఫిబ్రవరి 25 (సమాచార్)

మధ్యప్రదేశ్ విధానసభకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు నిన్న తమ పార్టికి రాజీనామాచేసి కాంగ్రెస్‌లో చేరారని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ వీరేంద్రతివారి నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. వారిపేర్లు:- శ్రీ శుభనేశ్వర్ నాయి, శ్రీ నాథూరామ్ అహిర్వార్, శ్రీ సులాబ్‌చంద్ర అగర్‌వాల్.

ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలుకై జ్యోతిబాసు అభ్యర్థన

కలకత్తా, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఎన్నికల ప్రధానాధికారి ప్రకటించిన ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు జరిగేటట్లు చూడాలని కోరుతూ మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు నిన్న ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్‌కు ఒకలేఖ వ్రాశారు.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు చురుకు లేఖ వ్రాస్తూ, తమ ఎన్నికల కార్యకలాపాలకు ఆటంకాలు కల్పిస్తున్నారని, కాని పోలీసులు ఎట్టిచర్య తీసుకోకుండా మిన్నకుంటున్నారని ఆయన ఆరోపించారు.

ప్రజాతంత్ర కాంగ్రెస్ గెలిచే అవకాశాలు హెచ్చినట్టు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ప్రజాతంత్ర కాంగ్రెస్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రంగదాస్ ఒక ప్రకటన చేస్తూ శ్రీమతి సదాలక్ష్మి పోటీ చేసే సిద్ధిపేట నియోజక వర్గంలో తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని రామాయంపేటలో ప్రారంభించడం జరిగిందనీ, పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ ఆ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారని చెప్పారు.

తమ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం ఈ నెల 20న నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని అచ్చంపేటలో ప్రారంభమైందని అయనచెప్పారు విద్యార్థులతోబాటు చేలాది ప్రజలు ప్రజాతంత్ర కాంగ్రెస్ విజయానికి తోడ్పడ దానికై ముందుకు వస్తున్నారని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రజాతంత్ర కాంగ్రెస్ పోటీ చేసే అన్ని స్థానాలలోనూ మారుస్థానాలలో కాంగ్రెస్‌కు ప్రజాతంత్ర కాంగ్రెస్‌కు మధ్య ముఖాముఖీ పోటీ ఉందనీ, ప్రస్తుత వాతావరణాన్ని బట్టిచూస్తే తమపార్టీ అభ్యర్థులు ఘనవిజయాన్ని సాధింపగల్గుతారని నిశ్చయించే అవకాశం ఏర్పడుతున్నదని ఆయన అన్నారు.

నాగర్‌కర్నూల్, సిద్దిపేట, ఆదిలాబాద్ నియోజకవర్గాలలో పార్టీచిహ్నాలు తమకు మద్దతు నిస్తున్నారనీ, జనతాపార్టీ, ప్రజాతంత్ర కాంగ్రెస్‌పార్టీలు సమైక్యంగా కృషి చేస్తున్నాయని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో ప్రజాతంత్ర కాంగ్రెస్ యువజన విభాగానికి శ్రీ ఎమ్. శ్రీధరరెడ్డి కన్వీనర్‌గా ఏర్పాటైనట్టు ఆయన చెప్పారు.

జిల్లా, తాలూకాస్థాయి యువజన ప్రజాతంత్ర కాంగ్రెస్ విభాగాలుకూడా త్వరలో ఏర్పడగలవని ఆయన అన్నారు.

పోటీలో ఉన్నానని శ్రీనివాసులురెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 25

హైదరాబాద్ నియోజక వర్గంనుండి లోక్‌సభకుపోటీచేస్తున్న శ్రీ జి.శ్రీనివాసులు రెడ్డి ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ, నిన్న ఆదివారం లేక్‌వ్యూగెస్ట్‌హౌస్‌లో శ్రీ జయప్రకాశ్‌ను కలిసి ఇండిపెండెంటుగా పోటీ చేయడంలో తనకున్న లక్ష్యాలను గురించి వివరించినట్టు పేర్కొన్నారు.

ఇండిపెండెంటు అభ్యర్థిగా తాను రంగంలో ఉన్నానని, తన నియోజక వర్గంలో ఎన్నికల ప్రచార సమరంగా సాగుతున్నదనీ ఆయన తెలిపారు.

ప్రముఖ జాతీయ నాయకుడిగా, స్వాతంత్ర్యయోధుడుగా శ్రీ జయప్రకాశ్ ఎడ తనకున్న గౌరవభావంతోనే నియోజకవర్గంలో ఆయనకు స్వాగతమివ్వడానికి వెళ్ళానని శ్రీ రెడ్డి తమ ప్రకటనలో వివరించారు.

జనతాపార్టీ ప్రణాళికలో పరస్పర వైరుధ్యాలున్నట్టు మెహతా విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

జనతాపార్టీ ఎన్నికల ప్రణాళికలోను, వారిలో సర్దుబాట్ల చేసుకొన్న ఇతరపార్టీల ప్రణాళికలలోను పరస్పర వైరుధ్యాలు దారితప్పుతాలు చాలా ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ ఓం మెహతా అన్నారు.

ఏపార్టీకయినా ఒక సిద్ధాంతం, ప్రాతిపదికగా రూపొందించిన కార్యక్రమం ఉండాలని, కాని ఈ వాగ్దానాలకు అదేమీ లేదని, నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు.

కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు, వాటి అమలు గురించి తెలిసిందే నని కూడా ఆయన అన్నారు.

జనతాపార్టీ వాస్తవానికి జనసంఘ్ పార్టికి మరొక రూపమని శ్రీ మెహతా ఆరోపించారు. అందులో శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ చరణ్‌సింగ్ చేరారంటే అవి వారి స్వంత వ్యవహారమని, కాని శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్, శ్రీ రాజనారాయణ వంటి సోషలిస్టులు చేరడం వింతగా ఉందని ఆయన అన్నారు. అయితే 1974లో జరిగిన రైల్వే సమ్మెలో శ్రీ ఫెర్నాండెజ్ పిచ్చిప్రవర్తన వల్లనే దేశం నష్టపోకుండా పనిచేసిందనీ, క్షమించలేరని ఆయన అన్నారు.

శ్రీ జగజీవన్ ఏర్పాటుచేసిన ప్రజాతంత్ర కాంగ్రెస్‌లో, పిడికెడు మంది అవకాశవాదులు చేరారని, అట్లాంటి వారు కాంగ్రెస్‌కే క్షేమకరమని శ్రీ మెహతా అన్నారు.

లోగడపశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టులు అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం, అరాచకం వ్యాపింపజేసారని, డి. ఎం. కె. ప్రభుత్వం అవినీతి సర్కారియా కమిషన్ పర్యవసానంలో ఇప్పటికే కొంత బహిర్గతమయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషలిజం సాధనకు కట్టుబడి పని చేస్తున్నదని ఆయన ఉద్ఘాటించారు.

ఎన్నికలముందురాయితీ ఇవ్వడంపై రామ్ విమర్శ

వారణాసి, ఫిబ్రవరి 25 (సమాచార్)

ఎన్నికల తరుణంలో ప్రభుత్వం పలు రాయితీలు ప్రకటించడం అక్రమమని ప్రజాతంత్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగజీవనరామ్ నేడిక్కడ అన్నారు.

ఈ రాయితీలను ఎన్నికల తరుణంలో కాక అంతకుముందే ప్రకటించఉంటే బాగుండేదనీ, ఎన్నికల తరుణంలో వీటిని ప్రకటించడం వోట్లు సంపాదించుకొనడానికి మాత్రమే అవుతుందనీ ఆయన అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్యంగా కార్మికులు అధికసంఖ్యలో తమ పార్టీలో చేరుతున్నట్టు ఆయన చెప్పారు.

ఎన్నికలు సూటిగా జరగాలనే విషయంలో చేర్చిన భావాలకు తావు లేదనీ, ఎన్నికలు వాయిదా వేయవలసిన అవసరం ఉందనీ ఆయన అన్నారు.

జి. ఎస్. రెడ్డికి సూర్యాపేట కాంగ్రెస్‌కమిటీ మద్దతు

సూర్యాపేట, ఫిబ్రవరి 25

మిర్యాలగూడ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జి.ఎస్. రెడ్డిని గెలిపించడానికి కాంగ్రెస్ కార్యకర్తలందరు కృషిచేయాలని సూర్యాపేటపట్టణ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది.

సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో గత ఆదివారం నాడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగినది. పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీలక్ష్మీరాజు వెంకట ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్‌వ్యాను పైపరు/లేక పోవడంవలన నిరుపయోగంగా ఉన్నదనీ వెంటనే దైర్యపరుచు నియమించాలని డిజిల్ కోటా మంజూరు చేయాలని ఈ కమిటీ విజ్ఞప్తి చేసింది.

కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ రాజేశ్వరరావు, శ్రీ ఉప్పులపాటి రెడ్డి, శ్రీ విద్యాసాగర్ రెడ్డి, డాక్టర్ శర్మ ప్రభృతులు ఉపన్యసించారు. పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చీదళ్ళ సత్యనారాయణవందనసమర్పణ చేశారు.

కాంగ్రెస్ శాసన సభ్యుడు జగజీవన్ పార్టీలో చేరిక

ఛండీగఢ్, ఫిబ్రవరి 25

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కృతుడయిన విధాన సభ సభ్యుడు శ్రీ తులియారమ్ ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ శ్రీ జగజీవన్ నాయకత్వాన గల ప్రజాతంత్ర కాంగ్రెస్‌లో చేరినట్టు తెలియజేశారు.

సికిందరాబాద్‌లో జనతాపార్టీ ఆఫీస్ ప్రారంభం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 25

జనతాపార్టీ నగరశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ సీతల్‌సింగ్ లఖ్మాని అధ్యక్షతన పార్టీ సికింద్రాబాద్ కార్యకర్తల సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

దాదాపు మూడువందల మంది కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశంలో పార్టీ నగరశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. మాధవరావు మాజీ కౌన్సిలర్ శ్రీ కర్రెనరసింహ, మాజీ కంటోన్మెంట్ సభ్యులు శ్రీ జి.ఎం. అంజయ్య కార్మిక ఛాయకుడు శ్రీ ఎ.పి.కె. చైతన్య ప్రభృతులు ప్రసంగించారు.

పార్టీ సికింద్రాబాద్ కార్యాలయానికి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ప్రారంభోత్సవం చేసారు. శ్రీ కె. అబూబకర్ కన్వీనర్‌గా 12 మంది సభ్యులతో ఒకకమిటీని ఏర్పాటు చేసారు.

వెంకటస్వామికి మద్దతుగా పికెట్‌లో కార్యకర్తల సభ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, ఫిబ్రవరి 25

పేదరికం నిర్మూలించి, పేదలకు తిండి, వస్త్ర, వసతి సమకూర్చడం ద్వారా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గాంధీమహాత్ముని సందేశాన్ని ఆచరణలో పెట్టారని సిద్ధిపేట నియోజక వర్గం నుండి లోక్‌సభకు పోటీ చేస్తున్న శ్రీ జి. వెంకటస్వామి మొన్న పికెట్‌లోని లక్ష్మీనగర్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బోజ రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. కాసు సభ్యులు శ్రీమతి మంకమ్మ, శ్రీ నాగం కృష్ణ తదితరులు ప్రసంగించారు.

అస్సాంలో డి.సి.సి. సభ్యుని బహిష్కరణ

గౌహతి, ఫిబ్రవరి 25 (సమాచార్)

అస్సాంలోని కరీంగంజ్ జిల్లాలో లోక్‌సభ ఎన్నికలకు అధికారికంగా ఎంపిక చేసిన కాంగ్రెస్ అభ్యర్థిని వ్యతిరేకించి నందుకుగాను, జిల్లాకాంగ్రెస్ కమిటీ క్రియాశీల సభ్యులు శ్రీ ఓలామయవాడను పనిచేస్తూటు పార్టీనుండి బహిష్కరించారు.

ప్రొద్దుటూరులో జనతా జండా ఆవిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25

రాజంపేటలో వ్యాపారస్తులందరు మంగళకర వాయిద్యములతో జనతాపార్టీ జండాలను, వ్యాపారస్థులు అంగళ్లపర్వ సంతకాలను ఆవిష్కరించారు. చాలా మంది అభిమానులు వచ్చి జనతాపార్టికి జై, నాగిరి ధరించిన రైతు గుర్తుకే మా వోట్లు అని నినాదాలు చేశారు.

కాంగ్రెస్‌కు 10 మంది అభ్యర్థుల రాజీనామా

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట ఫిబ్రవరి 25

స్థానిక న్యాయవాదుల సంఘం సభ్యులు పది మంది మొన్న కాంగ్రెస్ పార్టికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వనున్నట్టు నిర్ణయించారు.

స్థానిక న్యాయవాదులు శ్రీయుతులు, ఖాజా మొయినొద్దీన్, యస్. రాంకృష్ణారెడ్డి, కె. నాగభూషణం, యస్. వెంకటరావు, కె. సత్యనారాయణరెడ్డి, పి. నర్సింగరావు, పి.రాజారెడ్డి, పి. బాలకిషన్‌రావు కె.అశోక్ రావు తాము కాంగ్రెస్‌కు రాజీనామాచేసినట్లు తెలియజేశారు.

బీహార్ పి.సి.సి.ఉపాధ్యక్షునికి జీపు గ్రుద్దుకోగా గాయాలు

పాట్నా, ఫిబ్రవరి 25 (సమాచార్)

నవాదా నియోజకవర్గంనుండి శ్రీ జగజీవన్ రామ్‌తో పోటీచేస్తున్న బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ ముంగేరిలాల్‌కు నిన్న జీపు గ్రుద్దుకొని గాయాలు తగిలిన ఫలితంగా ఆయనను ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ ముంగేరిలాల్ నిన్న నవాదలోని ఒక పెట్రోల్ బంక్‌వద్ద నిల్చుని తమ వాహనంలో పెట్రోలు పొందించుకొంటుండగా, ఆ దారిన వెళ్లే ఒక జీపు పొరపాటున గ్రుద్దుకొని ఆయన కాలు విరుగ చిట్లింది.

వేములవాడలో జనతాపార్టీ ప్రచారం

వేములవాడ, ఫిబ్రవరి 25

ప్రస్తుత ప్రభుత్వమను సరిస్తున్న నిరంకుశత్వం, వారసత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు జనతాపార్టికి వోటు వేయాలని ఇటీవల ఇక్కడ జరిగిన జనతాపార్టి కార్యకర్తల సమావేశంలో విజ్ఞప్తి చేశారు. డాక్టర్ ఎస్. హరి, శ్రీ టి. ఆనందరావు, శ్రీ సిద్ధమూదనరావు తదితరులు ప్రసంగించారు.

హౌస్ ఫుల్!

ఆర్. సి. కుమార్ సమర్పించు

ప్రిస్టిజ్ ఫిలిమ్స్

జిద్

నిర్మాత: ఆర్. సి. కుమార్

సంగీతం: రవీంద్రజైన్

దర్శకత్వం: విజయ్

నూతన్, సుజిత్, సరిత, రాజేంద్రనాథ్, ప్రేమనాథ్

రాయల్ ఆశా సంగీత్

నేడు, రేపు 4 ఆటలు

12.30, 3.30, 6.30, 9.30

నేడే చూడండి!

మీ కుటుంబ సమేతంగా చూడవలసిన గొప్ప సాంఘిక చిత్రం!

"హాస్పిటల్ లేకపోవడమేనా" ఈపాటను మీ అనుభవించండి!

కెమిస్టీ వారు కథతో తీయబడుతున్న చిత్రం.

ఘరానా

(సరికొత్త ప్రింటు)

రాకేష్, అశోక్, నేపాల్, రాజేంద్రకుమార్

నిర్మాత, దర్శకత్వం: ఎస్. ఎస్. వాసన్

సంగీతం: రవి

లత—నాంపల్లి

రోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9.30

విజయశ్రీ పిక్చర్స్‌రిలీజ్

సుదర్శన్ 35 mm

నేడు మరియు రేపు

ఈ 11.15 గంటలకు

దేవుడు చేసిన మనుషులు

(ఈస్ట్‌మన్‌కలర్)

తా॥ ఎన్.టి.రామారావు, కృష్ణ, జగ్గయ్య, విజయనిర్మల, జయలలిత, రాంజన

దీపక్

రోజూ ఉదయం 11.15 గంటలకు

7వ హౌస్‌ఫుల్ వారం!

ఈ దశాబ్దపు అత్యంతగొప్పదైనటువంటి నవలలో సుధీర కావేరిలు.

వలపుల లిస్సిజ్ (విదేశనటి) తండ్రి, తనయులను రాపటేలకు పురికొలుపుట.

"సత్యత్తిన్ నిళలిన్"

(మలయాళం) (పెద్దలకు మాత్రమే)

నేడే చూడండి!

రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30

బాలాజీ—(సికింద్రాబాద్)

ప్రభాత్

నేడు రేపు ఉదయం 11.15 గంటలకు

భాగ్య చక్రం

తా॥ ఎన్. టి. రామారావు, టి. సరోజ, రాజబాబు, రేలంగి.

రహత్

నేడు, రేపు ఉదయం 11.00 గంటలకు

చిక్కుడు దొరకడు

తా॥ ఎన్. టి. రామారావు, కాంతారావు, జయలలిత, కృష్ణకుమారి, నళినీనారాయణ

విజయవంతమైన 17వ

సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2.00, 6.00, 10.00

కురుక్షేత్రము

సుందర్‌మన్—సా॥ ఎం. ఎం.

ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్

నటరాజ్ అన్నపూర్ణ భవానీ

మహబూబ్‌నగర్ జగిత్యాల ఖమ్మం

రామా సాయిబాబా

కొత్తగూడెం కోదాడ

సంగమ

నేడు మరియు రేపు

ఉ. 11.15 గంటలకు

మంచి మనసులు

ఎ. వాణీశ్వరరావు, సావిత్రి, నాగభూషణం

9వ సంయుక్తవారం

అమాంబ, సర్జిత్తులు ప్రొడక్షన్స్ ఉత్తమ చిత్రం:

ప్రకాశ్‌మెహరా సమర్పించు

ఖూన్ పసీన

(ఆక్షన్‌మూవీలర్)



రేఖ, రంజిత్, వినోద్‌ఖన్నా, అమ్జాద్, అమితాబ్‌బచ్చన్, మనోజ్‌కుమార్

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

విశ్రాంతి

ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్

కామ్

ఎయిర్‌కండిషన్డ్

అల్కా నటరాజ్

కాటేదాన్ ఎయిర్‌కండిషన్డ్

రోజూ 3 ఆటలు: 3.00, 6.15, 9.30

—హిందీ సర్టిఫికేట్

విజయవంతమైన 2వ వారం!

ఎ. వి. ఎం. వారి గొప్ప పౌరాణిక చిత్రం

భక్త ప్రహ్లాద (ఈస్ట్‌మన్‌కలర్)

తా॥ ఎన్.టి. రామారావు, అంజలి, రేలంగి, హరనాథ్, పద్మనాభం, ఎల్. విజయలక్ష్మి

రాజేశ్వర్—సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2.30, 6.00, 9.30

—తెలుగు ఫిలింటి రికార్డ్

నేడే చూడండి! నేడే చూడండి!

జాన్‌పుల్‌కర్ట్‌నర్‌తో ప్రదర్శించు మరియు

విజయ్‌ఆనంద్ సమర్పించు

దేవ్‌ఆనంద్ నటించు

బుల్లెట్

(ఈస్ట్‌మన్‌కలర్)

దర్శకత్వం: విజయ్‌ఆనంద్

సంగీతం: ఆర్. డి. బర్మన్

నేపథ్యగానం: కిషోర్‌కుమార్, లతామంగేష్‌కర్, మహమ్మద్ రఫీ

జమీరుద్దీన్ రసూల్

ఎయిర్‌కండిషన్డ్ బుల్‌షిట్

అప్సర టివోలి శోభన సైగల్

లాల్‌దర్వాజ ఎయిర్‌కండిషన్డ్ బాలానగర్ ఎయిర్‌కండిషన్డ్

నేడు, రేపు 4 ఆటలు: 12.00, 3.15, 6.30, 9.30

ముందుగా మీ సీట్లు రిజర్వుచేసుకోండి.

బాంబేపిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ ర

13వ సంయుక్త వారం!

లక్ష్మీ ఫిల్మ్స్ కంబైన్స్

సూత్రధారి (కలర్)

కథ-మాటలు-పాటలు-దర్శకత్వం: విమధుసూదనరావు నిర్మాత: యన్.ఆర్.అనురాధాదేవి

సంగం — హైదరాబాద్
ప్రశాంత్ — సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-45, 6-30, 9-30

ప్రభాత్ — బోయిగూడ
అన్నపూర్ణ — జగిత్యాల
లక్ష్మి — వరంగల్
రోజ్ — కరీంనగర్

—జనతా పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 9వ సంయుక్త వారం

నేడు 3 ఆటలు: 2-30, 6-15, 9-30.

శివమంజునాథ

వెంకటేశ — బుర్రకుంటవన్డు, హైదరాబాద్
అలంకార్ — సికింద్రాబాద్
రాజరాజేశ్వరి — వరంగల్
వెంకటేశ్వర — కరీంనగర్
సుందర్ — ఖమ్మం
వెంకటేశ్వర — మిర్యాలగూడ
అశోక్ — నిజామాబాద్

అడ్వాన్సుబుకింగ్: అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 గంటలనుండి మ॥ 1 గంట వరకు సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు ప్రైవేటుగా టికెట్లు కలవు

నేడే చూడండి — నేడే చూడండి

నేడు మరియు రేపు రోజూ 4 ఆటలు: ఉ॥ 11-15, 2-30, 6-15, 9-30

శ్రీ చిత్రాలయ కంబైన్స్

స్వరాజ్యానికి నిచ్చెనలు

దర్శకత్వం: ఎన్.గోపాలకృష్ణ
నిర్మాతలు: రామచంద్రకౌ, పంబ అరుణాచలం

శ్రీతారకరామ

వసంత్ రీగల్ చిత్రాణి దుర్గాకళామందిర్

హైదరాబాద్ — వైరా — సికింద్రాబాద్ — వరంగల్

అడ్వాన్సుబుకింగ్: అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు ప్రైవేటుగా టికెట్లు కలవు.

మౌలానా ఆజాద్ వర్ధంతి సంచిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (సమాచార్)

నేషనల్ హెరాల్డ్ దినపత్రిక మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 13 వ వర్ధంతి ప్రత్యేక సంచికను విడుదల చేసింది. నేషనల్ హెరాల్డ్ ప్రచురణకర్తలు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అధ్యక్షులు ఈ ప్రత్యేక సంచికను విడుదల చేశారు. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా, కేంద్ర పౌర సరఫరాల మంత్రి సయ్యద్ మీర్ ఖాసిమ్, విద్యామంత్రి శ్రీ నూరల్ హసన్, పాకిస్తాన్, అల్జీరియా, ఒమాన్ రాయబారులు ఈ ఉత్సవానికి హాజరయ్యారు. అసోసియేటెడ్ జర్నల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యూనస్ శ్రీ బారువాకు ఒక ప్రతి అందజేశారు. శ్రీ బారువా ప్రత్యేక సంచికను ప్రశంసించారు. మౌలానా ఆజాద్ దేశస్వాతంత్ర్య సమరంలో ఒక గొప్పయోధులని ప్రతిభావంతులని పేర్కొన్నారు. దేశవర్తిలో ఆజాద్ జీవిత కాలం, ఒక గొప్ప అధ్యాయమని శ్రీ జెయిదీ ప్రశంసించారు. ఈ ప్రత్యేక సంచికలో ప్రచురించిన వ్యాసాలు, ఆజాద్ జీవితానికి సంబంధించిన వివిధ విషయాలలో అసోసియేటెడ్ జర్నల్స్ వారు ఒక గ్రంథం వెలువరించగలరని కూడా శ్రీ జెయిదీ అన్నారు. 72 పేజీల ఈ ప్రత్యేక సంచికలో అనేక చిత్రాలున్నాయి. సమకాలిక నాయకులను గురించి కొన్ని వ్యాసాలున్నాయి. "ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌లో నేను గడిపిన రోజులు" అనే వ్యాసం శ్రీ యూనస్ వ్రాశారు. డాక్టర్ జాకీర్ హుసేన్, రఫీ అహమద్ కిద్వాయ్ మొదలైన నాయకులపై కూడా వ్యాసాలు ఉన్నాయి.

ఆబిదా అహమద్‌కు కొత్త నివాసభవనం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

స్వర్గీయ ఫక్రుద్దీన్ అలీఅహమద్ సతీమణి శ్రీమతి ఆబిదా అహమద్ నివసించడానికి కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖవారు ఒక నూతన భవనాన్ని కేటాయించారు. జీవితాంతం ఆమె అందులోనే నివసించవచ్చును. నారంలోగా శ్రీమతి అహమద్ నూతన గృహంలోకి మారుతారని రాష్ట్రపతిభవన్ అధికారులు తెలియచేశారు. ఆమెకు నెలకు వెయ్యిరూపాయల పింఛనుకూడా ఇస్తారు.

తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి విధుల నిర్వహణనిమిత్తం రోజూ రాష్ట్రపతి భవన్‌కు వస్తున్నప్పటికీ ఉండటం మాత్రం ఇంకా మౌలానా ఆజాద్‌రోడ్‌లోని ఉప-రాష్ట్రపతి భవన్‌లోనే ఉంటున్నారు. మరికొంతకాలం ఆయన అక్కడే ఉంటారని భావిస్తున్నారు.

శ్రీమతి ఆబిదా అహమద్ త్వరలో రాజకీయాలలో క్రియాశీలకంగా పాల్గొంటారని ఊహాగానాలు వినవస్తున్నాయి.

నిర్మాణకార్యక్రమాలకై యువశక్తి సమీకరణకు జాతీయ విధానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

జాతినిర్మాణ కార్యక్రమాలలో యువశక్తిని క్రమబద్ధంగా వినియోగించడానికి జాతీయవిధానాన్ని రూపొందించాలని రాష్ట్ర మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య నిన్న ఇక్కడ ఒక సదస్సును ప్రారంభిస్తూ అన్నారు. జాతీయాభివృద్ధిలో యువంపాత్ర అనే విషయమై ఈ సదస్సును జాతీయ కమ్యూనిటీ అభివృద్ధి సంస్థ ఏర్పాటుచేసింది. ఈ సదస్సు మూడురోజులపాటు జరుగుతుంది.

యువకుల భుజస్కంధాలపైనే భవిష్యత్తులో మాతృభూమికి మహోన్నతిఖ్యాతి సంపాదించే బాధ్యత వుంటినడం నిస్సందేహం గనుక అలాటి జాతీయ విధానంఅనివార్యమనిఆమెనొక్కివెప్పారు. ఆమె ఇంకా ఇలా అన్నారు:

"జాతి నిర్మాణ కార్యక్రమాలలో యువకుల పాత్రనుగురించి ప్రస్తుతం మూడు రకాల సిద్ధాంతాలున్నాయి. ఒకసిద్ధాంతాన్ని అనుసరించేవారు. ప్రస్తుత వ్యవస్థలో రాజ్యాంగ బహిర్గతమైన, హింసాత్మకమైన విధానాలలో గొప్పమార్పు లెస్తే తప్ప మరేమీ సాధ్యంకాదని అభిప్రాయపడుతున్నారు. కాని, ఈ హింసాత్మకమనే భావమే మనకు అసహ్యకరమైనది. అలాటి తీవ్రమైన భావాలు పూర్తిగా విడనాడడం అవసరం. హింస అనేది సమస్యలను పరిష్కరించడంకన్న, వాటిని ఇనుమడింపజేస్తాయి. అలాటి రాజ్యాంగ బహిర్గతమైన హింసా చర్యలకు పూనుకోవడం వల్లనే దేశసమైక్యసుస్థిరతలరక్షణ నిమిత్తం అత్యవసర పరిస్థితి ప్రకటించవలసి వచ్చింది.

"రెండవవారు యథాస్థితిని రక్షించాలనే వారు. ఇప్పటి పరిస్థితిలో అభ్యుదయ పథంలో నడిచే సంఘం నిలువనీడలాగ వుండడానికి అవకాశంలేదు.

మూడవ సిద్ధాంతవాదులు ప్రజాస్వామ్య పద్ధతులకు లోబడే, శాంతియుత పద్ధతులతో వ్యవస్థను మారుద్దామనే వారు. ఇదే సరైన పద్ధతి. ఈపద్ధతి యువకులకు సాధ్యమయినంత ఎక్కువగా నచ్చాలి.

"యువకుల పాత్రను, బాధ్యతను నిర్దిష్టంగా చెప్పడానికి, యువకులకోసం యాపొందించినవియను నిబంధనలలోలో పాలు తొలగించడానికి, నిర్ణీత సమయంలో యువకులు పూర్తి చేయగల ఉద్దేశాలను నిర్ణయించడానికి విద్యార్థులలో నిర్ణయాలు తీసుకొనే సంస్థలలో యువకులకు ఎంతవరకు సంబంధం ఉండాలి అనేది నిర్ణయించడానికి జాతీయ విధానం అవసరం. ఈ అంశాలను పొందుపరచని ఒక ముసాయిదా సిద్ధపరిస్తే, దేశంలోని జాతీయ శక్తులలో ఒక్కటయిన యువశక్తిని సక్రమంగా వినియోగించడానికి వీలు ఆలోచనీయమైన పథకాన్ని సిద్ధపరచవచ్చు."

టెక్కలి భూమి అభివృద్ధి బ్యాంకు సాయుధుల దోపిడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

శ్రీకాకుళం జిల్లా టెక్కలి భూమి అభివృద్ధి బ్యాంకుపై మొన్న తెల్లవారుజామున కొందరు సాయుధవ్యక్తులు దాడిజరిపి బంగారు ఆభరణాలు, కొంత నగదును ఎత్తుకపోయారు.

దాదాపు ఏడు నుండి తొమ్మిది మంది వ్యక్తులు బ్యాంకు వెనుకవైపు ఉన్న తలుపులు బద్దలు కొట్టి లోపల ప్రవేశించినట్లు ఇక్కడకందిన అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఇద్దరు వాచ్‌మెన్‌లు లోపలికి రాకుండా తలుపులకు గడియపెసారు. తరువాత వారు బ్యాంకు కార్యదర్శిని పిస్తోలుతోను, కత్తితోను బెదిరించి బలవంతంగా ఆయన చేతి గడియారాన్ని, 3 వందల రూపాయలను లాగుకున్నారు. అంతేకాక అల్మారాను తెరచి నాలుగు తులాల బంగారు ఆభరణాలు, 18 వందల నగదు ఎత్తుక పోయారు.

తరువాత కార్యదర్శిని వాచ్‌మెన్ ఉండే గదిలోనేని గడియపెట్టి కారులో పారిపోయారు. అదే భవనంలో ఒక జూనియర్ ఇంజనీర్ ఇంట్లో కూడా ప్రవేశించినారని, కాని అక్కడ ఏమీదొరకలేదని సమాచారంలో తెలిపారు.

ఏప్రిల్ 28 నుండి ఏడవ తరగతి కామన్ పరీక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 25

హైదరాబాద్ జిల్లాలో ఏడవ తరగతి విద్యార్థుల కామన్ పరీక్షలు వచ్చే ఏప్రిల్ 28వ తేదీ నుండి మే నాలుగవ తేదీవరకూ జరుగుతాయి. టైమ్‌టేబుల్‌లో చేసిన మార్పుల ప్రకారం ఈ పరీక్షలు రోజూ ఉదయం ఎనిమిది గంటల నుండి పదిన్నర గంటల వరకూ జరుగుతాయి.

ప్రైవేటు అభ్యర్థులు 10 రూపాయలు పరీక్ష రుసుమును బ్యాంకు డ్రాఫ్ట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ద్వారా సికింద్రాబాద్‌లోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో చెల్లించాలి. మార్చి 28 లోగా పరీక్ష రుసుము చెల్లించాలి.

కడపజిల్లా జైలుకు కొత్త భవనాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

కడపలో క్రొత్తగా జిల్లా జైలు భవన సముదాయం నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం అనుమతి మంజూరు చేసినది. దీనికి మొత్తం 46 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనాలలో తేలింది.

జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం, మహేంద్రరెడ్డి ఈ సంగతి ప్రకటించారు.

ఈ జైలులో ఖైదీలకు వృత్తి విద్యా శిక్షణ వంటి మంచి సౌకర్యాలుకూడాకలగజేస్తాయి. అంతేకాక ఈ జైలు వల్ల సెంట్రల్ జైలులో రద్దీ తగ్గుతుంది.

రెంజల్ గ్రామాభివృద్ధికి కమిటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేకరి)

బోధన్, ఫిబ్రవరి 25

బోధన్ తాలూకా రెంజల్ గ్రామంలో ప్రతి ఏడాది రెండు లక్షల రూపాయలకు పైగా వస్తులు వసూలయినా గ్రామం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదు. కనుక గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి శ్రీ వెంకటరెడ్డి అధ్యక్షతన ఇటీవల స్థానిక ప్రముఖుల సమావేశం జరిగినది. ఈక్రింది వారితో గ్రామాభివృద్ధి కమిటీ ఏర్పాటైనది. అధ్యక్షులు శ్రీ కె. జనార్దనరెడ్డి కార్యదర్శులు శ్రీ ఎల్. రమేష్‌రెడ్డి, శ్రీ దశరథ గౌడు, కార్యవర్గ సభ్యులుగా గ్రామవికాసాధికారులు ఎన్నికైనారు. శ్రీ పి. వెంకటరెడ్డి సలహాదారుగా ఉంటారు.

అల్విన్స్‌లో గడియారం కేసుల తయారీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

బెంగుబూరులోని హిందుస్తాన్ మెషిన్ టూల్స్ సంస్థ గడియారాల విభాగానికి హైదరాబాద్ అల్విన్ మెటల్‌వర్క్స్ గడియారాల కేసుల్ని సరఫరా చేస్తున్నది. ఈ సందర్భంగా ఇటీవల ఒప్పందం చేసుకున్నారు. గడియారాలకేసులతయారీకై ఒకకోటి 56 లక్షల పెట్టుబడితో అల్విన్స్ ఫ్యాక్టరీలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో సారీనా వదిలక్షల గడియారపు కేసుల్ని తయారు చేస్తారు. ఈ విభాగంలో 200 మందికి ఉపాధి లభిస్తుంది.

ఆకాశవాణి — ఆదివారం 27-2-1977

హైదరాబాద్—ఎ

ఉదయం: 6.10భక్తిరంజని 8-30ఎన్.ఎస్. శ్రీనివాస్: సుప్రభాతం 9-30 నగరవాణి 9-45 ఈ మానవుపాట మధ్యాహ్నం 12-05 కె. సత్యాదేవి: గానం 1-30 రంగవల్లి: పిల్లల ప్రవర్తన-సమస్యలు; సంభాషణ, పాటలు, ఉత్తరాలు 2-10 బాలవినోదం: అడుగుతున్నా చెప్పండి-క్విజ్. బాలవాణి వార్తలు, పిల్లలపాటలు 8-00 సొల్యూషన్-నాటకం సాయంత్రం 5-15 కర్ణాటక సంగీతం 5-30 లలిత సంగీతం 6-25 గ్రామసీమలు: జమ్ముల కథ 7-15 ఇల్లువాకిలి: నేటి వ్యవసాయం - రూపకం కె. వి. ఎన్. రావు 9-30 హరికథ.

హైదరాబాద్—బి

ఉదయం 10-00, మధ్యాహ్నం 2-00 హిందూస్థానీ సంగీతం రాత్రి 8-05 మాధవీ-నాటకం(హిందీ) రచన: దేవేంద్రగోస్వామి 9-00 రాగరంజన్

యువవాణి

ఉదయం 7-10 కర్ణాటక సంగీతం- పి. జలజాశివశంకర్; వీణ 7-55 నవమురి: చంద్రశేఖర ఆజాద్-ప్రసంగం రాత్రి 7-50 నాటిక.

విజయవాడ

ఉదయం 6-10 భక్తిరంజని: సూర్యస్తుతి, సమ్మతి గీతాలు 7-45 ఒక్కొక్క మెట్టు-సమర్పణ: పి. రామమోహనరావు 8-30 బొమ్మరిల్లు: మీరుతాగేపాలు-పి. శేషగిరిరావు యం. వీరభద్రరావు: మృదంగం టి. వి. ఎస్. చలపతిరావు కబుర్లు 9-10 మాఅతీవద్మనాభరావు గానం; యం యస్. బాబు: వయొలిన్; ఎన్. సుమతి: మృదంగం మధ్యాహ్నం 12-00 ధర్మసందేహాలు 2-10 వి. బి. కనకదుర్గ: వయొలిన్ 3-00 సొల్యూషన్-నాటకం మూలరచన: బాదల్ సర్కార్ సాయంత్రం 5-15 యువవాణి కె. వి. సుబ్బలక్ష్మి: వీణ 5-30 మెహిది హసన్: గానం 5-45 కర్ణాటకసంగీతం 6-30 యువవాణి: పట్టాలు సమస్యలను పరిష్కరించగలవా- చర్చ మెయిలేనిబదుపు కథానిక 7-00 రసమాధురి 7-15 పంట సీమలు: నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానం వాస్తవచిత్రణ: వై హనుమంతరావు 8-00 సరసవినోదిని 8-15 కదంబ కార్యక్రమం (హిందీ) సమర్పణ: అవనిగడ్డ హిందీ ప్రచారక విద్యాలయం 9-15 అమరవాణి కె. వి. శివరామశర్మ 9-30 హరికథ

Printed and published by T. Chandrasekhar Reddy on behalf of Deccan Chronicle, from 36, Sarojini Devi Road, Secunderabad-500003. Editor: Gora Sastri.

హైదరాబాద్, జిల్లా టీచర్లకు కలెక్టరు హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ఎంతో కాలంగా అపరిష్కృతంగాఉన్న హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం కోసం, హైదరాబాద్ జిల్లా పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ధర్నా జరిపారు. ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి. టి. భాసన్ ధర్నాకు నాయకత్వం వహించారు. వీలయినంత త్వరలో అన్ని సమస్యలను పరిష్కరించగలనని కలెక్టర్ హామీనిచ్చారు.

నగరప్రజాతంత్ర యువజన కాంగ్రెస్

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ప్రజాతంత్ర యువజనకాంగ్రెస్ నగర శాఖ ఈ క్రిందివారితో ఏర్పాటైనది. కన్వీనర్ శ్రీ ఎం. శ్రీధర్‌రెడ్డి జాయింట్ కన్వీనర్లు శ్రీ మహమ్మద్ అరిఫుద్దీన్ శ్రీ బి. కిషన్‌లాల్, శ్రీ పి. నరసింహారెడ్డి శ్రీ బి వసంతరావు పరోపకారి శ్రీ ఎం.వి.వి. రెడ్డి శ్రీ అశోక్ మరియు పేనుమంది కార్యవర్గ సభ్యులు ఎన్నికైనారు.

నిజామ్‌సాగర్ ఆయకట్టు రైతులకు రుణాలు

(ఆంధ్రభూమి విలేకరి)

బోధన్, ఫిబ్రవరి 25

బోధన్ సిండికేట్ బ్యాంక్‌శాఖ ఇటీవల నిజామ్‌సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని రైతులకు దావుల త్రవ్వకం నిమిత్తం రెండు లక్షల రూపాయల రుణాలు వంచిపెట్టినది.

వెంకటేశ్వర — హైదరాబాద్
రోజూ ఉ॥ 11-15 గంటలకు

చేతన కంబైన్స్ వారి

బలిదానాలు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: G.K.మూర్తి B.A. సంగీతం: M.వర్మ
నిర్మాత: వజ్జెమబ్బాబాబు
విజయా-రమేష్ విడుదల

(ఈస్ట్‌మన్ కలర్) A సెర్టిఫికేట్ మాత్రమే

విజయవంతమైన 17వ సంయుక్త వారం!

యన్.టి.రామారావు

శాంతి — యిర్‌కూడ్డి హైదరాబాద్
ప్యారడైజ్ — సికింద్రాబాద్
స్టేషన్ — వరంగల్
ఏవోదా — నిజామాబాద్
పిక్చర్ పాలస్ — బోధన్
వాగేశ్వరి — కొత్తగూడెం
వెంకటేశ్వర — కోదాడ
వాణీపిక్చర్ పాలెస్ — జగిత్యాల

రోజూ 3 ఆటలు: 1.30, 6.00, 10.00 గం॥

దీపక్ — హైదరాబాద్
రామా — పెద్దపల్లి

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

—తెలంగాణా సీతా పిక్చర్స్ (నవయుగ) ద్వారా విడుదల

నేడే చూడండి — నేడే చూడండి

నేడు మరియు రేపు 4 ఆటలు: ఉ॥ 11-15, 2-30, 6-15, 9-30

సుందర్ — 70 ఎం.ఎం. యిర్‌కూడ్డి హైదరాబాద్
తాతనీయ — వరంగల్
ఆజంతా — సికింద్రాబాద్
అంబే — ఖమ్మం
నర్తకి — ఆల్వాల్
బాలకృష్ణ — కరీంనగర్

అడ్వాన్స్ బుకింగ్: అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు, సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు ప్రైవేటుగా టికెట్లు కలవు.



సూపర్ స్టార్ కృష్ణ

బుద్ధిగారి కోడలు

కథ: సుధాకర్ విమధుసూదనరావు
అనుపమా ఫిల్మ్స్ అనుపమా రవి

నేడే 100 వ రోజు

రోజూ 3 ఆటలు: 3-30, 6-15, 9-30

నవతా ఆర్ట్స్

అమృతాభిషేకం

అనిమేటెడ్

రచన: ఎన్.కృష్ణంరాజు దర్శకుడు: సింగీతం శ్రీనివాసరావు

అనుపమా ఫిల్మ్స్

విజయలక్ష్మి — అమీర్‌పేట
శాంతి — కామారెడ్డి
ఉదయభాస్కర్ — సత్రావలి